


# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

సంపుటి 17 | సంచిక 200

బుధవారం | 19 జూన్ 2024 | విజయవాడ

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం శుద్ధ. ద్వాదశి ఉ.5.39, విశాఖ సా.4.26, వర్జ్యం రా.8.38 నుంచి 10.19 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.34 నుంచి 12.24 వరకు

# మళ్లీ మన్ కీ బాత్...

- సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తాత్కాలిక బ్రేక్
- జూన్ 30 నుంచి మళ్లీ ప్రారంభం
- సరికొత్త ఐడియాలు ఇవ్వాలంటూ ప్రధాని పిలుపు!
- తొలి ప్రసంగం ఎలా ఉంటుందని సర్వత్రా ఆసక్తి

దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధానమంత్రి చేసే రేడియో ప్రసంగం మన్ కీ బాత్ మళ్లీ మొదలు కానుంది. జూన్ 30న 111వ ఎపిసోడ్తో ఈ కార్యక్రమం పునఃప్రారంభం అవుతుందని ప్రధాని మోదీ స్వయంగా వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఆలోచనలు, సూచనలు పంచుకోవాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మన్ కీ బాత్ కార్యక్రమానికి తాత్కాలికంగా బ్రేక్ పడిన విషయం తెలిసిందే. ఎన్నికల కారణంగా కొన్ని నెలల విరామం తర్వాత మన్ కీ బాత్ మళ్లీ రానుందని చెప్పడం సంతోషంగా ఉంది.



6 లో

# పిఎం కిసాన్ నిధులు విడుదల



6 లో

- అర్హులైన రైతులకు ఏటా రూ.6 వేల సాయం
- రూ.2 వేల చొప్పన ఏడాదిలో మూడుసార్లు అందజేత
- ఇవాళ రైతుల ఖాతాల్లో జమ చేసిన మోడీ ప్రభుత్వం
- మొత్తం 9.26 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.20 వేల కోట్లు జమ
- విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోడీ

వారణాసి వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. ఈ పథకం ద్వారా మొత్తం 9.26 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.20వేల కోట్లు జమ అయ్యాయి. అలాగే పారా ఎక్స్టెన్షన్ వర్కర్లుగా పని చేసేందుకు శిక్షణ పొందిన 30వేల మందికిపైగా స్వయం సహాయ బృందాల మహిళలకు సర్టిఫికెట్లను ప్రధాని మోదీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తర్వదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్సింగ్ చౌహాన్ సహా పలువురు రాష్ట్ర మంత్రులు హాజరు అయ్యారు. దేశవ్యాప్తంగా 732 కృషి విజ్ఞాన కేంద్రాలు, లక్షకుపైగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, 5లక్షల ఉమ్మడి సేవా కేంద్రాలతో సహా 2.5కోట్ల మంది రైతులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలిపింది.

# నేడు పవన్ కల్యాణ్ బాధ్యతల స్వీకరణ

- క్యాంపు కార్యాలయంగా జలవనరులశాఖ అతిథిగృహం
- ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయితో కలిసి భవన పరిశీలన
- పలు మార్పులకు సూచనలు చేసిన జనసేనా అధినేత

ఆంధ్ర ప్రదేశ్ ఎన్నికలకు ముందు ఓ లెక్క... ఆ తర్వాత మరోలెక్క... అన్న గెలిచాడు... మా పవనన్న గెలిచాడోచ్... ఇది మెగా ఫ్యాన్స్, జనసైనికులు ప్రస్తుతం కాలర్ ఎగరేసుకుని చెబుతున్న మాట. ఎన్నికలు ముగిసి ఇంకా ఫలితాలు వెలువడకముందే మేం పిఠాపురం ఎమ్మెల్యేగారి తాలూకా అంటూ... ఫలితాలు వెలువడ్డాక మేం డిప్యూటీ సీఎం గారి తాలూకా అంటూ పవన్ ఫ్యాన్స్ మామూలు రచ్చ చేయలేదు.



2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# రూ.2,324.21 కోట్ల నిధులు ఖర్చు



6 లో

- యువతకు ఉపాధి కల్పిస్తాం
- మల్లేపల్లి ఐటీఐలో ఏటీసీల శంకుస్థాపన కార్యక్రమం
- కొబ్బరికాయ కొట్టిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# 0.001% నిర్లక్ష్యం ఉన్నా ఒప్పుకోం



6 లో

- నీట్ వివాదంపై సుప్రీం సీరియస్
- పరీక్షకు సిద్ధమయ్యేందుకు విద్యార్థులు పడే శ్రమను మరిచిపోకూడదు
- సమస్య సకాలంలో పరిష్కరించాలని ఆదేశాలు
- పరీక్షల నిర్వహణ ఏజెన్సీ ఎన్టీఏకు తేల్చిచెప్పిన సుప్రీంకోర్టు

# ఇంగ్లిష్ మీడియంపై మోజు వద్దు

- ఆత్మహత్య లాంటిది
- అనేకచోట్ల సుశిక్షితులైన ఉపాధ్యాయులు లేరు
- అయినా ఇంగ్లిష్ మీడియం వైపు తల్లిదండ్రులు ఆకర్షితులు అవుతున్నారు
- ఇటువంటి పరిణామం ఆత్మహత్య సదృశ్యమే
- ఎన్సీఈఆర్టీ డైరెక్టర్ దినేశ్ ప్రసాద్ సక్లానీ వ్యాఖ్యలు

అనేకచోట్ల సరైన శిక్షణ పొందిన ఉపాధ్యాయులు లేనప్పటికీ.. ఇంగ్లిష్ మీడియం పాఠశాలల వైపు తల్లిదండ్రులు ఆకర్షితులు అవుతున్నారని ఎన్సీఈఆర్టీ డైరెక్టర్ దినేశ్ ప్రసాద్ సక్లానీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిణామం కోరి కష్టాలను తెచ్చుకున్నట్టేనని వ్యాఖ్యానించారు.



6 లో

## అంతా ఇంతే!




అదృష్టం సార్... ఈసారి గట్టి ప్రతిపక్షం లేదు !

# లోకేష్ ప్రజాదర్బార్‌కు అనూహ్య స్పందన

- తరలి వస్తున్న ప్రజలు
- స్వాంతన కలిగించేలా అభయమిస్తున్న మంత్రి
- అక్రమ కేసులు రద్దు చేయాలని సీపీఎస్ ఉద్యోగుల విజ్ఞప్తి
- సమస్యలు తెలుసుకుని అండగా నిలుస్తానని మంత్రి నారా లోకేశ్ హామీ



2 లో

మంగళగిరి ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి అండగా నిలిచేందుకు నిర్వహిస్తోన్న ప్రజాదర్బార్ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న అనేక సమస్యలపై తనకు పూర్తిస్థాయి అవగాహన వస్తోందని ఆయన ఎక్స్ ద్వారా వెల్లడించారు. నా దృష్టికి ప్రజలు తీసుకొచ్చిన సమస్యలను ఆయాశాఖల అధికారులకు పంపి నిర్ణీత సమయంలో పరిష్కరించేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేశాను.

# నీట్ వివాదంపై ప్రధాని మౌనం ఎందుకు?



6 లో

- పరీక్షల్లో పేపర్ లీకేజీ, అవకతవకలు స్పందన కరువు
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపాటు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై మంగళవారం విమర్శలు గుప్పించారు. దేశవ్యాప్తంగా నీట్ పరీక్షపై విద్యార్థులు, విపక్షాలు ధర్నాలు చేస్తున్నా ప్రధాని ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు.

# వైద్య శాఖలో ప్రక్షాళన మొదలైంది

- కేసీఆర్ డాక్టర్ - ఇంజనీర్ అయ్యాడు
- మంత్రి దామోదర రాజనర్సింహ



6 లో

వైద్య శాఖలో ప్రక్షాళన మొదలైందని, ఒకటి రెండు ఏళ్లలో స్థిరమైన మార్పులు కనిపిస్తాయన్నారు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఅర్ కిట్ లో మార్పులు.. ప్రతి 35 కిలోమీటరు కి ఒక ట్రామ సెంటర్, కొత్తగా 75 ట్రమా కేర్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.



# స్పీకర్ రేస్ నుంచి జేడీయూ అవుట్..!

న్యూఢిల్లీ : కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం కొలువుదీరింది. మంత్రి పదవులిచ్చి మిత్రపక్షాలలో అసంతృప్తులు లేకుండా బీజేపీ జాగ్రత్తపడింది. కానీ లోక్ సభ స్పీకర్ పదవిపై ఇంకా సస్పెన్స్ వీడలేదు. మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ తమకు స్పీకర్ పదవి కేటాయించాలని పట్టుబట్టింది. ఇక తామేం తక్కువ కాదన్నట్టు జేడీయూ కూడా స్పీకర్ పదవిపై కన్నేసింది. బీజేపీకి తలనొప్పులు తప్పవు అనుకునే సమయానికి జేడీయూ స్పీకర్ రేసు నుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. అందుకు కారణం జేడీయూ స్పోక్స్ పర్సన్ కేసీ త్యాగి చేసిన వ్యాఖ్యలే. జూన్ 26న జరగనున్న స్పీకర్ ఎన్నికకు భారతీయ జనతా పార్టీ నామినేట్ చేసిన వ్యక్తికి తాము మద్దతు ఇస్తామని కేసీ త్యాగి చెప్పారు. దీంతో స్పీకర్ రేసు నుంచి జేడీయూ అవుట్ అనే వార్తలు వినిపిస్తున్నాయి. లోక్‌సభ స్పీకర్‌పై జేడీయూ అధికార ప్రతినిధి కేసీ త్యాగి మాట్లాడుతూ.. టీడీపీ, జేడీయూ ఎన్డీఏతో ఉన్నాయి. బీజేపీ నామినేట్ చేసిన వారికి మద్దతిస్తాం.. అని అన్నారు. ఓ ఇంటర్వ్యూలో స్పీకర్ పదవిని ప్రతిపక్షా నికి కట్టబెడతారా అనే ప్రశ్నకు త్యాగి జవాబిచ్చారు. స్పీకర్ పదవి ఎప్పుడూ పాలక పక్షానిదేనని.. వారికి ఎక్కువ సీట్లు ఉంటాయి కాబట్టి వారికి కట్టబెట్టడమే కరెక్ట్ అని త్యాగి అన్నారు. ఇదిలా ఉండగా టీడీపీ మాత్రం స్పీకర్ పదవిపై పట్టువిడవడం లేదని తెలుస్తోంది. కేంద్రంలో చక్రం తిప్పాలంటే స్పీకర్ పదవి చాలా కీలకం మని తెలుగుదేశం పార్టీ అధినేత, ఏపీ సీఎం బాబుకి తెలిసినట్లుగా ఎవరికి తెలియదు. అందుకు ఉదాహరణ 1999 కేంద్రంలో అవిశ్వాస తీర్మానంపై చర్చ.. ఓటింగ్.. అప్పటి ఎన్డీయే ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం నెగ్గడానికి టీడీపీ స్పీకర్ జీఎంసీ బాలయోగి తీసుకున్న నిర్ణయమేనంటూ రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# నేడు పవన్ కల్యాణ్ బాధ్యతల స్వీకరణ

● క్యాంపు కార్యాలయంగా జలవనరుల శాఖ అతిథిగృహం ● ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయితో కలిసి భవన పరిశీలన ● పలు మార్పులకు సూచనలు చేసిన జనసేనాని



అమరావతి : ఆంధ్ర ప్రదేశ్ ఎన్నికలకు ముందు ఓ లెక్క... ఆ తర్వాత మరోలెక్క... అన్న గెలిచాడు... మా పవనన్న గెలిచాడోచ్... ఇది మెగా ఫ్యాన్స్, జనసైనికులు ప్రస్తుతం కాలర్ ఎగరేసుకుని చెబుతున్న మాట. ఎన్నికలు ముగిసి ఇంకా ఫలితాలు వెలువడకముందే మేం పిఠాపురం ఎమ్మెల్యేగారి తాలూకా అంటూ... ఫలితాలు వెలువడ్డాక మేం డిప్యూటీ సీఎం గారి తాలూకా అంటూ పవన్ ఫ్యాన్స్ మామూలు రచ్చ చేయలేదు. ఇప్పుడు నిజంగానే పవన్ చేతిలోకి అధికారం వచ్చింది... ఆయన సినిమాల్లోనే కాదు రాజకీయాల్లోనూ పవర్ స్టార్ అయ్యారు. డిప్యూటీ సీఎంతో పాటు పంచాతీరాజ్ గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ, సైన్స్ ఆండ్ టెక్నాలజీ శాఖల మంత్రి అయ్యారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తర్వాతిస్థానం పవన్ దే... నిజం చెప్పాలంటే సీఎంతో సమానమైన హోదా, గౌరవాన్ని ఆయన పొందుతున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కోసం విజయవాడలో క్యాంపు కార్యాలయం సిద్ధం కావటంతో మంగళవారం ఆయన పరిశీలించి అంగీకారం తెలిపారు. ఉదయం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయన.. నేరుగా విజయవాడలోని జలవనరులశాఖ అతిథిగృహం వద్దకు వెళ్లారు. డిప్యూటీ సీఎంకు ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఆ తర్వాత పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయితో కలిసి ఆ భవనాన్ని పవన్ పరిశీలించారు. పైఅంతస్తులో నివాసం.. కింది అంతస్తులో కార్యాలయం ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. పక్కనే సమావేశమందిరం అందుబాటులో ఉండటంతో ఈ భవనంలో ఉండేందుకు పవన్ అంగీకరించినట్లు సమాచారం. అధికారులకు ఆయన కొన్ని మార్పులు సూచించారు. ఇలా పవన్ ఇప్పుడు మామూలు సినీనటుడు, ఓ పార్టీ అధ్యక్షుడు కాదు... డిప్యూటీ సీఎం. దీంతో ఆయన రేంజ్ మరింత పెరిగింది. సాధారణంగానే పవన్ కల్యాణ్ వస్తున్నాడంటే ఫ్యాన్స్ హడావుడి వుంటుంది. మరి ఇప్పుడు బుల్లెట్ ప్రూఫ్ కారు, వెనకాల అధికారిక కాన్వాయ్, గన్నులు చేతబట్టి కాపుకాసే భద్రతా సిబ్బంది... ఇలా పవన్ ను చూస్తుంటే రెండుకళ్లు చాలడంలేదని ఫ్యాన్స్ అంటున్నారు. తాజాగా అమరావతిలో పవన్ పర్యటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. డిప్యూటీ సీఎం పవన్ కు ఇప్పటికే ప్రభుత్వం భద్రతను పెంచింది... ఆయనకు వై ప్లస్ కేటగిరీ సెక్యూరిటీ అందిస్తోంది. సెక్యూరిటీ వెంటరాగా, పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తూ పవన్ కనిపించడం ఆయన అభిమానులకు కనువిందు చేస్తోంది.

భారతదేశంలో రాజకీయ, వ్యాపార, సినీ మరియు వివిధ రంగాల్లో పనిచేసే ప్రముఖులకు ప్రభుత్వమే భద్రత కల్పిస్తుంది. వారి హోదా, పొంచివున్న ప్రమాదాన్ని బట్టి సెక్యూరిటీ వుంటుంది. ప్రముఖుల కోసం వివిధ కేటగిరీల సెక్యూరిటీ వ్యవస్థను రూపొందించారు... ఇవే మనం తరచూ వినే జడ్ ప్లస్, జడ్, వై ప్లస్, వై, ఎక్ సెక్యూరిటీ. అయితే ప్రస్తుతం పవన్ కల్యాణ్ కు కేటాయించిన సెక్యూరిటీ వై ప్లస్. అంటే డిప్యూటీ సీఎంగా ఉన్నత బాధ్యతలు నిర్వర్తించనున్న పవన్ కు మొత్తం 11 మందితో సెక్యూరిటీ కల్పిస్తారన్నమాట. ఇందులో 2-4 మంది సిఆర్పిఎఫ్ (సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్) లేదా సిఐఎస్ఎఫ్ (సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్) కమాండోస్ నిత్యం పవన్ వెంట వుండి భద్రత కల్పిస్తారు. అలాగే రాష్ట్ర పోలీసులు కూడా పవన్ సెక్యూరిటీ టీంలో వుండనున్నారు.

ఇక డిప్యూటీ సీఎం పవన్ కు ప్రభుత్వమే బుల్లెట్ ప్రూఫ్ వాహనంతో పాటు ఎస్కార్ట్ కల్పిస్తుంది. ఇలా వై ప్లస్ సెక్యూరిటీ కోసం ప్రభుత్వం ప్రతినెలా సుమారు రూ.15 లక్షల వరకు ఖర్చు చేయనుంది. ఇలా పవన్ భద్రత కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నాయి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు. ఇక డిప్యూ టీ సీఎం పవన్ కు విజయవాడలో క్యాంప్ ఆఫీస్ ఏర్పాటుచేసారు అధికారులు. విజయవాడలోని జలవనరుల శాఖ అతిథిగృహాన్ని పవన్ కు కేటాయించారు. ఇవాళ ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయితో కలిసి ఈ క్యాంప్ కార్యాలయాన్ని పవన్ పరిశీలించారు.హైదరాబాద్ నుండి విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న పవన్ రోడ్డుమార్గంలో విజయవాడకు చేరుకున్నారు. ఆయన జలవనరుల శాఖ అతిథిగృహం వద్దకు చేరుకోగానే పోలిసులు గౌరవ వందనం అందించారు. ఇలా పోలీసులు పవన్ కు సెల్యూట్ చేయడం చూసి అభిమానులు మురిపోతున్నారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

# లోకేష్ ప్రజాదర్బార్‌కు అనూహ్య స్పందన



● తరలి వస్తున్న ప్రజలు ● స్వాంతన కలిగించేలా అభయమిస్తున్న మంత్రి ● అక్రమ కేసులు రద్దు చేయాలని సీపీఎస్ ఉద్యోగుల విజ్ఞప్తి ● సమస్యలు తెలుసుకుని అండగా నిలుస్తానని మంత్రి నారా లోకేశ్ హామీ

అమరావతి: మంగళగిరి ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి అండగా నిలిచేందుకు నిర్వహిస్తోన్న ప్రజాదర్బార్ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న అనేక సమస్యలపై తనకు పూర్తిస్థాయి అవగాహన వస్తోందని ఆయన ఎక్స్ ద్వారా వెల్లడించారు. నా దృష్టికి ప్రజలు తీసుకొచ్చిన సమస్యలను ఆయాశాఖల అధికారులకు పంపి నిర్ణీత సమయంలో పరిష్కరించేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేశాను. మంగళగిరిని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నా.

ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకునేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకుంటున్నా అని పోస్టు పెట్టారు. ప్రజా సమస్యలు తెలుసుకుని అండగా నిలిచేందుకు మంత్రి నారా లోకేశ్ చేపట్టిన ప్రజాదర్బార్ మంగళగిరి ప్రజలకు సాంత్వన కలిగిస్తోంది. సమస్యలు విన్నవించేందుకు వచ్చిన వారికి ఆయన భరోసా కల్పిస్తున్నారు. మంగళవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు ప్రజలతో పాటు పలువురు ఉద్యోగులు, మీ సేవ నిర్వాహకులు వచ్చారు.

తమకు న్యాయం చేయాలని మీసేవ నిర్వాహకులు కోరారు. గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను రద్దు చేయాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను ఆయా శాఖలకు పంపించేందుకు లోకేశ్ ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేశారు. వారి ద్వారా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

# వైసీపీ నేతల మాటలు నమ్మి ఉద్యోగాలు పోగొట్టుకున్నారు

● ఎన్నికలకు ముందు రాజీనామాలు చేసిన పలువురు వాలంటీర్లు ● నేడు పాలకొల్లులో మంత్రి రామానాయుడ్ని కలిసిన వాలంటీర్లు ● వైసీపీ నేతలు తమతో బలవంతంగా రాజీనామా చేయించారని వెల్లడి ● తమకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి ● వాలంటీర్ల వినతి పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి నిమ్మల




అమరావతి : ఎన్నికల సమయంలో రాజీనామాలు చేసిన వాలంటీర్లు నేడు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కలిశారు. పాలకొల్లులో మంత్రిని కలిసిన వాలంటీర్లు... ఎన్నికలకు ముందు వైసీపీ నేతలు తమతో బలవంతంగా రాజీనామాలు చేయించారని వెల్లడించారు. ఉద్యోగాలు కోల్పోయిన తమకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వాలంటీర్ల విన్నపం పట్ల మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించారు. వైసీపీ నేతల మాటలు నమ్మిన వాలంటీర్లు ఉద్యోగాలు పోగొట్టుకున్నారని వ్యాఖ్యానించారు. నాడు... రాజీనామాలు చేయొద్దు, వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తాం, జీతాలు కూడా పెంచుతాం అని పదేపదే చెప్పినా తమ మాట వినలేదని రామానాయుడు అన్నారు. కానీ వైసీపీ నేతల మాటలు నమ్మి ఉద్యోగాలు వదులుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకుంటుందని తనను కలిసిన వాలంటీర్లకు హామీ ఇచ్చారు.



# వైసీపీని కమ్మేస్తున్న కాంగ్రెస్

● విపక్షాలు కాదు సొంత చెల్లెలు సెగనే ఎక్కువ ● ఎన్నికలలో ఓటమి చెందినా ఫలితాలపై తీవ్ర ప్రభావం ● సర్వత్రా ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తున్న కేడర్ ● సామరస్య ధోరణిలో పోవాలని సొంత పరివారం సూచనలు ● జగన్ ఎంతవరకు పట్టించుకుంటారన్నదే ప్రశ్నార్థకం

అమరావతి హుందా రాజకీయాలు చేసేవాళ్లు, విపక్షాలను పాలసీలపై మాత్రమే విమర్శలు చేసేవారికి గెలుపు ఓటములతో సంబంధం లేకుండా రాజకీయ భవిష్యత్ కనిపిస్తుంది. దానికి మంచి ఉదాహరణ చంద్రబాబు. ఆయన తన జీవితంలో రాజకీయంగా ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొన్నా.. అంతే ఉత్సాహంతో లేచి నిలబడతున్నారు. కానీ, అధికారమే శాశ్వతం అనుకొని పాలన చేసే వారి భవిష్యత్ ప్రశ్నార్థకమవుతుంది. దానికి తెలంగాణలో కేసీఆర్, ఏపీలో జగన్ ఉదాహరణగా కనిపిస్తున్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఖాళీ చేసి నేతలంగా బీజేపీ, కాంగ్రెస్ లో చేరే సూచనలు కనిపిస్తున్నాయి. కానీ, ఏపీలో మాత్రం ఎవరూ ఊహించని విధంగా వైసీపీని కాంగ్రెస్ పార్టీ కమ్మేస్తుందనే అభిప్రాయాలు బలంగా వినిపిస్తున్నాయి. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల.. కాంగ్రెస్ అగ్రనేతలను కలిశారు. వారి మధ్య ఏపీలో పార్టీ బలోపేతంపై చర్చ జరిగినట్టు తెలుస్తోంది. ఈ ఎన్నికల్లో ఏపీలో కాంగ్రెస్ పెర్ఫార్మెన్స్ బాగుందనే అభిప్రాయాన్ని అగ్రనేతలు షర్మిల దగ్గర వ్యక్తం చేశారని ప్రచారం జరుగుతోంది. రాయలసీమలో మెజారిటీ ముస్లింల ఓట్లు కాంగ్రెస్‌కు పట్టాయి. సీమలో వైసీపీ ఘోర పరాభవానికి కాంగ్రెస్ కారణమని ఆ పార్టీ అధిష్టానం నమ్ముతోంది. రాష్ట్రవ్యాప్తంగా గతంలో తమకు సాంప్రదాయంగా ఉన్న ఓటు బ్యాంక్ మళ్లీ కాంగ్రెస్ వైపు మళ్లిందని అభిప్రాయపడుతున్నారు. ఈ ఐదేళ్లు కష్టపడితే.. 2029 నాటికి ఓటింగ్ శాతం పెరగడమే కాకుండా.. సీట్లు కూడా తెచ్చుకోవచ్చనే ఆలోచనలో ఉన్నారు. దీంతో.. వైసీపీలో అసంతృప్తిగా ఉన్నవారికి గాలం వేసే పనిలో కాంగ్రెస్ పడింది. జగన్ నియంతృత్వ పోకడలతో ఉక్కపోతకు గురైనవారు, వైసీపీలోనే ఉంటే భవిష్యత్ శూన్యం అవుతుందని భావించిన వారు కాంగ్రెస్ వైపు చూస్తారని ఓ అంచనా. అలాంటివారిని డైరెక్ట్‌గా సంప్రదించాలని సోనియా, రాహుల్.. షర్మిలకు చెప్పినట్టు తెలుస్తోంది. తలకిందుల తపస్సు చేసినా వైసీపీ ఓటు బ్యాంక్ టీడీపీ, జనసేన, బీజేపీ వైపు సిఫ్ట్ అవ్వదు. ముస్లింలు, ఎస్సీ, ఎస్టీలు ఎక్కువగా కాంగ్రెస్ తోనే ఉంటారు.కాంగ్రెస్ స్థానంలో వైసీపీ వచ్చింది కాబట్టి.. ఆ పార్టీ వైపు సిఫ్ట్ అయ్యారు. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ బలపడితే.. ఆ ఓటు బ్యాంక్ తమ వైపు తిప్పుకోవచ్చని కాంగ్రెస్ అంచనా వేస్తుంది. పైగా వైసీపీలో ఉంటే నాయకులు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే పరిస్థితి ఉండదు. అదే కాంగ్రెస్ లో చేరితే స్వాతంత్ర్యం ఎక్కువ. తెలంగాణలోని బీఆర్ఎస్ పరిస్థితే ఏపీలో వైసీపీకి పట్టేలా ఉంది. మరో ఏడాదిలో ఏపీలో లోకల్ బాడీ ఎన్నికలు ఉన్నాయి. ఈ ఎన్నికల్లో వైసీపీ పెర్ఫార్మెన్స్ సరిగా లేకపోతే గ్రౌండ్ లెవెల్ ఓటు బ్యాంక్ మొత్తం కాంగ్రెస్ కు సిఫ్ట్ అయ్యే అవకాశం ఉంది. దీనికి తోడు.. పక్కనే ఉన్న తెలంగాణ, కర్నాటకలో కూడా కాంగ్రెస్ అధికారంలో ఉండటం, జాతీయ స్థాయిలో కాంగ్రెస్ బలం పుంజుకోవడం ఏపీలో కలిసి వస్తుందనే అభిప్రాయాన్ని సీనియర్లు వ్యక్తం చేస్తున్నారు. లోకల్ బాడీ ఎన్నికల వరకూ గ్రౌండ్ లెవెల్ లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తే.. ఆ తర్వాత వైసీపీ క్యాడర్ కాంగ్రెస్ లోకి వచ్చే ఛాన్సెస్ లేకపోలేదు. ఏపీలో కాంగ్రెస్ బలపడటాన్ని పరోక్షంగా చంద్రబాబు కూడా స్వాగతిస్తారు. కాంగ్రెస్ బలపడితే ప్రత్యర్థి బలహీనపడినట్టే.. అది టీడీపీకి లాభం చేస్తుంది. ఈ వ్యూహంలో భాగంగా చంద్రబాబు కాంగ్రెస్ బలపడటాన్నే కోరుకుంటారు. మొత్తానికి జగన్ కు ఇప్పుడు అన్ని సుడిగుండాలే కనిపిస్తున్నాయి.అయితే.. జగన్ ఈ విషయాన్ని గ్రహించే వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్టు తెలుస్తోంది. ఏపీలో ఫలితాలు వచ్చి 2 వారాలు అవుతున్నా.. ఇంతవరకూ ఈవీఎంల ట్యాంపరింగ్ పై స్పందించని జగన్ .. సడెన్‌గా ట్వీట్ చేశారు. బ్యాలెట్ బాక్సుల ద్వారానే ఎన్నికలు జరగాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో వైసీపీకి 151 సీట్లు వచ్చినవుడు ఈ ట్యాంపరింగ్ అంశం గుర్తు రాలేదేమో కానీ.. ఇప్పుడు 11 సీట్లు వచ్చినవుడు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే.. ఇదంతా ట్యాంపరింగ్ గురించి కాదని కొంతమంది అంటున్నారు. కాంగ్రెస్ కూడా ఇప్పుడు ఈవీఎంల అంశాన్ని తెరపైకి తెస్తుంది. కాంగ్రెస్‌కు లేవనెత్తిన అంశానికి మద్దతు పలికితే ఆ పార్టీ ఏపీలో ఆపరేషన్ ఆకర్ష్ ని నిలిపివేస్తుందని జగన్ ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే.. ఏ రాజకీయ పార్టీ అయినా పార్టీని పెంచుకోవడానికే చూస్తారు. జగన్ అంశాల వారీగా తమకు మద్దతిచ్చాడని సొంతపార్టీ బలోపేతం కాకూడదని ఎవరూ అనుకోరు.

## అమరావతిలో డిప్యూటీ సీఎం పవన్‌కు ఘనస్వాగతం




అమరావతి : అమరావతిలో అడుగుపెట్టిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు రాజధాని ప్రాంత రైతుల నుంచి ఘన స్వాగతం లభించింది. సీడ్ యాక్సెస్ రోడ్డు వద్దకు వాహనశ్రేణి చేరుకోగానే భారీ గజమాలతో పవన్‌ను సత్కరించారు. వెంకటపాలెం నుంచి మందడం వరకు దారి పొడవునా పూలు చల్లుతూ నీరాజనాలు పలికారు. రాజధాని రైతులు, ప్రజలు, అభిమానులకు అభివాదం చేస్తూ జనసేనాని ముందుకు సాగారు. అనంతరం పవన్ వెలగపూడి సచివాలయానికి చేరుకున్నారు. తొలిసారి సచివాలయానికి వచ్చిన ఆయనకు ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు.

***సీఎం చంద్రబాబుతో పవన్ భేటీ..***

సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పవన్ కల్యాణ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్ ఈ భేటీలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత తొలి భేటీలో వివిధ అంశాలపై చర్చించినట్టు సమాచారం. రెండో బ్లాక్‌లోని తన ఛాంబర్‌ను పరిశీలించేందుకు ఉప ముఖ్యమంత్రి రాగా.. పెద్ద ఎత్తున ఉద్యోగులు, అభిమానులు గుమిగూడటంతో ఛాంబర్‌ల పరిశీలనకు పవన్ వెళ్లలేకపోయారు. బుధవారం ఉదయం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

## ఏపీలో రెండు ఎమ్మెల్సీ స్థానాల ఉపఎన్నికల షెడ్యూల్ విడుదల

● ఎన్నికల ముందు వైసీపీని వీడిన ఎమ్మెల్సీలు సి.రామచంద్రయ్య, ఇక్బాల్ ● టీడీపీలో చేరిన ఇద్దరు ఎమ్మెల్సీలపై మండలి చైర్మన్ అనర్హత వేటు ● ఆ రెండు స్థానాలకు జులై 12న ఉప ఎన్నికలు




అమరావతి : ఏపీలో రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఇటీవల వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిన ఎమ్మెల్సీలు సి.రామచంద్రయ్య, షేక్ ఇక్బాల్ పై మండలి చైర్మన్ అనర్హత వేటు వేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఈ ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఈ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల ఉప ఎన్నికకు జూన్ 25న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. నామినేషన్ల దాఖలుకు జులై 2వ తేదీ తుది గడువు. నామినేషన్లు ఉపసంహరించుకునేందుకు జులై 5 వరకు అవకాశం ఉంటుంది. జులై 12న పోలింగ్ నిర్వహించి, అదే రోజున ఫలితాలు వెల్లడిస్తారు.

## ఏపీలో ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాల విడుదల



అమరావతి : ఏపీలో మే 24 నుంచి జూన్ 1 వరకు ఇంటర్మీడియన్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. మూల్యాంకనం పూర్తయిన నేపథ్యంలో, నేడు ఇంటర్ సెకండియర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదల చేశారు. విజయవాడలో జరిగిన ఓ కార్యక్రమంలో విద్యా శాఖ అధికారులు ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాలను విడుదల చేశారు. సప్లిమెంటరీ పరీక్షల్లో జనరల్ కేటగిరీలో 87 శాతం, ఒకేషనల్ కేటగిరీలో 84 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు అధికారులు తెలిపారు. ఇక, ఇంటర్ ఫస్టియర్ అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను జూన్ 26న విడుదల చేయనున్నారు.

## నూతన మంత్రులకు సచివాలయంలో ఛాంబర్ల కేటాయింపు




ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ- బీజేపీ-జనసేన కూటమి సంచలనం సృష్టించింది. ఏకంగా 164 స్థానాల్లో విజయం సాధించడం విశేషం. టీడీపీ 144కు గానూ 135, జనసేన 21కి 21, బీజేపీ 10 చోట్ల పోటీ చేస్తే 8 స్థానాల్లో గెలిచింది. కాంగ్రెస్ ఒక్క చోట కూడా గెలవలేదు. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమయ్యే 88 స్థానాల కంటే దాదాపు డబుల్ స్థానాలు టీడీపీ గెలిచింది. పవన్ కళ్యాణ్ పిఠాపురంలో దాదాపు 70 వేల మెజార్టీతో గెలిచారు. నారా లోకేశ్ మంగళగిరిలో అత్యధికంగా 91 వేల మెజార్టీతో గెలుపొందారు. నాలుగో సారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు.. 24 మందితో మంత్రి మండలిని ఏర్పాటు చేశారు. నూతన మంత్రులకు ఇటీవల శాఖలు సైతం కేటాయించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు రెండో బ్లాక్‌లోని ఛాంబర్ నెంబర్ 211 కేటాయించారు. మిగతా మంత్రి వర్గానికి ఈ కింది విధంగా కేటాయించారు.

బ్లాక్-2లో ఏడుగురు మంత్రులకు ఛాంబర్ల కేటాయింపు.

బ్లాక్-2లో డెప్యూటీ సీఎం పవన్, మంత్రులు నాదెండ్ల, నారాయణ, దుర్గేష్, అనిత, పయ్యావుల, ఆనం లకు ఛాంబర్ల కేటాయింపు.

బ్లాక్-3లో ఐదుగురు మంత్రులకు ఛాంబర్ల కేటాయింపు.

బ్లాక్-3లో మంత్రులు గొట్టిపాటి, కొల్లు, సంధ్యారాణి, డోలా, ఎన్ఎండీ ఫరూక్ లకు ఛాంబర్ల కేటాయింపు.

బ్లాక్-4లో ఎనిమిది మంత్రులకు ఛాంబర్ల కేటాయింపు.

బ్లాక్-4లో అనగాని, అచ్చెన్న, సవిత, టీజీ భరత్, లోకేష్, రాం ప్రసాద్ రెడ్డి, కొలుసు, నిమ్మలకు ఛాంబర్ల కేటాయింపు.

బ్లాక్-5లో ఐదుగురు మంత్రులకు ఛాంబర్ల కేటాయింపు.

బ్లాక్-5లో బీసీ జనార్ధన్ రెడ్డి, కొండపల్లి శ్రీనివాస్, వాసంశెట్టి, సత్యకుమార్ లకు ఛాంబర్ల కేటాయింపు.

## అన్ని సౌకర్యాలతో గృహాలు నిర్మిస్తాం



అమరావతి .. గృహనిర్మాణాలు సకాలంలో పూర్తి చేయటానికి కార్యాచరణ, ప్రణాళిక సిద్ధం చేయాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలతో గృహాలు నిర్మించే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మంగళవారం గృహ నిర్మాణ శాఖపై మంత్రి పార్థసారథి సమీక్ష నిర్వహించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని మంత్రి ఆదేశించారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించే అవకాశాలపై నివేదికలు రూపొందించాలన్నారు. ఆప్షన్- 3 కింద నిర్మాణాలు చేపడుతున్న కాంట్రాక్టర్లతో సమావేశమై సకాలంలో గృహాలు పూర్తి చేయాలని ఆదేశించారు. కాగా.. ఇటీవల ఏర్పడిన కూటమి ప్రభుత్వం కొలుసు పార్థసారథికి రాష్ట్ర గృహనిర్మాణ, సమాచారశాఖ బాధ్యతలు అప్పజెప్పింది. ఆంధ్రప్రదేశ్‌లోని కీలక నేతల్లో ఆయన ఒకరు. పార్థసారథి 1965 ఏప్రిల్ 18న ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా కరకంపాడులో రాజకీయ కుటుంబంలో జన్మించారు. అతని తండ్రి, కొలుసు పెదారెడ్డి.. ఆయన 1991, 1996లో మచిలీపట్నం లోక్‌సభ నియోజకవర్గ సభ్యునిగా ఎన్నికయ్యారు. పార్థసారథి 2024 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్థసారథి కాంగ్రెస్ పార్టీ నుంచి 2004 (వుయ్యూరు), 2009 (పెనమలూరు)లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014లో వైసీపీలో చేరిన పార్థసారథి మచిలీపట్నం నుంచి పోటీ చేసి ఓడిపోయారు.

# ఈవీఎంలపై ఏపీ మాజీ సీఎం జగన్ అనుమానాలు



- ఈవీఎంలు వద్దు, బ్యాలెటే ముద్దు అన్నట్లు ట్వీట్
- 151 గెలిచినప్పుడు ట్యాంపర్ చేసారా అంటూ సామాజిక మాధ్యమంలో విసుర్లు
- జగన్ పాత వీడియోలను విడుదల చేసిన టీడిపి
- సమాధానం చెప్పలేక మాట దాటేస్తున్న వైసిపి నేతలు

అమరావతి .... ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ ఈవీఎంలపై సంచలన కామెంట్స్ చేశారు. ఈవీఎంలు వద్దు, బ్యాలెటే ముద్దు అన్నట్లు ట్వీట్ చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. 2019లో ఇదే జగన్ ఈవీఎంలలో ఎలాంటి లోపం లేదని మాట్లాడటం గమనార్హం. 2019 ఎన్నికల తర్వాత ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం (ఈవీఎం)పై అనుమానాలు వ్యక్తం చేసినప్పుడు జగన్ ఇలా స్పందించారు. ఈవీఎంలలో ఏదో జరిగిపోతా ఉందని అంతా గగ్గోలు పెడుతున్నారు.

2014 ఎన్నికల్లో మా మీద (చంద్రబాబు) గెలిచారు. అప్పుడు ఈవీఎంల తోనే గెలిచారు కదా. మరి అప్పుడు ఈవీఎంలు ట్యాంపర్ చేసే గెలిచారనుకోవాలా..? అదే ఏడాది మరోసారి జగన్ ఏమన్నారంటే.... 80 పర్సెంటేజీ జనాభా వెళ్లి పోలింగ్ బూత్‌లో బటన్ నొక్కారు. బటన్ నొక్కిన తర్వాత వారు ఏ పార్టీకి ఓటేశారన్నది వీవీ ప్యాట్‌లో కనిపిస్తుంది. వాళ్లు వేసిన ఓటు, వీవీ ప్యాట్‌లో కనిపించిన ఓటు రెండూ మ్యాచ్ అయ్యాయి కాబట్టే.. ఓటర్లు సంతృప్తి చెంది, బూత్‌లో నుంచి బయటకు వచ్చారు. ఇలా ఓటేసిన 80 శాతం మందిలో ఎవరూ కంప్లైంట్ చేయలేదు.

నేను ఫ్యాన్ గుర్తుకు ఓటే శాక.. నాకు సైకిల్ గుర్తు కనిపిస్తే నేనేందుకు ..? గమ్మునుండను కదా. అక్కడే గొడవ చేసి.. వెంటనే కంప్లైంట్ చేసేవాడిని. అలా ఓటేసిన వారికి.. వేరే పార్టీకి ఓటు వేసినట్లు వీవీ ప్యాట్‌లో కనిపించలేదు కాబట్టే అందరూ శాటిస్‌ఫై అయ్యారు. కాబట్టే పోలింగ్ బూత్‌లో గానీ, పోలింగ్ ఆఫీసర్ దగ్గర గానీ ఎవరూ కంప్లైంట్ ఇవ్వలేదు. ఇవన్నీ చంద్రబాబు నాయుడికి తెలిసే.. తానెవరికి ఓటేశానో తనకే తెలియదని చెప్పి డ్రామాలు చేయడం ఎంతవరకు ధర్మం అని అడుగుతున్నా..” అంటూ జగన్ గత ఎన్నికల సమయంలో సెటైర్లు వేశారు. ఇప్పుడేమో ఈవీఎంలు వద్దు బ్యాలెట్ పేపరే ముద్దు అన్నట్లు జగన్ చేసిన ట్వీట్ సంచలనం రేవుతోంది. న్యా యం జరగడం మాత్రమే కాదు, జరిగినట్లు కనిపించాలి కూడా. అలాగే ప్రజాస్వామ్యం ప్రబలంగా ఉండటమే కాకుండా నిస్సందేహంగా ప్రబలంగా కనిపించాలి. ప్రపంచ వ్యాప్తంగా దాదావు ప్రతి అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్య దేశంలో పేపర్ బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహిస్తున్నారు, ఈవిఎంలు కాదు.

నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టుకోవాలంటే మనం కూడా అదే దిశగా పయనించాలి (పేపర్ బ్యాలెట్ వాడాలి). అం టూ జగన్ ట్వీట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ ట్వీట్ కు టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులు కౌంటర్ ఇస్తున్నాయి.

ఇప్పుడు దేశ వ్యాప్తంగా ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తమవుతున్న వేళ తన మాటలను తానే ఖండించుకున్నారు. ఇటీవల ఎన్నికల ఫలితాల తర్వాత... ఎన్నికల్లో ఏదో తప్పు జరిగిందన్నట్లు పరోక్షంగా మాట్లాడిన జగన్... అంతా దేవుడికే తెలుసంటూ కామెంట్ చేశారు.

సోషల్ మీడియాలో వైసీపీ కేడర్, ఫాలోవర్లతో ఈవీఎంలపై అనుమానాలు రేకెత్తించేలా పోస్టింగులు చేయిస్తూ వస్తున్నారు.

తాజాగా ఎలాన్ మస్క్ ట్వీట్‌తో భారత్‌తో పాటు అంతర్జాతీయంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానంపై అనుమానాలు, ఊహాగానాలు ఊపందుకున్నాయి.

# ఇప్పుడు సంతోషం చూస్తున్నా




- నిజం గెలవాలి పర్యటనలో ప్రజల బాధలు చూశా
- రాష్ట్రంలో ప్రజలు తామే గెలిచామన్న ఆనందంలో ఉన్నారు
- తెలుగుదేశం అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి

అమరావతి: నిజం గెలవాలి పర్యటనలో తాను ప్రజల బాధలు చూశానని, ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ప్రజలు తామే గెలిచామన్న సంతోషాన్ని చూశానని నారా భువనేశ్వరి తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి అన్నీ మంచిరోజులే వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కౌరవ సభ స్థానంలో కొలువుదీరనున్న గౌరవ సభ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చుతుందని స్పష్టం చేశారు. నేడు రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛగా మట్లాడుతూ.. తమ అభిప్రాయాలు చెప్పగలుగుతున్నారన్నారు.

వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన అన్యాయాలను నిర్భయంగా ప్రస్తావిస్తూ.. తాము పడిన క్షోభపై గళం విప్పుతున్నారని తెలిపారు. మహిళలు తమ రక్షణపై, తల్లులు తమ బిడ్డల భవిష్యత్తుపై ధైర్యంగా ఉన్నారని చెప్పారు. రాష్ట్ర ప్రజల ఆశలు మళ్లీ చిగురిస్తుండటం తమ మనసుకు సంతోషాన్నిస్తోందని వెల్లడించారు. చంద్రబాబు పాలనలో అమరావతి రాజధానిగా మళ్లీ గర్వంగా నిలబడుతుందని, రాజధాని రైతుల పోరాటాలు ఫలించి వారి జీవితాల్లో చీకట్లు తొలగిపోయాయన్నారు. చంద్రబాబు దీక్ష, పట్టుదలతో జీవనాడి పోలవరం సవాళ్లను, విధ్వంసాన్ని అధిగమించి ముందడుగు వేస్తుందని తేల్చి చెప్పారు. 5 కోట్ల రాష్ట్ర ప్రజల భాగస్వామ్యంతో ప్రతి వర్గానికి, ప్రతి ప్రాంతానికి మంచి చేయాలనే చంద్రబాబు సంకల్పం నేరవేరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రాణాలు పణంగా పెట్టి పనిచేసిన పార్టీ కార్యకర్తలకు గౌరవం దక్కుతుందని స్పష్టం చేశారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుందని వెల్లడించారు. చంద్రబాబు.. పోలవరం ప్రాజెక్టు పరిశీలనకు వెళ్లిన ఫొటోలను భువనేశ్వరి ట్వీట్ చేశారు.

# ఏపీలో సంక్షేమ పథకాలకు మళ్లీ పాత పేర్లు



## పేర్లను మార్చుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో పలు సంక్షేమ పథకాల పేర్లను మార్చుతూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్వర్వులు వెలువరించింది. 2019లో వైకాపా అధికారంలోకి రాగానే తెదేపా హయాంలో అమలైన పథకాల పేర్లు మార్చింది. జగనన్న, వైఎస్సార్ పేర్లతో అమలు చేసింది. తాజాగా పూర్వపు పేర్లనే మళ్లీ తీసుకొస్తూ సాంఘిక సంక్షేమ శాఖ జీవో విడుదల చేసింది. ఆ మేరకు వెబ్‌సైట్లు, ఇతర చోట్ల మార్పులు చేయాలని ఆదేశించింది.

**మారిన పథకాల పేర్లివే..**

జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన ఇకపై పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్
జగనన్న విదేశీ విద్యా దీవెన .. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి
వైఎస్సార్ కల్యాణమస్తు .. చంద్రన్న పెళ్లికానుక
వైఎస్సార్ విద్యోన్నతి.. ఎన్టీఆర్ విద్యోన్నతి
జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం.. ఇన్సెంటివ్స్ ఫర్ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్

# రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వానికి సహకరిస్తాం

## ఆర్టీసి ఎంప్లాయిూస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు

విజయనగరం... రాష్ట్రంలో మెజారిటి ఉద్యోగులు కోరుకున్న ప్రభుత్వమే అధికారంలోకి రావడంతో ఈ కూటమి ప్రభుత్వం హయాంలో ఉద్యోగులు ప్రభుత్వపై పెట్టుకున్న ఆశలు నెరవేరతాయన్న నమ్మకం ఉద్యోగులకు ఉందని ఏపిపిటిడి(ఆర్టీసి)ఎంప్లాయిూస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఏపిజేఏసి అమరావతి స్టేట్ సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోదరరావు తెలిపారు. మంగళవారం విజయనగరం జిల్లా పరిషత్ మినీ మిటింగుహాల్ లో జరిగిన విజయనగరం జోన్ లో ఉన్న 19 డిపోల నాయకత్వం ఆద్వర్యంలో జరిగిన జోనల్ కౌన్సిల్ సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ ఆర్టీసి ఉద్యోగులుకు విలీనం ద్వారా కోరుకున్న ఓల్డు పెన్షన్ లాంటి ప్రయోజనాలు పొందలేదు సరికదా ఆర్టీసిలో దశాబ్దాలుగా ఉద్యోగుల బాగస్వామ్యంతో ఉన్న యస్.ఆర్.బి.యస్ లాంటి పెన్షన్ స్కీమ్ ను కూడా రద్దు చేయడమే కాకుండా గతంలో ఒక్కరూపాయి చెల్లించకుండా ఆర్టీసి సంస్ద ద్వారా పొందే రిఫరల్ ఆసుపత్రుల వైద్యసౌకర్యాలను ఉద్యోగులకు తొలగించి ఇ హెచ్ యస్ ప్రవేశపెట్టడంవలన ఏ ఒక్క ఉద్యోగికి సరైన వైద్యసౌకర్యాలు అందకచాలా ఇబ్బందు పడాల్సిన పరిస్దితులు వస్తున్నాయి. ఆర్టీసి ఉద్యోగులు విలీనం అనంతరం కోల్పోయిన సౌకర్యాలు వలన తీవ్రమైన అంసతృప్తితో ఉన్నారు. ఈ కూటమి ప్రభుత్వం ఆర్టీసి ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు దృష్టిపెట్టి ఆర్టిసి ఉద్యోగులలో ఉన్న అసంతృప్తిలను తొలగించాలని పలిశెట్టి దామోదరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

మంగళవారం ఏపిపిటిడి (ఆర్టీసి) ఎంప్లాయిూస్ యూనియన్ విజయనగరం జోన్ జోనల్ కౌన్సిల్ సమావేశం ఇ.యు జోనల్ అధ్యక్షులు కె.జే.శుభాకర్ అధ్యక్షతన ,జోనల్ కార్యదర్శి బాసూరికృష్ణమూర్తి ఆద్వర్యంలో జరిగింది. ఈ సందర్బంగా ఆర్టీసి ఇ.యు రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు,ఉప ప్రధానకార్యదర్శి పి.బానుమూర్తి ఆధ్వర్యంలో పాలకొండ డిపోనుండి 40 మంది,పార్వతీపురం డిపోనుండి 20 మంది, నర్సీపట్నం డిపో నుండి 15 మంది చెందిన వై యస్ ఆర్ ఎంప్లాయిస్ అసోషియేషన్ నాయకులు ఏ.కృష్టారావు,టి.వి.నాయుడు,బి.శ్రీనివాసరావు,బి..కువార్ ,బి.రమణ,యం.ఆర్.బాబు,సి.హెచ్.యస్ నారాయణ ఆద్వర్యంలో సభ్యులు 75 మంది ఎంప్లాయిూస్ యూనియన్లో చేరారు. ఈ సమావేశంలో ఇ.యు రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్.వెంకట్రావు,ఆర్గనైజింగు కార్యదర్శి పి.నానాజీ మరియు విజయనగరం జోనల్ కమిటి సభ్యులు, జోన్ లో ఉన్న ఆరు జిల్లాలకు చెందిన జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు విజయనగరం జిల్లా కార్యదర్శి జి.రవికాంత్ తో పాటు 19 డిపోల డిపోలకు చెందిన ట్రాఫిక్ గ్యారేజ్ అద్యక్ష,కార్యదర్శులు, ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్య లో హాజరయ్యారు.



# ఉపాధ్యాయుల నెల వారీ పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి

- ఉన్నత పాఠశాలలలో సబ్జెక్ట్ టీచర్ల కొరత సమస్యను పని సర్దు బాటు ద్వారా అధిగమించాలి
- డెమొక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి.శ్రీను నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి

విజయవాడ : రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయుల కు నెల వారీ పదోన్నతుల షెడ్యూల్ ను విడుదల చేయాలని ఉన్నత పాఠశాల లలో సబ్జెక్ట్ టీచర్ల కొరత సమస్యను పని సర్దుబాటు ద్వారా అధిగమించాలని డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను నూతన ప్రభుత్వానికి. విజ్ఞప్తి చేశారు. డెమొక్రటిక్ పి ఆర్ టి యు. ఎన్టీఆర్ జిల్లా శాఖ ఈ రోజు విజయవాడలో సంఘ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశం మరియు శిక్షణ తరగతులకు. ముఖ్య అతిథి గా విచ్చేసిన రాష్ట్ర సంఘ అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను మాట్లాడుతూ మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియామకం జరిగే లోవుగా పని సర్దుబాటు ద్వారా ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత సమస్యను అధిగమించాలని. సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా శాఖ అధ్యక్షులు బి జమలయ్య మాట్లాడుతూ జీవో నెంబర్ 117 ను రద్దు చేయాలని ఒకటి నుండి ఐదు తరగ తులను ప్రాథమిక పాఠశాల లో నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.జిల్లా ప్రధాన కార్యదర్శి మత్రి ప్రభాకర్ మాట్లాడుతూ హై స్కూల్ ప్లస్ టు లలో పిజిటి, మరియు ప్రిన్సిపాల్ పోస్టులను ఏర్పాటు చేయాలని ప్రమాణాలతో కూడిన ఇంటర్మీడియట్ విద్యను హై స్కూల్ ప్లస్ టూ లలో అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ పిఆర్టియు నాయకులు అక్బర్ బాషా, నాగేంద్ర, జోజయ్య, కొండ రాజ్ కుమార్,గంగుల నాగేశ్వరరావు మరి యు. జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 21నే అసెంబ్లీ సమావేశాలు




అమరావతి.... ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల తేదీల్లో మార్పు జరిగింది. తొలుత జూన్ 24 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని భావించారు. అయితే తాజాగా జూన్ 21 నుంచి అసెంబ్లీ మీటింగ్స్ జరపాలని నిర్ణయం తీసుకున్నారు. జూన్ 21, 22 తేదీల్లో రెండురోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఈ రెండు రోజుల సమావేశాల్లో ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. అలాగే అసెంబ్లీ స్పీకర్‌ను ఎన్నుకుంటారు. సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించేందుకు తొలుత ప్రొటెం స్పీకర్‌కు ఎంపిక చేయాల్సి ఉంటుంది. శాసనసభకు ఎక్కువసార్లు ఎన్నికైన, సుధీర్ఘ అనుభవం ఉన్న నేతను ప్రొటెం స్పీకర్‌గా ఎంపిక చేస్తారు. ఈ నేపథ్యంలో ప్రొటెం స్పీకర్‌గా టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి వ్యవహరించే అవకాశం ఉంది.

## జగన్ కడప జిల్లా పర్యటన రద్దు



అమరావతి... ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తొలిసారి తన సొంత నియోజకవర్గంలో పర్యటిస్తున్నట్లు ప్రకటన విడుదలైంది. తాజాగా జగన్మోహన్ రెడ్డి కడప జిల్లా పర్యటన రద్దైంది. ఈనెల 21, 22 నుంచి అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పర్యటన రద్దు చేసుకున్నన్నారు. మాజీ సీఎం జగన్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానున్నారు.

## కళాకారుడికి ఘన సత్కారం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: చిందు యక్షగానం కళాకారుడు పద్మశ్రీ గ్రహీత గడ్డం సమ్మయ్యని శాలువాతో సన్మానించిన ముమ్మా రెడ్డి ప్రేమ కుమార్ మంగళవారం కూకట్‌పల్లి నియోజక వర్గ జనసేన కంటేస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి రెడ్డి ప్రేమ కుమార్ తన నివాసంలో చిందు యక్షగానం కళాకారుడు పద్మశ్రీ గ్రహీత గడ్డం సమ్మయ మర్యాద పూర్వకముగా కలవడం జరిగింది. 19000 ప్రదర్శనలలో గొప్ప కళారూపాన్ని ప్రదర్శించాగరు గడ్డం సమ్మయ గారు. ఈయన చేసిన సేవకు భారత ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించింది ప్రేమ కుమార్ గడ్డం సమ్మయ్యని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా కో కన్వీనర్ యంజాల పద్మయ్య గారు పాల్గొన్నారు.

## అమరావతి, పోలవరం నిర్మాణం పూర్తి చేయడమే మా లక్ష్యం



అమరావతి... ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయడం.. ఈ రెండూ తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని టీడీపీ ఏపీ చీఫ్ పల్లా శ్రీనివాసరావు యాదవ్ పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం విశాఖపట్నంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అమరావతి పనులు తిరిగి ప్రారంభించామని, శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రానికి రాజధానిగా అమరావతి కాబోతోందని గర్వంగా చెబుతున్నామని అన్నారు. ఆర్థిక రాజధానిగా విశాఖను తీర్చిదిద్దుతామని వివరించారు. దేశంలోనే నెంబర్ వన్ ఆర్థిక రాజధానిగా విశాఖను మారుస్తామన్నారు. గత ప్రభుత్వం విశాఖపట్నమే ఏపీ రాజధాని అని చెప్పి సిటీని గంజాయి రాజధానిగా మార్చేసిందని పల్లా శ్రీనివాసరావు యాదవ్ ఆరోపించారు. సిటీలో గంజాయి నిర్మూలనకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. విశాఖకు పునర్వైభవం కల్పించే బాధ్యత తమదేనని చెప్పారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్ల ఏర్పాటును ప్రజలు హర్షిస్తున్నారని పల్లా శ్రీనివాసరావు యాదవ్ వివరించారు.

## పాస్ పుస్తకాలు, ధ్రువీకరణ పత్రాలపై ఫొటోలు, రాజకీయ రంగులు ఉండొద్దు

అమరావతి: గ్రామ, వార్డు సచివాలయాలు, మీ సేవా కేంద్రాల్లో ధ్రువీకరణ పత్రాల జారీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలకు సంబంధించిన లోగోలు, సర్టిఫికెట్లు జారీ చేసే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించింది. పాస్ పుస్తకాలు, ధ్రువీకరణ పత్రాల్లో ఎలాంటి ఫొటోలు, రంగులు, రాజకీయ పార్టీ జెండాలు ఉండేందుకు వీల్లేదని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## ఇక జగన్ జైలుకే



విజయవాడ: ప్రజల సొమ్ము దోచేసిన జగన్ రూ.500 కోట్లతో రుషికొండపై ప్యాలెస్ కట్టించుకున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివ నాథ్ (చిన్ని) ఆరోపించారు. విజయవాడలోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజాధనం దోచుకున్నవాళ్లను ఎవరినీ వదిలిపెట్టేది లేదు. తిన్న సొమ్మంతా కక్కించేలా చట్టాన్ని తయారు చేయాలి. ప్రజాధనం దోచుకున్న వారి చిట్టా బయటపడటం ఖాయం. జైలు జీవితం కోసం జగన్ ఎదురుచూడటమే తరువాయి. జగన్ వల్ల ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు ఇబ్బంది పడ్డారు అని అన్నారు. ఈవీఎంలపై గతంలో తానేం మాట్లాడారో ఓసారి జగన్ వినాలి. ఇప్పటికైనా కళ్లు తెరిచి వాస్తవాల్లో బతికితే జగన్‌కు ఆ 11 మందైనా మిగులుతారు. లేదంటే ఆ పార్టీ 3 నెలల్లో మూతపడుతుంది అని చిన్ని హెచ్చరించారు.

ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల ఆఫ్రికన్, మెడిటెరేనియన్, మిడిల్ ఈస్ట్, సౌత్ ఆఫ్రికన్, భారత్ లాంటి ఏసియన్ దేశాల అమాయక ప్రజలు, ముఖ్యంగా గిరిజనలు సికిల్ సెల్ వ్యాధితో సతమతమవుతున్నారు. ప్రధాన ప్రజారోగ్య సమస్య పట్ల సరైన అవగాహన, చికిత్స, పరిశోధనలు, వ్యాధిగ్రస్తులకు బాసటగా నిలవడం లాంటివి కల్పించి వ్యాధికి అడ్డుకట్ట వేయవచ్చనే అభిప్రాయాలను వైద్య నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. జన్యుపరమైన ఎర్ర రక్త కణాల రుగ్మతను 'సికిల్ సెల్ వ్యాధి లేదా కొడవలి కణ రక్తహీనత లేదా సికిల్ సెల్ ఎనీమియా' అని పిలుస్తారు. శరీర కణజాలానికి ప్రాణవాయువును అందించే గుండ్రని ఆకారం కలిగిన ఎర్ర రక్త కణాలు జన్యు సంబంధ కారణంగా అసాధారణ కొడవలి లేదా సికిల్ ఆకారంలోకి మారడంతో రక్తనాళాలు మూసుకొని పోయి ప్రమాదకర

## సమస్యగా మారుతున్న సికిల్ సెల్ రక్తహీనత

ఆరోగ్య సమస్యలు బయట పడడం చూస్తున్నాం. సికిల్ సెల్ ఉన్న వారిలో ఒక జన్యువు కొడవలి లేదా చంద్రవంక ఆకారంలో, మరొకటి సాధారణ ఆకారంలో ఉన్నట్లయితే వారిని సికిల్ సెల్ క్యారియర్లు అంటారు. వీరికి ఎలాంటి అనారోగ్యాలు కలగవు. కాని ఇలాంటి లక్షణాలు కలిగిన ఇద్దరికీ వివాహం అయినపుడు జన్మించే సంతానంలో రెండు జన్యువులా కొడవలి ఆకారంలోకి మారడంతో ప్రమాదకర అనారోగ్య సమస్యలు ప్రారంభమవుతాయి. పుట్టిన పిల్లలకు 5-6 నెలల వరకు ఈ వ్యాధి లక్షణాలు కనిపించవు. వయస్సు పెరిగి కొద్దీ వ్యాధి లక్షణాలు బయట పడతాయి. సాధారణ రక్తనాళాల జీవితకాలం 120 రోజుల వరకు ఉంటే సికిల్ రక్త కణాల జీవితకాలం 20 నుంచి 25 రోజులు మాత్రమే ఉంటుంది. సికిల్ ఆకార రక్తకణాలు నశించినంత వేగంగా కొత్త ఎర్ర కణాలు ఉత్పత్తి కాకపోవడంతో వీరికి తీవ్రమైన రక్తహీనత కలిగి కుటుంబాలు చితికి పోవడం గమనిస్తున్నాం. సికిల్ సెల్ క్యారియర్స్ మధ్య వివాహాలు జరుగకుండా జాగ్రత్త పడడం దీనికి సరైన మార్గమని అవగాహన కలిపించడం కనీస అవసరంగా మారింది. సికిల్ సెల్స్ కొడవలి ఆకారంలో ఉండడంతో రక్తనాళాల్లో సరిగ్గా ప్రవహించకపోవడం, తగు చికిత్స లేదా మందులు లేకపోవడం వల్ల శరీర కణజాలాలకు ప్రాణవాయువు సరఫరా తగ్గిపోతూ 15 ఏండ్ల లోపు చనిపోవడం జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా సికిల్ సెల్ వ్యాధి తీవ్రతను గుర్తించిన ఐరాస సర్వసభ్య సమావేశం 2008లో తీసుకున్న నిర్ణయం ప్రకారం 2009 నుంచి ప్రతి ఏట 19 జూన్న "ప్రపంచ సికిల్ సెల్ అవగాహన దినం (వరల్డ్ సికిల్ సెల్ అవేర్నెస్ డే)" పాటిస్తూ సామాన్య ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా మారింది. ప్రతి ఏట మిలియన్ల ప్రజలు ఈ వ్యాధి బారిన పడడమే కాకుండా లక్షల మంది అకాల మరణాలు పొందడం అనాదిగా జరుగుతోంది. ప్రపంచ సికిల్ సెల్ అవగాహన దినం-2024 థీమ్గా 'పురోగతి ఆశిస్తూ, ప్రపంచవ్యాప్తంగా సికిల్ సెల్ వ్యాధిగ్రస్థుల చికిత్స, సురక్ష' అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పిస్తున్నారు. సికిల్ సెల్ వ్యాధి లక్షణాల్లో కాళ్ళు/చేతులు/వేళ్ళు/ప్లీహం వాపుతో వర్కర్లు తిరగడం, దీర్ఘకాలం కామెర్లు, బాక్టీరియా ఇన్ఫెక్షన్లు, మైకం, స్ట్రోక్, కీళ్ల నొప్పులు, లెగ్ అల్సర్స్, పల్మనరీ హైపర్టెన్షన్, పిత్తాశయ రాళ్ళు, రక్తహీనతతో శరీరం పాలిపోవడం లాంటి ప్రధానమైనవిగా గుర్తించబడినవి. ఈ వ్యాధి నిర్ధారణకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే (పది రూపాయల ఖర్చు మాత్రమే) ఏర్పాట్లు ఉన్నాయి. సికిల్ సెల్ రోగానికి సరైన చికిత్సల లేనందున క్యారియర్లను గుర్తించి వారి మధ్య పెళ్లిళ్లు జరుగకుండా చూడడం, అందుబాటులో ఉన్న మందులతో జీవితకాలాన్ని పెంచడం ఉత్తమ మార్గాలని తెలుస్తున్నది. ఇది ప్రమాదకర అనువంశిక వ్యాధి అయినందున నివారణోపాయాలే ప్రధానమని గమనించాలి. ఒకవేళ క్యారియర్ల మధ్య వివాహాలు జరిగితే వారి సంతానానికి తప్పనిసరిగా వారసత్వంగా వ్యాధిగా సికిల్ సెల్ రక్తహీనత వస్తుంది. కాలేయం, గుండె, మూత్రపిండాలు, పిత్తాశయం, కళ్ళు, ఎముకలు, కీళ్ళు మొదలగు ప్రధాన అవయవాలు కూడా ఈ వ్యాధితో దెబ్బతింటాయి. భారత్లో సికిల్ సెల్ వ్యాధి దాదాపు 20 మిలియన్ల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నది. ఈశాన్య రాష్ట్రాల్లో 18 శాతం వరకు, పశ్చిమ భారతంలో 33 శాతం వరకు, కేంద్ర భారతంలో 44 శాతం వరకు, దక్షిణ భారతంలో 40 శాతం వరకు సికిల్ సెల్ వ్యాధి విస్తరించా ఉంది. ఈ వ్యాధి నివారణకు ప్రత్యేక ప్రాజెక్టులు, పరిశోధనాలయాలు కూడా చేపట్టారు. సికిల్ సెల్ కట్టడికి ప్రజలకు స్క్రీనింగ్పరీక్షలు నిర్వహించడం, క్యారియర్ల మధ్య పెళ్లిళ్లు జరుగకుండా అవగాహన కల్పించడం, వ్యాధితో బాధపడుతున్న రోగులకు సరైన వైద్య సదుపాయాలు కల్పించడం నిరంతరం జరగాలి. టీకాలు వేయించడం, యాంటీబయాటిక్స్, అధిక ద్రవం తీసుకోవడం, నొప్పి మందులు వాడడం, ఎముకల మజ్జ కణాల మార్పిడి, రక్త మార్పిడి లాంటి ఉపశమన చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన 10 లక్షల గిరిజన జనాభాలో కనీసం 10 శాతం మందికి ఈ వ్యాధి లక్షణాలు ఉన్నట్లు, ప్రాణాలు కోల్పోతున్న అభాగ్యుల సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్లు తేలింది. వ్యాధి ప్రబలిన ప్రదేశాల జనాభా అందరికీ రక్త/మూత్ర పరీక్షలు నిర్వహించడం, ఛాతీ ఎక్స్-రే తీయడం, నొప్పి తగ్గించే పేయిన్ కిల్లర్స్ వాడడం, ఎముకల మజ్జ/రక్త మార్పిడి చేయడం, సికిల్ సెల్ క్యారియర్ల మధ్య వివాహాలు జరుగకుండా నిరోధించడం, వ్యాధి పూర్వాపరాల పట్ల అవగాహన కల్పించడం, చికిత్సల కేంద్రాలను అందుబాటులో ఉంచడం, పరిశోధనలు కొనసాగించడం లాంటి చర్యలను తీసుకుంటూ సికిల్ సెల్ వ్యాధి లేని ప్రపంచాన్ని నిర్మిద్దాం, కొడవలి కణ రుగ్మత బారిన పడిన అమాయక, నిరుపేద గిరిజనులకు బాసటగా నిలుద్దాం.

# పూలమ్మిన చోటనే... జగన్ పరిస్థితి ఏంటి?

- ముంచుకొస్తున్న శాసనసభా సమావేశాలు
- ఇంతకీ సభ్యుడుగా ప్రమాణ స్వీకారం చేస్తారా?
- లేక సమావేశాలకు డుమ్మా కొడతారా?
- జగన్ రాక పోతే సభలో వైసిపి సభ్యులపై కంట్రోల్ ఎవరిది?
- అనేక ప్రశ్నలకు సమాధానాలు దొరికేది ఎన్నటికి?

బత్తుల వెంకట రమణ
91 94407 40015



రాజకీయాలు ఎలాగైనా మారొచ్చు. ఊహించిందంతా జరగాలని లేదు. గతమైనా.. వర్తమానమైనా.. నాయకులకుపరీక్షే! అప్పుడు పూలమ్మాం.. కాబట్టి ఎప్పటికీపూలే అమ్ముతాం.. అనే పరిస్థితిరాజకీయాల్లో ఉండదు. తిరుగులేనినియోజకవర్గంలోనేరాహుల్గాంధీ గత ఏడాదిఓడిపోయారు. గుడ్డిలో మెల్లగా.. ముందుగా ఊహించుకునివయనాడ్కుమారిపోయాడు కాబట్టి కనీసం పార్లమెంటులోఅడుగులు వేసే పరిస్థితి వచ్చింది. ఇది ఎందుకు చెప్పాల్సివచ్చిందంటే.. రాజకీయాల్లో అలాంటిపరిస్థితి ఉంటుందని చెప్పడానికే. ఇటీవలజరిగిన తెలంగాణ ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూసిరెండుసార్లు సీఎం కేసీఆర్ అసెంబ్లీసమావేశాలకు దూరంగా ఉన్నారు. తెలంగాణలో ఇప్పటి వరకు ఒక్క అసెంబ్లీసమావేశానికి కూడా హాజరుకాలేదు. తనబద్ధ ప్రత్యర్థి రేవంత్ రెడ్డి సీఎం కావడాన్ని చూసికేసీఆర్ తట్టుకోలేక సభకు దూరంగా ఉంటున్నారనిరాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఆంధ్రప్రదేశ్లోనూ ఇదే పరిస్థితినెలకొంది. పదవీ విరమణ చేసినముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డినిఈ ఏడాది ఎన్నికలలో అధికారం నుండి తొలగించారు. ఏపీలోఈ ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ కూటమి భారీ ఘన విజయంసాధించింది. ఈ ఎన్నికల్లో వైసీపీఘోర పరాజయం చవిచూసింది. ఈ క్రమంలో రాష్ట్రంలోనూతన ప్రభుత్వం ఏర్పడింది. ఈ నేపథ్యంలో 24వతేదీన అసెంబ్లీసమావేశాలు ప్రారంభం కానున్నాయి. ప్రొటెం స్పీకర్ ఎమ్మెల్యేలతో తొలిరోజు ప్రమాణ స్వీకారం చేయిస్తారు. గత ఎన్నికల్లో 151 సీట్లతోచరిత్ర సృష్టించిన వైసీపీ ఈ సారి 11 సీట్లకుమాత్రమే పరిమితమై ప్రతిపక్ష హెూదాను కూడా కోల్పోయింది. సీఎంహెూదా, 151 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీకివెళ్లే జగన్ ఇప్పుడు 11 మందిఎమ్మెల్యేలతో, ప్రతిపక్ష నేత హెూదా కూడాలేకుండా అసెంబ్లీకి వెళ్లాల్సి వస్తోంది. ఇదే సభలో జగన్చంద్రబాబు దయతో ప్రతిపక్ష నేతగాకూర్చుంటున్నారన్నారు. కట్ చేస్తే జగన్స్వయంగా అసెంబ్లీకి వెళ్లాల్సింది కేవలం ఎమ్మెల్యేగానే తప్ప ప్రతిపక్ష నేతగాకాదు. ఈనేపథ్యంలో వైఎస్ జగన్ అసెంబ్లీకి వెళ్తారా?లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. ఒకవేళ వైఎస్ జగన్ రాని పక్షంలోసమావేశాల అనంతరం స్పీకర్ ఛాంబర్లో ఆయన ప్రమాణస్వీకారం చేస్తారు. ప్రస్తుతం ఈ న్యూస్ రాష్ట్రరాజకీయాల్లో సంచలనంగా మారింది. అసెంబ్లీలో సీట్లు కూడా చివరి వరుసలో కేటాయించే అవకాశం ఉంది. సీట్లు ఎక్కడ ఉండాలనేది స్పీకర్ ఇష్టం. అయితే గత అసెంబ్లీలో టీడీపీఎమ్మెల్యేలు, చంద్రబాబుకు చూపించిన అవమానాలు అన్నీ గుర్తుపెట్టుకుంటామని టీడీపీ చెబుతోంది. అంటే.. వైఎస్ఆర్సీపీ సభ్యులకు గడ్డుపరిస్థితి ఏర్పడుతుందని చెప్పాల్సిన పని లేదు. అసెంబ్లీలోతన కుటుంబాన్ని అవమానించినందుకే చంద్రబాబు సవాల్ చేసి బయటకు వచ్చారు. తర్వాత ప్రెస్ మీట్లో కన్నీరుపెట్టుకున్నారు. తమ అధినేతను, వారికుటుంబాన్ని అంత తీవ్రంగా వేధించినవారిని టీడీపీ సభ్యులు ఊరుకోరు. చాన్స్ వస్తే అంత కంటే ఎక్కువగా చేస్తారు. అదే వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఇబ్బందికరంగా ఉంటుందన్న అభిప్రాయం ఉంది. కుప్పం మున్సిపాలిటీలో వైసీపీ గెలిచినప్పుడు జగన్మోహన్ రెడ్డి.. చంద్రబాబు మొహం చూపిస్తారా అంటూసెటైర్లు వేశారు. ఇప్పుడు ప్రతిపక్ష హెూదా కూడా లేకుండాజగన్ సభకు వస్తే.. మిగతాటీడీపీ నేతలంతా అలాంటి మాటలే మాట్లాడే అవకాశం ఉంది. ఇక జగన్మోహన్ రెడ్డి రాజకీయంగా ఆగర్భ శత్రువుగా భావించే రఘురామకృష్ణరాజు ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయన కూడా సభకువస్తారు. ఆయనకు స్పీకర్ పదవి ఇస్తారా లేదాఅన్నదానిపై స్పష్టత లేదు. స్పీకర్ పదవి ఇస్తే జగన్ఆయనను ఫేస్ చేయడం మరింతఇబ్బందికరం. స్పీకర్ సార్ అంటూ ప్రసంగిచాల్సిఉంటుంది. సీఎం జగన్ మనస్థత్వానికిఅది సాధ్యం కాదు. ఈ క్రమంలోనే వైసిపి తమశాసనసభాపక్ష నేతను కూడా ఎంపిక చేసుకోకపోవడంతో.. ఎమ్మెల్యేలుఅందరూ అసెంబ్లీని బాయ్ కాట్ చేస్తారన్నఅనుమానాలు కూడా వస్తున్నాయి. అధికార పక్షం నుంచిఎదురయ్యే సూటి పోటిమాటలు భరించాల్సివస్తే.. జగన్ఏం చేస్తారు? దీనికి రెండే సమాధానాలు వస్తున్నాయి. ఒకటి.. మౌనంగాఉండడం.. లేదా రెండు..అసలు అసెంబ్లీకి హాజరు కాకుండా ఉండడం. ఒక వేళఎమ్మెల్యేగా ఉన్నా పదకొండు మంది ఎమ్మెల్యేలతో కలిసిసభలో కూర్చుంటేఆయన చేసే వెటకారాల్ని భరించడంకష్టం. అందుకే ఇప్పటి వరకూ జగన్అసెంబ్లీకి ఖచ్చితంగా వెళ్తారన్నప్రకటన రాలేదు. అలాగని వెళ్లరనికూడా చెప్పడం లేదు. అలాగేఈ నెలాఖరుతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కాలపరిమితి ముస్తున్నందున.. పూర్తి స్థాయి బడ్జెట్ని అసెంబ్లీలో ఆమోదించాల్సిఉంది. అందుకోసమే వీలైనంత త్వరగా అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. గతంలోజగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీని బహిష్కరించిన చరిత్ర ఉంది. 2019లో ఎన్నికకు ప్రిపరేషన్అయ్యేందుకు పాదయాత్ర చేశారు. ఆ పాదయాత్ర ప్రారంభించేముందు ఆయన అసెంబ్లీని బాయ్కాట్ చేశారు. తాను మాత్రమే కాదు..తమ పార్టీ ఎమ్మెల్యేలు ఎవరూ అసెంబ్లీకి వెళ్లాల్సినఅవసరం లేదని తేల్చారు. తమ పార్టీ ఎమ్మెల్యేలనులాక్కున్నందుకు నిరసన అని చెప్పారు. ఈసారి కూడా అలాంటి నిర్ణయంతీసుకోవచ్చని.. అంటున్నారు. అయితే ప్రమాణ స్వీకారానికి అయినా వెళ్తారా లేదా అన్నది సస్పెన్సా మారింది.. 2017లోకూడా ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడే..మూడేళ్లపాటు ఆయనసభను బహిష్కరించి.. సంకల్ప యాత్రచేశారు. ఈ నేపథ్యంలోఇప్పుడు కూడా కొంతసమయం విరామం తీసుకున్న తర్వాత జగన్ ప్రజాక్షేత్రంలోకి వెళ్తారని సంబంధితవర్గాలు చెబుతున్నాయి. అలాగే అసెంబ్లీ 11 మంది ఎమ్మెల్యేలతో అధికారపక్షాన్ని ఎదుర్కోవడం సాధ్యం కాదని.. అందువల్ల శాసనమండలిలో తమ బలం ఎక్కువగాఉన్నందున అక్కడే అధికార పక్షంపై పోరాడాలని జగన్ భావిస్తున్నారు. ఈ మేరకు ఇటీవల జగన్ వైసీపీఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు. శాసనమండలిలో వైసీపీకి 30కి పైగా ఎమ్మెల్సీలుఉన్నారు. ఇకపై వారే ప్రతిపక్షపాత్ర పోషించాలని జగన్ సూచించారు. శాసనమండలిలోఅధికార పక్షం నోరు ఎత్తనీయకుండా గట్టిగాపోరాడాలని వారికి దిశానిర్దేశం చేశారు. ఈ పరిణామాలను చూస్తుంటేజగన్ అసెంబ్లీలో అడుగుపెట్టే అవకాశాలు మాత్రం కనిపించడం లేదు. మరేం జరగనుందో చూడాలి.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలు

- గత ప్రభుత్వం చేసిన తప్పులు చేయకూడదని మేధావులు సూచన
- రైతుబంధు పేరుతో చేతులు దులుపుకున్న గత ప్రభుత్వం
- కౌలు రైతులకు మేలు చేయాల్సిన అవసరం ఉంది
- రైతుల ఆత్మహత్యలు నివారించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే
- వ్యవసాయ విధానం మార్పుతోనే రైతులకు మేలు
- ఇచ్చిన హామీలు అమలు చేయాలని రైతుల డిమాండ్

విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో
9391618181



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత వ్యవసాయ రంగంలో సమూల మార్పులు జరిగి సమగ్ర వ్యవసాయ విధానం ఏర్పడుతుందని తెలంగాణ ప్రాంత రైతులు భావించారు. కానీ తూతూ మంత్రంగా వ్యవసాయ విధానంలో ఎలాంటి మార్పులు చేయకుండానే రైతుబంధు పేరుతో వ్యవసాయ విధానానికి సరికొత్త భాష్యం చెప్పింది గత ప్రభుత్వం. పదేళ్ళ నిరంకుశ పాలన తరువాత, ఎన్నో ఆశలతో కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలకు మూడు నెలల లోనే ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ప్రభుత్వం ప్రకటించిన గ్యారంటీలు పూర్తి స్థాయిలో అందుబాటు లోకి రాలేదు. కొన్ని హామీల అమలే ప్రారంభం కాలేదు. గత పదేళ్ళ అరాచక పాలనతో పోల్చినప్పుడు, రేవంత్ ప్రభుత్వం తొలి 100 రోజుల్లో అమలు చేసిన కొన్ని హామీలయినా తప్పకుండా, పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు చేసేవే. ఏది ఆగినా వ్యవసాయం ఆగదని భారత తొలి ప్రధాని నెహ్రూ వ్యాఖ్యానించారు. అందువల్ల, గత ఐదు నెలల అనుభవాలతో రేవంత్ ప్రభుత్వం, మరో వారం రోజుల్లో ప్రారంభం కానున్న ఖరీఫ్ సీజన్ను దృష్టిలో ఉంచుకుని, వేగంగా అడుగులు వేయాలి. ఖరీఫ్ సీజన్ ప్రణాళిక కోసం రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు, రైతు సహకార సంఘాలతో చర్చలు ప్రారంభించి, అభిప్రాయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. వర్షాకాలం సీజన్ ప్రారంభంలో వడగండ్ల వానల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించే విషయంలో ప్రభుత్వం సక్రమంగా వ్యవహరించినా, కరువు మండలాలను ప్రకటించడంలో, కరువు కారణంగా పంట దిగుబడులు బాగా తగ్గిపోయి నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో మాత్రం తగినంత చురుకుగా వ్యవహరించలేదు. ఫలితంగా గత నాలుగేళ్లుగా జరిగినట్లుగానే ఈ సీజన్లో కూడా రైతులు కరువు వల్ల నష్టపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా నష్టపోయిన రైతులను గుర్తించి ఆదుకోవాలి. ముఖ్యంగా కౌలు రైతుల గుర్తింపు, వ్యవసాయ కూలీల గుర్తింపు, రైతు భరోసా సహాయానికి గరిష్ట పరిమితి, ఖరీఫ్ పంటల ప్రణాళిక, ఋణ మాఫీ, పంటల బీమా పథకం, రైతు బీమా మార్గదర్శకాలలో మార్పులు లాంటి విషయాలపై ఈ చర్చలు జరిపి పటిష్ఠమైన నిర్ణయాలు తీసుకోవాలి అనుకుంటా. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా రేవంత్, 100 రోజుల్లో ఆరు గ్యారంటీల అమలు, డిసెంబర్ 9 న ఋణమాఫీ లాంటి హామీలు ఇవ్వడం తప్పకుండా తొందరపాటు ప్రకటనల క్రిందికే వస్తాయి. ఎన్నికల రాజకీయ అవసరాలు, ఒత్తిళ్లతో అటువంటి హామీలు ఇచ్చినా, ఒక కొత్త ప్రభుత్వానికి మూడు నెలలలోనే ఆరు గ్యారంటీలు అమలు చేయడం అసాధ్యమైన విషయం. పైగా 2023- 2024 ఆర్థిక సంవత్సరంలో మొదట్లోనే తగిన బడ్జెట్ కేటాయింపులు లేకుండా, ఆర్థిక సంవత్సరం చివరిలో కొత్త హామీలకు వేల కోట్ల నిధులు సమీకరించడం అసాధ్యమైన పని. పైగా కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ళలో రాష్ట్రాన్ని పూర్తిగా దివాళా తీయించి, 7 లక్షల కోట్ల అప్పుల ఊబిలో దించిన సమయంలో ఇటువంటి భారీ బడ్జెట్ అవసరమున్న గ్యారంటీలను అమలు చేయడం అత్యంత కష్టమైన పని. సరైన ప్రణాళిక లేకుండా, మార్గదర్శకాలు స్పష్టంగా రూపొందించుకోకుండా, కేవలం ప్రతిపక్షాల ఒత్తిడికి, విమర్శలకు లొంగి చేసే హడావుడి నిర్ణయాలు, హామీల అమలు ప్రణాళికలు నిజమైన లబ్ధిదారులుగా ఉండాల్సిన అర్హులైన ప్రజలకు అన్యాయమే చేస్తాయి. పాత ప్రభుత్వ అడుగు జాడల లోనే హామీలు అమలు చేస్తే, నిధుల దుర్వినియోగమే జరుగుతుంది. అర్హులైన ప్రజల నుండీ అసంతృప్తి, పెదవి విరుపులే తప్ప నిజంగా ప్రభుత్వం కొత్తగా సాధించేదేమీ ఉండదని చెప్పక తప్పదు. కొత్త ప్రభుత్వానికి ఏడు నెలల పాలన ఎక్కువ సమయం కాదు కానీ, అవకాశం కోసం పొంచి ఉన్న ప్రతిపక్ష పార్టీలు మాత్రం 100 రోజుల్లో హామీల అమలు మాటను సాకుగా తీసుకుని, కొత్త ప్రభుత్వం పై విమర్శలు ఎక్కుపెట్టాయి. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో ఏ ప్రభుత్వమయినా పెద్దగా చేసేది ఏమీ ఉండదన్న విషయం రాజకీయ పార్టీలకు తెలిసిన విషయమే. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటివరకూ 100కు పైగా ఆత్మహత్యలు జరిగాయి. పాత ప్రభుత్వ పెద్దల లాగా , కొత్త ప్రభుత్వంలోని మంత్రులు కూడా అసలు రైతు ఆత్మహత్యలు లేవని బుకాయించకుండా, 2014 నుండీ జరిగిన అన్ని రైతు ఆత్మహత్యలపై రేవంత్ ప్రభుత్వం లోతైన విచారణ చేయించాలి. గుర్తించిన బాధితులకు పరిహారం చెల్లించాలి. తద్వారా గత కెసిఆర్ ప్రభుత్వం ఇంతకాలం ఆయా కుటుంబాలకు చేసిన అన్యాయాన్ని ప్రజల ముందు ఉంచాల్సిన అవసరం ఉంది. ఎన్నికల కోడ్ అమలులో ఉండగానే, వ్యవసాయ రంగంలో రబీ సీజన్ సమస్యలు ముందుకు వచ్చాయి. రాష్ట్రంలో అనేక మండలాలలో కరువు తాండవించింది. వర్షాభావ పరిస్థితులతో భూగర్భ జలాలు అడుగంటిపోవడం, బోర్లు ఫెయిల్ అయి, పంటలు ఎండిపోవడం, రైతులు నష్టపోవడం ఇలాంటి సంఘటనలు విధితమే. రాష్ట్ర వ్యవసాయ రంగంలో ఇవన్నీ అత్యంత ముఖ్యమైన అంశాలు. భిన్న అభిప్రాయాలకు, వాదోపవాదాలకు అవకాశం ఉన్న విషయాలు. కాబట్టి తగిన సమయం పెట్టి వాటిని చర్చించకపోతే, చివరి నిమిషంలో ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలు తీసుకోవచ్చు. లేదా అర్హులైన వారికి అన్యాయం జరగవచ్చు. కౌలు రైతుల గుర్తింపు, రైతుల ఋణమాఫీ విషయాలలో, ప్రభుత్వం , ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల పెద్దలలో కొందరు నిజమైన రైతులకు / అర్హులకు న్యాయం జరగకుండా అడ్డుపుల్లలు వేయవచ్చు. అప్పుడు పథకాల అమలుకు కాలయాపన అవుతుందనే పేరుతో, అనర్హులకు నిధుల పందేరం చేస్తే, అర్హులకు గత పదేళ్ళ అన్యాయమే కొనసాగవచ్చు. ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ నిబద్ధతను సవాల్ చేసే అంశాలు గా నూతన ముఖ్యమంత్రి గుర్తించి వ్యవహరించాల్సిన అవసరం ఉంది. వివిధ వర్గాలతో జరిపిన చర్చలలో వచ్చిన అభిప్రాయాలను పరిగణనలో పెట్టుకుని ఎన్నికల కోడ్ రద్దు అయిన వెంటనే ప్రభుత్వం తగిన నిర్ణయాలు చేయాలి. తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా తగిన మార్గదర్శకాలను, జీవోలను జారీ చేయాలి. వాటి అమలుకు పూనుకోవాలి. వాస్తవ సాగుదారులను, సాగు భూములను సరిగా గుర్తించకుండా రానున్న ఖరీఫ్ సీజన్లో ఆదరా బాదరాగా రైతు భరోసా పంపిణీ చేయడం ప్రభుత్వాలకు పరాపాటీగా మారింది. ముఖ్యంగా రాష్ట్ర వ్యవసాయ రంగ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా వ్యవసాయ / రైతు కమిషన్ ఏర్పాటు ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి. కమిషన్ సభ్యుల ఎంపికతో పాటు, కమిషన్ విధి విధానాలు కూడా రూపొందించాలి. ఈ విషయంలో ఇతర రాష్ట్రాల అనుభవాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలని రైతు సంఘం మేధావులు సూచిస్తున్నారు. రాష్ట్ర అవసరాలకు అనుగుణమైన సమగ్ర వ్యవసాయ విధానం రూపకల్పన, శాస్త్రీయ పంటల ప్రణాళిక తయారీ, పర్యావరణ హితమైన సేంద్రియ వ్యవసాయ విధానం తయారీ, రైతుల, వ్యవసాయ కూలీల, వ్యవసాయ అనుబంధ రంగాల కుటుంబాల జీవనోపాధి రక్షణ, ఆదాయాల పెంపు, రైతు సహకార సంఘాల బలోపేతం, వ్యవసాయ కుటుంబాలకు సాంఘిక భద్రత ఈ కమిషన్ విధి విధానాలలో భాగంగా ఉండాలి. కమిషన్ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు , నిధుల కేటాయింపుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. గత పదేళ్ళ కెసిఆర్ 10 సంవత్సరాల పాలనలో వ్యవసాయ రంగానికి చెందిన ప్రతి గణాంకమూ అనుమానాస్పదమే. రాష్ట్రంలో వాస్తవ సాగు భూమి ఎంత, ఎంత భూమి వ్యవసాయేతర అవసరాలకు ముఖ్యంగా రియల్ ఎస్టేట్కు మళ్ళించబడింది, ఎంత భూమి పడావు ఉంది అనేది పక్కాగా లెక్కలేదు. ఒకవైపు సాగు భూమి పెద్ద ఎత్తున ఇతర అవసరాలకు మళ్లించబడుతుంటే, మరో వైపు, రాష్ట్రంలో రైతు బంధు లెక్కల ప్రకారం రైతుల సంఖ్య 69 లక్షల మందికి , సాగు భూమి ఒక కోటీ 52 లక్షల ఎకరాలకు పెరిగిపోయింది. సాగు చేయని భూమిలకు, సాగు చేయని రైతులకు రైతు బంధు సహాయం పేరుతో వేల కోట్ల నిధులు దుర్వినియోగం కూడా అవుతున్నాయి. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా రేవంత్ ప్రభుత్వం ఈ విషయంలో నిజాయితీగా వ్యవహరించాలి. వ్యవసాయ గణాంకాలు పక్కగా ఉండేటట్లు లెక్క తేల్చాలి. గత ఎనిమిదేళ్లుగా ఒక సర్వే నంబర్లో ఎవరు సాగు చేసినా, భూమి యాజమానుల పేరే ఈ క్రాప్ బుకింగ్లో రాయాలని వ్యవసాయ శాఖ సిబ్బందికి కెసిఆర్ ప్రభుత్వం తప్పుడు ఆదేశాలు ఇచ్చింది. ఫలితంగా తప్పుడు సమాచారమే సేకరించింది. ఈ ఖరీఫ్ నుండైనా రేవంత్ ప్రభుత్వం వాస్తవ సాగుదారుల వివరాలు సేకరించాల్సిన అవసరం ఉంది. ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా రైతు బీమా పథకాన్ని కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు కూడా 2023 డిసెంబర్ 1 నుండీ వర్తింప చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదేశాలు ఇవ్వాలి. అప్పటి నుండీ మరణించిన కౌలు రైతుల , వ్యవసాయ కూలీల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం బాధితుల డెత్ సర్టిఫికెట్ ఆధారంగా ఐదు లక్షల రూపాయల పరిహారం చెల్లించాలి. 2024 ఆగస్ట్ 15 నుండీ ఈ పథకానికి కొత్త మార్గదర్శకాలు అమలు చేయాల్సిన అవసరం ఉంది. అప్పుడే రాష్ట్రంలో లక్షలాది మంది కౌలు, మహిళా, పోడు రైతులకు న్యాయం జరుగుతుంది. వారికి ప్రభుత్వ సహకారం అందుతుంది. ఖరీఫ్ సీజన్లో ఏ సర్వే నంబర్ లో ఏ పంట వేస్తున్నారు అన్నది కూడా ఇప్పటి వరకూ సరైన నివేదికలు లేవు. పంట రుణం కోసం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ను బట్టి సాగు చేసిన పంటను రైతులు మార్చి రాయించుకోవడం జరుగుతున్నది. వాస్తవ సాగు విస్తీర్ణం, సాగు చేసిన పంట, సాగు చేసిన రైతు సమాచారం పక్కాగా వస్తేనే, మార్కెటింగ్ సమయంలో ప్రభుత్వానికి ఇబ్బంది లేకుండా ఉంటుందని మేధావుల అభిప్రాయం. సమగ్ర వ్యవసాయ విధానంలో కొత్త పద్ధతుల ద్వారా రైతులను ప్రోత్సహిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగితే అంతకంటే మేలు మరేదీ ఉండదని చెప్పాలి.

# విశ్వ జనీనం గాంధీ నిజం

ఫిజిక్స్ అరుణ్ కుమార్
9394749536

మహాత్ముని నుంచి స్ఫూర్తి పొందిన వారేందరోసత్యం, అహింస పునాదులపై విశ్వమానవతా ప్రేమ శిఖరంగాంధీజీకి నోబెల్ బహుమతి ఇవ్వనందుకు నోబెల్ కమిటీ విచారం అంటరాని తనంపై అలుపెరుగని పోరాట యోధుడు

ఎన్నో తరాలకు ఆయనే స్ఫూర్తి దాయకుడు. ఈ శతాబ్దపు వివిధ రంగాల్లో ప్రపంచ ప్రముఖులుగా వున్న ఆల్బర్ట్ ఐన్ స్టీన్,ఆంగ్ సాన్ సూకీ, రవీంద్రనాథ్ ఠాగూర్, సివిరామన్, బెర్నార్డ్ షా, మార్టిన్ లూథర్ కింగ్, దలైలామా, నెల్సన్ మండేలా,స్టీవ్ జాబ్స్,కైలాష్ సత్యార్థి,బరాక్ ఒబామా,చార్లీ చాప్లిన్ తదితరులు వంటి వారు సైతం గాంధీజీ నుంచి స్ఫూర్తి పొందిన వారే. ఈ శతాబ్దపు అత్యంత ప్రభావశీల వ్యక్తుల్లో ప్రముఖంగా వినిపిస్తూ కనిపించే వ్యక్తిత్వపు హిమగిరి శక్తి పేరు గాంధీజీ.కొన్ని సందర్భాల్లో జీసస్,గౌతమ బుద్ధుడు, శ్రీకృష్ణుడు వంటి వారి బోధనలను ఆచరించి చూపిన కారణజన్ముడు, యుగపురుషుడు గాంధీజీ అని ప్రముఖులు పోల్చుతుంటారు. సత్యం, అహింస పునాదులపై విశ్వమానవతా ప్రేమ శిఖరాన్ని తన సందేశంగా,మన దేశపు ముఖచిత్రంగా నిలిపిన వారు గాంధీజీ.ఆయన మార్గంలో నడిచి ఎంతోమంది నోబెల్ బహుమతులు గెలిచారు. కొన్ని కారణాల వల్ల గాంధీజీకి నోబెల్ బహుమతి ప్రకటించలేకపోయినందుకు నోబెల్ కమిటీ విచారం వ్యక్తంచేసింది. ఎన్నో ప్రపంచ స్థాయి ఉద్యమాలకు సత్యాగ్రహం, నిరాహారదీక్ష వంటి శాంతియుత మార్గాలే హైవేలుగా పనిచేశాయి. పనిచేస్తున్నాయి. ఫలితాలు వచ్చాయి. వ్యవసాయం, వ్యాపారం,విద్య,వైద్యం, సైన్స్, పర్యావరణం వంటి ఏరంగాల్లోనైనా ఆయన జీవిత పరిశోధనలే నేడు మనం అనుసరిస్తున్న పాఠ్యాంశాలు అయ్యాయి. ప్రేమతో,సామరస్యంతో ద్వేషంపై గెలవొచ్చని,సహనం మించిన సింహాసనం లేదని,యుద్ధం పేరుతో అధిపత్యం మాయలో మనుషుల్ని చంపడం దారుణమని మతోన్మాదం మంచిది కాదని ఏనాడో హెచ్చరించారు గాంధీజీ. ప్రపంచ ఆకలిని తీర్చే అన్నం పెట్టే రైతన్న మన దేశపు ఆత్మగా అభివర్ణించారు. కార్మికులు, సైనికుల త్యాగం గొప్పదన్నారు. అస్పృశ్యత,అం టరానితనం,అజ్ఞానం, పేదరికం, నిరుద్యోగం, అసమానతల వంటి మహమ్మారులను ఈదేశం నుంచి తరిమేయాలని చరిత్ర వెంట పాదయాత్రచేసి ప్రజల్లో చైతన్యం నింపారు. మూడవ ప్రపంచ యుద్ధ పోకడలు కనిపిస్తున్న ప్రస్తుత తరుణంలో యావత్ ప్రపంచానికి ఒకే ఒక దిక్సూచి గాంధీజీ. కన్నుకు కన్నే సమాధానం అయితే ఈ ప్రపంచం గుడ్డిదయిపోతుందంటూ మరో న్యూటన్ భౌతిక శాస్త్ర గురుత్వాకర్షణ నియమం లాగా ఓ బతుకు శాస్త్ర మా"నవ" ఉనికి నియమం ఏనాడో చెప్పారు.

గ్లోబల్ వార్మింగ్ తో పర్యావరణాన్ని నాశనం చేస్తున్న నేటి ఆధునిక మానవుని గురించి "ప్రకృతి మన అవసరాలను మాత్రమే తీరుస్తుంది మన కోరికలను కాదని " సూచించాడు. పట్టణీకరణ ముసుగులో మన గ్రామాలే ఈ దేశానికి పట్టుకొమ్మలు అన్న విషయాన్ని మరువకూడదన్నారు. ఆయుర్వేదం, ధ్యానం వంటి ఆరోగ్య విధానాలను తను ఆచరించి నేటి తరానికి ఆదర్శమయ్యారు.

గాంధీజీ ఆత్మ కథ "మై ఎక్సపేర్ మెంట్స్ విత్ ట్రూత్"(సత్యంతో నా ప్రయోగాలు) పుస్తకం ప్రఖ్యాత గ్రంథం బైబిల్ స్థాయి గుర్తింపు పొందింది. ఇలాంటి ఎన్నో సజీవ సాక్ష్యాలతో మనం రాసుకుంటూ పోయిన గాంధీజీ జీవన సంద్రంలో ఓ నీటిబొట్టుగా చెప్పగలం. ప్రపంచస్థాయిలో విశ్వమానవుడిగా అ'సాధారణ' వ్యక్తిగా విశేష ప్రాచుర్యం పొందిన గాంధీజీని నేడు మన భారతీయులలో కొంతమంది కులం,మతం కోణంలో చూస్తూ, చూపిస్తూ సంకుచితంగా ఆలోచించడం మనం ఆందోళన చెందాల్సిన విషయం. మన దేశ స్వాతంత్ర్య సంగ్రామానికి మాత్రమే ఆయనను పరిమితం చేస్తూ కొన్ని రాజకీయ పార్టీలు చేసే రాజకీయ నాటకీయపు పరిణామాలు ఇకనైనా ఆపాలి. అందరివాడుగా వున్న ఆయనను కొందరివాడుగా చేయడం మానుకో వాలి. అప్పుడప్పుడు అక్కడక్కడ ఆయన విగ్రహాలను ధ్వంసం చేయడం వంటి మానసిక పరిపక్వత లేని పనులను ఖండించాలి. గాంధీజీ పుట్టిన దేశం అంటూ ప్రపంచం మనల్ని గౌరవిస్తున్న తీరుతో ప్రతి భారతీయుడి గుండె గర్వపడాలి. ఆయన కలలుకన్న విశ్వశాంతి వికాసానికి మనమంతా సమిధలు కావాలి. విశ్వవిఖ్యాత భౌతిక శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్ స్టీన్ "రక్తమాంసాలతో కూడిన గాంధీజీ లాంటి యుగపురుషుడు ఈ భూమిపై నడిచాడంటే భవిష్యత్తు తరాలు నమ్మవు." మరియు మార్టిన్ లూథర్ కింగ్"జీసస్ చెప్పెను. గాంధీజీ చేసెను" అంటూ



గాంధీజీకి అందించిన అక్షర నివాళి ఇంకా కొన్ని శతాబ్దాలు గాంధీని(యి)జం ను వేలకోట్ల తారల వెలుగై సత్యంతో ప్రకాశించే లా చేస్తాయి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# భూ సమస్యలకు సత్వర పరిష్కారం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రైతుల భూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు రేవంత్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. అందుకు రెవెన్యూ ట్రిబ్యునళ్ల ఏర్పాటు దిశగా అడుగులు వేస్తోంది. అలాగే 100కు పైగా ఉన్న రెవెన్యూ చట్టాల స్థానంలో ఒకే సమగ్ర భూ చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇక 2020 వరకు జిల్లాల్లో రెవెన్యూ కోర్టులు ఉండగా వాటిని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసింది. భూములకు సంబంధించిన కేసులు ఏళ్ల తరబడి పరిష్కారం కావడం లేదని గుర్తించిన గత ప్రభుత్వం రెవెన్యూ కోర్టులను రద్దుచేసింది. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం భూ సమస్యల సత్వర పరిష్కారానికి శాశ్వత రెవెన్యూ ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఈ మేరకు ఇటీవల రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి ధరణి కమిటీ సభ్యులు ఎం.కోదండ రెడ్డి, ఎం.సునీల్ కుమార్, మధుసూధన్లతో సమావేశమై రెవెన్యూ శాఖలో సంస్కరణలపై చర్చించారు. ముఖ్యంగా గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణిపై తుది నివేదికను త్వరగా ఇవ్వాలని కోరారు. ధరణి ప్రక్షాళన తర్వాత.. దాని స్థానంలో కొత్తగా 'భూ మాత' పోర్టల్ను తీసుకువస్తామని మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న ధరణి ల్యాండ్ పోర్టల్తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి వ్యాఖ్యనించారు. తమ ప్రభుత్వం పోర్టల్లోని సాంకేతిక, విధానపరమైన సమస్యలను తొలగించి వాటిని సరళీకృతం చేయాలని చూస్తుందన్నారు. ఇదిలా ఉండగా.. మ్యూటేషన్, వారసత్వం, డేటా కరెక్షన్కు సంబంధించిన చాలా వరకు రెవెన్యూ శాఖ అధికారులు క్లియర్ చేయలేదని తన దృష్టికి వచ్చిందని.. భూ పరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ వ్యాఖ్యనించారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వారంలోగా క్లియర్ చేయాలని కలెక్టర్లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు.



# పీఎం కిసాన్ నిధులు విడుదల

● విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోడీ ● మొత్తం 9.26 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.20వేల కోట్లు జమ



న్యూఢిల్లీ : పీఎం కిసాన్ 17వ విడత నిధుల్ని మంగళవారం(జూన్ 18) వారణాసి వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. ఈ పథకం ద్వారా మొత్తం 9.26 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.20వేల కోట్లు జమ అయ్యాయి. అలాగే పారా ఎక్స్టెన్షన్ వర్కర్లుగా పని చేసేందుకు శిక్షణ పొందిన 30వేల మందికిపైగా స్వయం సహాయ బృందాల మహిళలకు సర్టిఫికెట్లను ప్రధాని మోదీ పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఉత్తర్రపదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్సింగ్ చౌహాన్ సహా పలువురు రాష్ట్ర మంత్రులు హాజరు అయ్యారు. దేశవ్యాప్తంగా 732 కృషి విజ్ఞాన కేంద్రాలు, లక్షకుపైగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, 5లక్షల ఉమ్మడి సేవా కేంద్రాలతో సహా 2.5కోట్ల మంది రైతులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలిపింది.

# 0.001% నిర్లక్ష్యం ఉన్నా ఒప్పుకోం

● నీట్ వివాదంపై సుప్రీం సీరియస్ ● పరీక్షకు సిద్ధమయ్యేందుకు విద్యార్థులు పడే శ్రమను మరిచిపోకూడదు
● సమస్య సకాలంలో పరిష్కరించాలని ఆదేశాలు ● పరీక్షల నిర్వహణ ఏజెన్సీ ఎన్టీఏకు తేల్చిచెప్పిన సుప్రీంకోర్టు



ఢిల్లీ: వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్షలో పేపర్ లీకేజీ, అవకతవకలు జరిగాయంటూ వస్తోన్న వార్తలతో దేశవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో వీటిని నిర్వహిస్తోన్న జాతీయ పరీక్ష మండలి పై భారత సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా మండిపడింది. ఎక్కడైనా 0.001 శాతం నిర్లక్ష్యం ఉన్నా.. దాన్ని సకాలంలో పరిష్కరించాలని స్పష్టం చేసింది. పరీక్ష నిర్వహిస్తున్న సంస్థగా.. న్యాయంగా వ్యవహరించాలి. ఏదైనా తప్పిదం జరిగితే.. తప్పు జరిగిందని అంగీకరించాలి.

ఈ చర్యలు తీసుకోనున్నాం అని వివరించాలి. కనీసం అదైనా మీ పనితీరుపై విశ్వాసం కలిగిస్తుంది అని ఎన్టీఏకు సుప్రీం ధర్మాసనం పేర్కొంది. దేశంలోనే అత్యంత కఠినమైన పరీక్షకు సిద్ధమయ్యేందుకు విద్యార్థులు పడే శ్రమను మరిచిపోకూడదని తెలిపింది. వ్యవస్థను మోసం చేసే వ్యక్తి వైద్యుడైతే.. సమాజానికి ఎంత హానికరమో ఆలోచించాలని వ్యాఖ్యానించింది.

ఈ ఏడాది మే నెలలో నిర్వహించిన నీట్ పరీక్షను రద్దు చేయాలని దాఖలైన పిటిషన్పై జస్టిస్ విక్రమనాథ్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టీలతో కూడిన వెకేషన్ బెంచ్ మంగళవారం విచారణ జరిపింది.

ఎన్టీఏ నుంచి సకాలంలో చర్యలు ఆశిస్తున్నామన్న ధర్మాసనం.. తదుపరి విచారణను జులై 8న చేపడతామని తెలిపింది. అంతకుముందు ఇదే అంశంపై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం.. నీట్-యూజీ (2024) పరీక్ష పవిత్రతకు విఘాతం కలిగిందని వ్యాఖ్యానించింది.

దీనికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఎన్టీఏపైనే ఉందని తెలిపింది. ప్రశ్నపత్రం లీకేజీ, ఇతర్రతా అక్రమాలు జరిగినందున ఈ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లకు సమాధానం ఇవ్వాలని కేంద్రం, ఎన్టీఏలను ఆదేశించింది. అయితే, ఎంబీబీఎస్, బీడీఎస్, ఇతర కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే కౌన్సెలింగ్ ప్రక్రియను నిలిపివేసేందుకు మాత్రం నిరాకరించిన సంగతి తెలిసిందే.

# మళ్లీ మన్ కీ బాత్ ..

● సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తాత్కాలిక బ్రేక్ ● జూన్ 30 నుంచి మళ్లీ ప్రారంభం ● సరి కొత్త ఐడియాలు ఇవ్వాలంటూ ప్రధాని పిలుపు!
● తొలి ప్రసంగం ఎలా ఉంటుందని సర్వత్రా ఆసక్తి



ఢిల్లీ: దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధానమంత్రి చేసే రేడియో ప్రసంగం మన్ కీ బాత్ మళ్లీ మొదలు కానుంది. జూన్ 30న 111వ ఎపిసోడ్తో ఈ కార్యక్రమం పునఃప్రారంభం అవుతుందని ప్రధాని మోదీ స్వయంగా వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఆలోచనలు, సూచనలు పంచుకోవాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మన్ కీ బాత్ కార్యక్రమానికి తాత్కాలికంగా బ్రేక్ పడిన విషయం తెలిసిందే.

ఎన్నికల కారణంగా కొన్ని నెలల విరామం తర్వాత మన్ కీ బాత్ మళ్లీ రానుందని చెప్పడం సంతోషంగా ఉంది. జూన్ 30న ఎపిసోడ్ ప్రసారం కానుంది. ఇందుకు మీ ఆలోచనలు, సూచనలను పంచుకోవాలని పిలుపునిస్తున్నా. మై గోవ్ ఓపెన్ ఫోరమ్, నమో యాప్ లేదా 1800 11 7800 ఫోన్ నంబర్ ద్వారా పౌరులు తమ అభిప్రాయాలను పంచుకోవాలి అని ఎక్స్ వేదికగా ప్రధాని మోదీ సూచించారు.

ప్రతి నెల చివరి ఆదివారంలో వచ్చే మన్ కీ బాత్.. 110వ ఎపిసోడ్ ఈ ఏడాది ఫిబ్రవరి 25న ప్రసారం అయ్యింది. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. తొలిసారి ఓటు హక్కు పొందిన యువతీ యువకులు పెద్ద సంఖ్యలో సార్వత్రిక ఎన్నికల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. తదుపరి ఎపిసోడ్ను ఉద్దేశిస్తూ.. 111 సంఖ్యకు ఎంతో విశిష్టత ఉందన్నారు. అనంతరం ఎన్నికల కోడ్ రావడంతో మూడు నెలలకుపైగా ఆ కార్యక్రమానికి బ్రేక్ పడింది. మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మోదీ.. తొలి ప్రసంగంలో ఏ అంశాలు పంచుకుంటారనే విషయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.



# నీట్ వివాదంపై ప్రధాని మౌనం ఎందుకు?

● పరీక్షలో పేపర్ లీకేజీ, అవకతవకలు స్పందన కరువు ● కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపాటు

ఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీ పై మంగళవారం విమర్శలు గుప్పించారు. దేశవ్యాప్తంగా నీట్ పరీక్షపై విద్యార్థులు, విపక్షాలు ధర్నాలు చేస్తున్నా ప్రధాని ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు. నీట్ పరీక్ష విషయంలో మౌనం వహిస్తున్న ప్రధానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ తమ గళాన్ని వినిపిస్తుందన్నారు. పరీక్ష పేపర్ లీక్ లకు వ్యతిరేకంగా బలమైన విధానాల రూపకల్పనకు పార్లమెంటు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. భాజపా+ ఆ కూటమి పాలిత రాష్ట్రాలైన బిహార్, గుజరాత్, హరియాణాల్లో జరిగిన అరెస్టులు పరీక్షలో అవినీతి జరిగిందని రుజువు చేస్తున్నాయని చెప్పారు. నీట్ పరీక్షలో 24లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తు తారుమారు అయినా మోదీ ఏమీ పట్టనట్లుగా ఎప్పటిలాగే మౌనం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భాజపా పాలిత రాష్ట్రాలు పేపర్ లీక్కు కేంద్రంగా మారాయని మండిపడ్డారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేపర్ లీకేజీలు కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిందన్న అంశాన్ని గుర్తు చేశారు.

2024 నీట్ )పరీక్ష నిర్వహణలో ఎవరైనా 0.001 శాతం నిర్లక్ష్యం వహించినా క్షుణ్ణంగా పరిష్కరించాలని సుప్రీంకోర్టు మంగళవారం ఆదేశించింది. ఎన్టీఏ ఆల్ ఇండియా ప్రీ-మెడికల్ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తుంది. మే 5న జరిగిన పరీక్షలో విద్యార్థులకు ఇచ్చిన గ్రేస్ మార్కులతో సహా ఫిర్యాదుదారులు లేవనెత్తిన రెండు వేర్వేరు పిటిషన్లను ధర్మాసనం విచారించింది.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కీలక బాధ్యతలు

## భారీ అంచనాలు పెట్టుకున్న అధిష్టానం..!



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డికి బీజేపీ అధిష్టానం కీలక బాధ్యతలు అప్పజెప్పింది. మహారాష్ట్ర, హర్యానా, జార్ఖండ్లలో ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా.. జమ్మూ కశ్మీర్ లో సెప్టెంబర్లోగా ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే.. మహారాష్ట్ర, హర్యానా, జార్ఖండ్తో పాటు జమ్మూ కశ్మీర్కు ఎన్నికల ఇంఛార్జిలను, కో ఇంఛార్జిలను అధిష్ఠానం నియమించింది. సెప్టెంబర్లోగా జమ్మూ కశ్మీర్కు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. ఆ రాష్ట్ర ఎన్నికల ఇంఛార్జిగా కిషన్ రెడ్డిని నియమించింది అధిష్ఠానం. మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఎన్డీఏ సర్కారులో నరేంద్ర మోదీ జట్టులో కిషన్ రెడ్డికి రెండోసారి కేంద్ర మంత్రిగా ఛాన్స్ ఇచ్చిన విషయం తెలిసిందే. అందులోనూ కీలక శాఖ అయిన బొగ్గు, గనుల శాఖను కేటాయించటం విశేషం. ఇవే కాకుండా ఇప్పుడు ఏకంగా సున్నిత రాష్ట్రమైన జమ్మూ కశ్మీర్కు ఎన్నికల ఇంఛార్జిగా నియమించటం గమనార్హం. దీన్ని బట్టి చూస్తుంటే.. కిషన్ రెడ్డిపై అధిష్ఠానం భారీ అంచనాలే పెట్టుకున్నట్టుగా తెలుస్తోంది. తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీతో సమానంగా ఎంపీ సీట్లు గెలిపించటంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కిషన్ రెడ్డి సక్సెస్ అయ్యారని భావిస్తున్న అధిష్ఠానం.. కీలక బాధ్యతలు అప్పజెప్పినట్టు తెలుస్తోంది. మరోవైపు బీజేపీ సీనియర్ నేత కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ను మహారాష్ట్ర ఇంఛార్జిగా నియమించగా.. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ను కో- ఇంఛార్జిగా వ్యవహరిస్తారని పార్టీ విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది. అలాగే హర్యానాకు బీజేపీ ఎన్నికల ఇంఛార్జిగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కో- ఇంఛార్జిగా త్రిపుర మాజీ ముఖ్యమంత్రి బిప్లబ్ కుమార్ దేబ్ నియమితులయ్యారు. మరోవైపు మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి శివరాజ్సింగ్ చౌహాన్ జార్ఖండ్ ఎన్నికల ఇంఛార్జిగా ఉండగా.. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ కో- ఇంఛార్జిగా వ్యవహరిస్తున్నారని తెలిపింది.

# రూ.2,324.21 కోట్ల నిధులు ఖర్చు



## యువతకు ఉపాధి కల్పిస్తాం

● మల్లేపల్లి ఐటీఐలో ఏటీసీల శంకుస్థాపన కార్యక్రమం
● కొబ్బరికాయ కొట్టిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మల్లేపల్లి ఐటీఐలో ఏటీసీలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగ, ఉపాధి అంశాలే కీలకంగా మారాయి. నిరుద్యోగ యువతకు చేదోడుగా ఉండాలనే ఉద్దేశంతో ఐటీఐలను ప్రక్షాళన చేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మేరకు వాటిని అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్లుగా అప్గ్రేడ్ చేయాలనే నిర్ణయించాం. రాష్ట్రంలో 40 లక్షల మంది నిరుద్యోగులున్నారు. వారి విలువైన కాలాన్ని వృథా చేయకూడదనే ఉద్దేశంతోనే ఈ చర్యలు చేపట్టాం. నేను ఇల్లు కట్టుకునే సమయంలో ఇంజినీరింగ్ గ్రాడుయేట్స్ వచ్చి రూ.15 వేలు, రూ.20 వేలకు పనిచేస్తామని వచ్చారు. అదే మేస్త్రీలు, నిర్మాణ రంగంలో అనుభవం ఉన్నవారిని సంప్రదిస్తే రూ.60 వేలు అడిగారు. సర్టిఫికెట్లు జీవన ప్రమాణాలను పెంచడం లేదని అప్పుడే అర్థమైంది. అందుకే ఎంతోమంది గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళ్తున్నారు. ఇక్కడే అలాంటి ఉపాధి అవకాశాలు కల్పించి ఎవరూ విదేశాలకు వెళ్లకుండా చేస్తాం. రోబోలు మొదలుకొని అత్యాధునిక యంత్రాలు తీసుకొచ్చి యువతకు శిక్షణ అందించాలని భావిస్తున్నాం. ఈ ప్రయత్నంలో తోడ్పడేందుకు ముందుకొచ్చిన టాటా సంస్థకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్రం నలుమూలలా 65 ఐటీఐలను అధునాతనంగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని త్వరలోనే చేపడతాం. ముఖ్యమంత్రిగా నేను ప్రత్యేకంగా దీనిపై దృష్టి సారిస్తా. ప్రతి నెలా సమీక్ష చేస్తా అని రేవంతడ్డి తెలిపారు.రాష్ట్రంలోని ఐటీఐలను ఆధునికీకరణ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం రూ.2,324.21 కోట్ల నిధులు ఖర్చుచేయనుంది. ఐటీఐలను అడ్వాన్స్డ్ అప్గ్రేడ్ ట్రైనింగ్ సెంటర్లుగా మార్చనుంది. ఏటీసీలుగా మార్చేందుకు టాటా టెక్నాలజీస్ లిమిటెడ్తో అవగాహన ఒప్పందం కుదిరింది. ఆధునిక పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా వాటిలో యువతకు శిక్షణ ఇవ్వనున్నారు. అందుకోసం అధునాతన సామగ్రి, సాంకేతికత ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఏటీసీల్లో శిక్షణ ఇచ్చేందుకు 130 మంది నిపుణులను నియమించింది. ఏటా 15, 860 మందికి 6 రకాల కోర్సుల్లో లాంగ్టర్మ్ కోచింగ్ లభించనుంది. అలాగే 31,200 మందికి 23 రకాల కోర్సుల్లో షార్ట్ టర్మ్ కోచింగ్ ఇవ్వనుంది. ప్రాజెక్టు వ్యయంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.307.96 కోట్లు కాగా.. టీటీఎల్ వాటా రూ.2016.25 కోట్లు. ఏటీసీల్లో శిక్షణ పొందిన వారికి టీటీఎల్ ఉద్యోగాలు కల్పించనుంది.

# వైద్య శాఖలో ప్రక్షాళన మొదలైంది

● కేసీఆరే డాక్టర్ - ఇంజనీర్ అయ్యాడు ● మంత్రి దామోదర రాజనర్సింహ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: వైద్య శాఖలో ప్రక్షాళన మొదలైందని, ఒకటి రెండు ఏళ్లలో స్థిరమైన మార్పులు కనిపిస్తాయన్నారు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ కిట్ లో మార్పులు.. ప్రతి 35 కిలోమీటరు కి ఒక ట్రామ సెంటర్, కొత్తగా 75 ట్రమా కేర్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. డయగ్నోస్టిక్ సెంటర్లు ప్రభుత్వ ఆస్పత్రులకు లింక్ చేసే విధంగా చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. 3 రకాల టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేయబోతున్నామని, ప్రైవేటు ఆస్పత్రుల పర్యవేక్షణ ( క్లినికల్ ఎస్టాబ్లిష్ ) అని ఆయన వ్యాఖ్యానించారు. ఫార్మా మెడికల్ కోసం (డ్రగ్స్ నియంత్రణ ) ఫుడ్ క్వాలిటీ కోసమని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక వసతుల కోసం గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిశ్వపారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రాంతాల వారీగా సర్వే చేయకుండా అవసరం లేకుండా ఇచ్చారని, మెడికల్ కాలేజీల్లో ప్రొఫెసర్లు కూడా దొరకని పరిస్థితి అని ఆయన అన్నారు. మెడికల్ ప్రొఫెషన్ స్లో గా పెరగాలన్నారు. కేసీఆరే డాక్టర్ అయ్యాడు కేసీఆరే ఇంజనీర్ అయ్యాడని ఆయన సెటైర్లు వేశారు. కరోనా కు పారాసిటామాల్ అన్నారు.. కాళేశ్వరం ఆయన్నే డిజైన్ చేశారన్నారు.

హైదరాబాద్ లో 4 సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల కోసం 9 వేల కోట్ల రూపాయలు లోన్ రూపంలో తీసేసుకున్నారని, 21 అంతస్తుల నుంచి 14 అంతస్తులకు తగ్గించామన్నారు దామోదర రాజనర్సింహ. వైద్య రంగంలో రెగ్యులేటరీ పవర్స్ అమలు చేద్దామన్నారు దామోదర రాజనర్సింహ. గత ప్రభుత్వ తీరుపై వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ విమర్శలు తెలిపారు. సిద్దిపేట ఆస్పత్రిపై దృాఎష్టి పెట్టీ.. ఉస్మానియా ఆస్పత్రిని పట్టించుకోలేదని, పదేళ్లు పాలించి కనీసం ఉస్మానియా ఆస్పత్రిని కొత్తగా కట్టలేదన్నారు. సిటికి పక్కనే ఉన్న మహేశ్వరంలో మెడికల్ కాలేజీ ఎందుకు ఇచ్చారో తెలియదన్నారు దామోదర రాజనర్సింహ. ఇంజనీరింగ్ కాలేజీల మాదిరిగా మెడికల్ కాలేజీలు కుప్పకూలిపోయే ప్రమాదం పొంచి ఉందన్నారు.



# ఇంగ్లిష్ మీడియంపై మోజు..

● ఆత్మహత్య లాంటిది ● అనేకచోట్ల సుశిక్షితులైన ఉపాధ్యాయులు లేరు ● అయినా .. ఇంగ్లిష్ మీడియం వైపు తల్లిదండ్రులు ఆకర్షితులు అవుతున్నారు ● ఇటువంటి పరిణామం ఆత్మహత్య సదృశ్యమే ● ఎన్సీఈఆర్టీ డైరెక్టర్ దినేశ్ ప్రసాద్ సక్లానీ వ్యాఖ్యలు

ఢిల్లీ: అనేకచోట్ల సరైన శిక్షణ పొందిన ఉపాధ్యాయులు లేనప్పటికీ.. ఇంగ్లిష్ మీడియం పాఠశాలల వైపు తల్లిదండ్రులు ఆకర్షితులు అవుతున్నారని ఎన్సీఈఆర్టీ డైరెక్టర్ దినేశ్ ప్రసాద్ సక్లానీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిణామం కోరి కష్టాలను తెచ్చుకున్నట్టేనని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ పాఠశాలలూ నాణ్యమైన విద్య అందిస్తున్నాయని తెలిపారు. పీటీఐ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. కంటెంట్ మొత్తం ఇంగ్లిష్లో నింపడం పిల్లలను వారి మూలాలు, సంస్కృతి నుంచి దూరం చేయడంతోపాటు విజ్ఞానంపై ప్రభావం చూపుతుందన్నారు.

ఇంగ్లిష్ మీడియం పాఠశాలలవైపు తల్లిదండ్రులు మక్కువ చూపుతున్నారు. ఆంగ్లంలో బోధించే టీచర్లు లేకున్నా లేదా సరైన శిక్షణ పొందినవారు లేకున్నా అటువంటి బడులకే పంపిస్తున్నారు. ఇది ఆత్మహత్య కంటే తక్కువేం కాదు. అందుకే మాతృభాషలో బోధించాలని నూతన విద్యా విధానం స్పష్టం చేస్తోంది అని ఎన్సీఈఆర్టీ చీఫ్ సక్లానీ పేర్కొన్నారు. మాతృభాష ఆధారిత బోధన ఉంటేనే మూలాలను సరిగ్గా అర్థం చేసుకోగలమని చెప్పారు. బహుభాషా విధానం అనేది కేవలం బోధించడానికి మాత్రమే కాదని.. పలు భాషలను నేర్చుకునేందుకు దోహదం చేస్తుందన్నారు.

హింస, విధ్వంసం పాఠ్యపుస్తకాల్లో ఎందుకు

కంటెంట్ మొత్తాన్ని ఆంగ్లంలో నింపేయడం మొదలుపెట్టామో అక్కడే విజ్ఞాన నష్టం వాటిల్లుతుంది. భాష అనేది శక్తినిచ్చేదిగా ఉండాలి. కోల్పోయేవిధంగా ఉండకూడదు. ఇప్పటివరకు మనం కోల్పోయిన దాన్ని బహుభాషా విద్య ద్వారా తిరిగి పొందేందుకు ప్రయత్నిస్తున్నాం అని అన్నారు. ఒడిశాలో గిరిజన విద్యార్థుల కోసం ఛాయాచిత్రాలు, కథలు, పాటలతో కూడిన పుస్తకాలను రూపొందిస్తున్నామని చెప్పారు. తద్వారా స్థానిక సంస్కృతితోపాటు మాట్లాడటం, నేర్చుకునే నైపుణ్యాలు మెరుగుపరచవచ్చని చెప్పారు.2020లో నూతన జాతీయ విద్యా విధానం () అమల్లోకి వచ్చింది. కనీసం ఐదో తరగతి వరకు బోధనా మాధ్యమం స్థానిక లేదా మాతృభాషలో ఉండేలా చూసుకోవాలని సిఫార్సు చేసింది. ఎనిమిది, ఆ పైతరగతుల్లోనూ మాతృభాషలోనే బోధించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. ప్రధాని మోదీ కూడా పలు సందర్భాల్లో ఈ విషయంపై మాట్లాడుతూ.. సామాజిక న్యాయంలో ఇదో ముందడుగు అని పేర్కొన్నారు.

# అవన్నీ చీప్ఫేక్ క్లిప్స్

● బైడెన్ ఆరోగ్యంపై అనుమానాలలొద్దు ● ఆన్లైన్లో చక్కర్లు కొడుతోన్న దృశ్యాలన్నీ వక్రీకరించినవి వేళ వైట్హౌస్ ఆగ్రహం

వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో అధ్యక్షుడు జో బైడెన్ ఆరోగ్యంపై ఊహాగానాలు ఎక్కువవుతున్నాయి. ఆయన ఆరోగ్యం గురించి అనుమానాలు వ్యక్తమయ్యే రీతిలో పలు వీడియోలు ఆన్లైన్లో చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై తాజాగా వైట్హౌస్ స్పందించింది. విపక్ష రిపబ్లికన్ పార్టీ నేతల వైఖరిని విమర్శించింది.రిపబ్లికన్లు ఎంత నిరాశలో ఉన్నారో కనిపిస్తోంది. దృాఎశ్యాలను వక్రీకరించి, ఆ పార్టీకి చెందిన కొందరు వ్యాప్తి చేస్తున్నారు. అవి చీప్ఫేక్ వీడియోలు అంటూ వైట్హౌస్ ప్రెస్ సెక్రటరీ విమర్శించారు. ఇటీవల ఇటలీలో జరిగిన జీ7 సదస్సుకు బైడెన్ హాజరయ్యారు. మిగిలిన ప్రపంచనేతలంతా ఒకవైపు ఉంటే.. బైడెన్ మాత్రం మరోవైపు తిరిగి, ముందుకు వెళ్లడమే కాకుండా ఎవరితోనో మాట్లాడుతూ కనిపించారు. అయితే ఆ వీడియోలో అటువైపు ఎవరూ లేరు. ఇంతలోనే ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ ఆయన్ను మిగతా నేతలంతా ఉన్నదగ్గరికి తీసుకువచ్చారు. దీనిపై ప్రెస్ సెక్రటరీ వివరణ ఇచ్చారు. ఇతరులతో మాట్లాడేందుకు బైడెన్ అటువైపు వెళ్లారని చెప్పారు. కన్జర్వేటివ్ మీడియా కూడా దీనిని ఫ్యాక్ట్ చెక్ చేసిందన్నారు.

అలాగే ఇటీవల వైట్హౌస్లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో అధ్యక్షుడు ఎలాంటి చలనం లేకుండా నిల్చుండిపోయారు. ఈ వీడియో కూడా వైరల్ అయింది. ఆయన అక్కడ నిల్చొని సంగీతం వింటున్నారు. డ్యాన్స్ వేయలేదు. డ్యాన్స్ తెలియకపోవడం కూడా ఒక ఆరోగ్య సమస్య అని తెలియదు అని వైట్హౌస్ సమర్థించింది.

ఇటీవల లాస్ ఏంజిల్స్లో డెమోక్రాటిక్ పార్టీ విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించింది. దీంట్లో బైడెన్ ఒబామా కలిసి పాల్గొన్నారు. ఇంటర్వ్యూ అనంతరం ఇరువురు నేతలు తమ మద్దతుదారులకు అభివాదం చేశారు. అనంతరం ఒబామా స్టేజీ దిగి వెళ్లేందుకు సిద్ధంకాగా.. బైడెన్ మాత్రం ఎటూ పాలుపోనట్లు ఓ పది సెకన్ల పాటు ఉన్నచోటే బిగుసుకుపోయినట్లు నిలబడిపోయారు. దీంతో పరిస్థితిని అర్థం చేసుకున్న ఒబామా.. బైడెన్ను చేయి పట్టి తీసుకెళ్లారు.

ఇలా వరుసగా బైడెన్ ఆరోగ్యానికి సంబంధించిన వీడియోలు వెలుగులోకి రావడం అధికార డెమోక్రాట్లకు ఇబ్బందిగా మారింది. అయితే, 81 ఏళ్ల వయసులో సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారని ఇటీవల ఆయన సతీమణి జిల్ బైడెన్ వెల్లడించడం గమనార్హం.



# నీట్ పై సమగ్ర విచారణ జరగాలి

## నీట్ పరీక్ష పై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతుంది

తెలంగాణ బ్యూరో ప్రతినిధి నీటిపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందని ప్రణాళిక సంఘం మాజీ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీహార్, గుజరాత్ నుండీ నీట్ పరీక్ష పత్రం లీక్ అయింది అని వార్తలు వస్తున్నాయని, కొట్ల రూపాయిలు చేతులు మారాయి అని అంటున్నారు. దీని పై ఈడి ఎందుకు కేసు నమోదు చేయడం లేదు. కోట్ల రూపాయలు చేతులు మారితే ఈడి వెంటనే కేసు నమోదు చేస్తుంది. ఇప్పుడు ఎందుకు కేసు నమోదు చెయ్యలేదు. తెలంగాణ రాష్ట్రం నుండి చాల మంది పిల్లలు నీట్ పరీక్ష రాశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రొపెసర్ లతో మాట్లాడిన నీట్ ద్వారా మన రాష్ట్రానికి లాభం జరిగిందా లేదా అన్నది చర్చ చేశాను. 2015 నుండి నీట్ పరీక్ష మన విద్యార్థులు రాస్తున్నారు. 15 శాతం మాత్రమే ఆల్ ఇండియా కోటాకీ పోతున్నాయన్నారు. నీట్ పరీక్షలో సీటు వచ్చి న వేరే రాష్ట్రాలకు మన పిల్లలు పోవడం లేదు. తెలంగాణ రాష్టంలో 25 మెడికల్ కాలేజీలు ఉన్నాయి. మరికొన్ని మెడికల్ కాలేజీలు వచ్చే అవకాశం ఉన్నది. సీఎం రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రిని నేను ఒక్కటే కోరుతున్న. నీట్ పరీక్ష పై మన పిల్లలకు లాభం జరుగుతుందా , నష్టం జరుగు తుందా ఎక్స్ పర్ట్ కమిటీ వెయ్యాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మన రాష్ట్రంలో మంచి ఎక్స్ పర్ట్ ఉన్నారు వారితో ఒక కమిటీ వేసి నీట్ పరీక్ష పై ఒక కమిటీ వేయాలి.రాష్ట్రాల వారీగా నీట్ పరీక్ష నిర్వహించాలని తమిళనాడులో విద్యార్థులు ధర్నా చేస్తున్నారు. మనం అదే బాటలో ముందుకు వెళ్తామన్నారు.

సూర్య
విజయవాడ
బుధవారం
19 జూన్ 2024





# తీహార్ జైలుకు మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్

న్యూఢిల్లీ బ్యూరో ప్రతినిధి: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈడీ అరెస్టు చేసింది. విచారణ నిమిత్తం న్యాయస్థానం ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కస్టడీకీ అప్పగించింది. కవితపై ప్రివెన్షన్ ఆఫ్ మనీ ల్యాండరింగ్ చట్టం కింద కేసు నమోదు చేసిన అరెస్టు చేసిన ఈడీ.. ఢిల్లీలోని తీహార్ జైలుకు తరలించింది. అప్పటి నుంచి జైలులోనే ఆమె ఉన్నారు. బెయిల్ కోసం శత విధాలా ప్రయత్నించినా కోర్టు అనుమతి లభించలేదు. ఈ నేపథ్యంలో జైలులో ఉన్న కల్వకుంట కవితను ఆమె సోదరుడు, మాజీ మంత్రి కేటీఆర్ సహా పలువురు పరామర్శించారు. తిహార్ జైలుకు వెళ్లి ఆమెతో ములాఖత్ అయి మాట్లాడారు. తాజాగా మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్ కూడా తీహార్ జైలుకు వెళ్లారు.

ఎమ్మెల్సీ కవితను ములాఖత్లో భాగంగా కలిశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మార్చి 15న హైదరాబాద్లో ఈడీ అరెస్టు చేసింది.

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవితను అరెస్టు చేసిన ఈడీ... ఈ కేసులో రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక మందిని విచారించింది. అంతకుముందు హైదరాబాద్లోనే విచారణ చేపట్టిన ఈడీ.. కవిత విచారణకు సహకరించడం లేదన్న కారణంతో ఢిల్లీకి తరలించారు.

అప్పటి నుంచి కవితకు బెయిల్ లభించడం లేదు.

ఢిల్లీ కోర్టుకు వెళ్లిన ప్రతిసారి జ్యుడీషియల్ కస్టడీ పొడిగించడం తప్ప మరొకటి జరగడం లేదు. అయితే, తాను ఏ తప్పూ చేయలేదని, బీజేపీ రాజకీయ కక్షలో భాగంగానే తప్పుడు కేసులతో తనను వేధిస్తోందని కల్వకుంట్ల కవిత ఆరోపిస్తున్నారు.

# కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ షురూ

● కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్య మరో పొలిటికల్ ఫైట్ ● ఈసారి శాసన మండలి వేదికగా..!



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మరో పొలిటికల్ ఫైట్కు తెలంగాణ శాసన మండలి వేదికకానుందా? ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు బీఆర్ఎస్ అధిష్టానం రెడీ అవుతోందా? అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో పోల్చితే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్కు గట్టి ఎదురుదెబ్బ తగలడంతో మండలిలో గుత్తాపై అవిశ్వాస తీర్మానం వైపు బీఆర్ఎస్ మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. అధికార కాంగ్రెస్తో సన్నిహితంగా ఉంటున్న శాసన మండలి ఛైర్మన్ గుత్తాకు వ్యతిరేకంగా అవిశ్వాసం నెగ్గితే రాజకీయంగా పైచేయి చాటుకోవచ్చని బీఆర్ఎస్ అధిష్టానం ఉవ్విళ్లూరుతున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో శాసన మండలిలో తమ బలాన్ని పెంచుకునేందుకు కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ కు సన్నద్ధమవుతోందన్న టాక్ వినిపిస్తోంది. మొత్తానికి మండలి ఛైర్మన్ గుత్తాపై బీఆర్ఎస్ పెట్టనున్న అవిశ్వాస తీర్మానం, దీన్ని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ అనుసరించనున్న వ్యూహాలు.. తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అవిశ్వాస తీర్మానాలతో అన్నింటిని కైవసం చేసుకుంటోంది. అసెంబ్లీ ఎన్నికలు విజయ దుందిభీ మోగించిన కాంగ్రెస్.. పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం ఆశించిన పెర్ఫామెన్స్ ప్రదర్శించ లేకపోయింది. మరోవైపు బీఆర్ఎస్ కు ఒక్క సీటు కూడా రాకుండా కాంగ్రెస్ ఖంగు తినిపించింది. శాసనసభలో బలం లేకపోయినా.. పెద్దల సభ శాసనమండలిలో ఆధిపత్యాన్ని ప్రదర్శించాలని బిఆర్ఎస్ భావిస్తోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్, బిజెపిల వైపు గోడ దూకేందుకు సిద్ధమవుతున్నారనే ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కాంగ్రెస్తో సన్నిహితంగా ఉండడం, పార్లమెంట్ ఎన్నికల టైంలో సుఖేందర్ రెడ్డి కొడుకు అమిత్ రెడ్డి కాంగ్రెస్ చేరడాన్ని బీఆర్ఎస్ జీర్ణించుకోలేకపోతోంది.

గుత్తా తనయుడు అమిత్ రెడ్డి కాంగ్రెస్ లో చేరికతో..

ఉమ్మడి నల్గొండ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలవేళ బీఆర్ఎస్లోని గుత్తా అనుచరులు మొత్తం గంపగుత్తగా కాంగ్రెస్ చేరారు. తొలుత అమిత్ రెడ్డి నల్గొండ, భువనగిరి నియోజకవర్గాల నుంచి బీఆర్ఎస్ ఎంపీ టికెట్ ఆశించగా.. ఉమ్మడి జిల్లాకు చెందిన పార్టీ మాజీ ఎమ్మెల్యేలు వ్యతిరేకించారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ పెద్దలకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన సుఖేందర్ రెడ్డి.. కేసీఆర్, బీఆర్ఎస్పై ఫైర్ అయ్యారు. కేసిఆర్ చెప్పుడు మాటలు వినడం వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలయ్యామని ఎంపీ ఎన్నికల సమయంలో గుత్తా సుఖేందర్ రెడ్డి సెన్సేషనల్ కామెంట్స్ చేశాడు. ఈ పరిణామాల నేపథ్యంలో సుఖేందర్ రెడ్డిని ఛైర్మన్ పదవి నుంచి దింపాలని బీఆర్ఎస్ భావిస్తున్నట్లు పొలిటికల్ సర్కిల్స్ లో టాక్. అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్లో నెగ్గడం ద్వారా అధికార కాంగ్రెస్ను ఇరకాటంలో పడేయవచ్చునే చర్చ బీఆర్ఎస్ వర్గాల్లో జరుగుతోందట. గుత్తాపై అవిశ్వాస తీర్మానంలో నెగ్గితే ఓ రకంగా రేవంత్ రెడ్డి దూకుడుకు చెక్ పెట్టినట్టేనని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

మండలిలో బలబలాలు

తెలంగాణ శాసన మండలిలో మొత్తం సభ్యుల సంఖ్య 40 కాగా, ప్రస్తుతం రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఈ రెండు మినహాయిస్తే ప్రస్తుతం మండలిలో 38 మంది ఎమ్మెల్సీలు ఉన్నారు. మండలి ఛైర్మన్ పదవి నుంచి దింపడానికి మొత్తం సభ్యుల్లో 2/3 వంతు మెజార్టీ ఉండాలి. ప్రస్తుతం 27 మంది సభ్యులు అవిశ్వాసానికి ఆమోదం తెలపాల్సి ఉంటుంది. ప్రస్తుతం బీఆర్ఎస్ పక్షాన 31 మంది ఎమ్మెల్సీలు ఉన్నట్టు మండలి రికార్డులు చెప్తున్నాయి. కానీ దామోదర్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి కాంగ్రెస్ లో చేరారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ ఎమ్మెల్సీగా గెలిచారు. ఛైర్మన్ సుఖేందర్ రెడ్డితో కలిపితే కాంగ్రెస్ సంఖ్య ఆరుకు పెరిగింది. వీరిని మినహాయిస్తే బీఆర్ఎస్ తరఫున 26 మంది ఉంటారు. ఎంఐఎంకు ఇద్దరు ఎమ్మెల్సీలు ఉండగా, బీజేపీ కి ఒకరు ఉన్నారు. టీచర్ ఎమ్మెల్సీలు ఇద్దరు ఓటింగ్ కు దూరంగా ఉండే అవకాశం ఉంది.

మండలిలో కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్..

ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి శాసనసభలో తిరుగులేని బలం ఉన్నా.. మండలిలో మాత్రం బీఆర్ఎస్ పార్టీదే పైచేయిగా ఉంది. పలు కీలక బిల్లుల ఆమోదం, ఇతర అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి అడ్డంకిగా మారే పరిస్థితులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ శాసనమండలిలో ఆపరేషన్ ఆకర్ష కు సిద్ధమవుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. రాష్ట్రం ఏర్పడినవుడు శాసనసభలో బీఆర్ఎస్ కు తిరుగులేని బలం ఉన్నా.. శాసన మండలిలో మాత్రం కాంగ్రెస్దే ఆధిపత్యం ఉండేది. అప్పట్లో అధికార బీఆర్ఎస్ మండలిలోని మెజారిటీ కాంగ్రెస్ ఎమ్మెల్సీలను పార్టీలో చేర్చుకుంది. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పై బీఆర్ఎస్ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనున్నారన్న వార్తలు రావడంతో కాంగ్రెస్ నాయకత్వం అప్రమత్తమైంది. మండలి ఛైర్మన్ పై బీఆర్ఎస్ అవిశ్వాస తీర్మానం పెడితే ఆ పార్టీకి ఉన్న సంఖ్యా బలంతో తేలికగా నెగ్గుతుంది. సభలో బీఆర్ఎస్ ఆధిపత్యాన్ని గండి కొట్టేందుకు కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష వైపు మొగ్గు చూపుతోంది. బీఆర్ఎస్ నుంచి 14 మంది ఎమ్మెల్సీలను చేర్చుకుంటే మండలిలో కాంగ్రెస్ సంఖ్యాబలం 20కి చేరుకుంటుందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. మొత్తం మీద మండలి ఛైర్మన్ గుత్తాపై పెట్టానున్న అవిశ్వాస తీర్మాన రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి.

## వారిపై ఉన్న ఆ కేసులను ఉపసంహరించుకోండి

తెలంగాణ సీఎంకు ఎఫ్ఎఫ్జిజి లేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పలువురు రాజకీయ నాయకులపై చిన్న చిన్న కేసులు ఉన్నాయన్న ఎఫ్ ఎఫ్ జి జి రేవంత్ రెడ్డి, బండి సంజయ్, కేసీఆర్లపై పెట్టీ కేసులు ఉన్నట్లు వెల్లడించారు. కేసులను సమీక్షించి ఉపసంహరించుకోవాలని ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తదితర రాజకీయ నాయకులపై ఉన్న పెట్టీ కేసులపై సమీక్షించి వాటిని ఉపసంహరించుకోవాలని ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ తెలంగాణ ముఖ్యమంత్రికి లేఖ రాసింది. పలువురు రాజకీయ నాయకులపై చిన్న చిన్న వాటికి కేసులు పెట్టారని పేర్కొంది. రాజకీయంగా ప్రేరేపింపబడిన కేసులను సంవత్సరాలైనా పోలీసులు దర్యాప్తు చేయరని పేర్కొంది. ఈ మేరకు ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రధాన కార్యదర్శి పద్మనాభరెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. కేసీఆర్, బండి సంజయ్, రేవంత్ రెడ్డి వంటి రాజకీయ నాయకులపై చిన్నచిన్న కేసులు నమోదయ్యాయని గుర్తు చేశారు. వీరిపై నమోదైన కేసులను దశాబ్దమైనా విచారణ జరిపించలేదని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్పై కేసులు నమోదయ్యాయని ఆ లేఖలో పేర్కొన్నారు. మిలియన్ మార్చ్ సందర్భంగా కొందరు మీడియా ప్రతినిధుల నుంచి కేసీఆర్ కెమెరాలు లాక్కున్నారని కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ అక్కడ లేకపోయినప్పటికీ ఏ2గా పేర్కొన్నారని... కానీ 12 ఏళ్లుగా ఆ కేసు విచారణ పెండింగ్లోనే ఉందన్నారు. కేసీఆర్పై తొమ్మిది కేసులు ఉన్నాయని ఇందులో అన్నీ ఉద్యమం సమయంలోనివే అని తెలిపారు. బండి సంజయ్పై 42 కేసులు ఉండగా... ఇందులో చాలావరకు చిన్న చిన్న కేసులేనని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డిపై 89 కేసులు ఉండగా రెండు మూడు కేసులు మినహాయిస్తే అన్నీ చిన్నవేనని తెలిపారు. అయితే అన్ని కేసులను ఉపసంహరించుకోవాలని తాము కోరడం లేదని స్పష్టం చేశారు.

# ఆర్టిజన్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

● 22,000 మంది విద్యుత్ కార్మికుల సమస్యలపై గళం ఎత్తిన రాణి రుద్రమ ● గత ప్రభుత్వ అణచివేత ధోరణితో ఇబ్బందులు ఎదుర్కొన్న ఆర్టిజన్లు ● అంధకారంలో మగ్గిపోతున్న 22 వేల కుటుంబాలు ● ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడంతో ఇబ్బందులు ● ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి ● బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆర్టిజన్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రదద్రమ డిమాండ్ చేశారు. మంగళవారం

బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో విద్యుత్ శాఖలో పవర్ ప్లాంటుల నిర్మాణం దగ్గర నుంచి ఉద్యోగుల నియామకం, విద్యుత్ కొనుగోలులో అవకతవలు, అవినీతిపై విచారణ కొనసాగుతోందన్నారు.

విద్యుత్ శాఖలో జరిగిన అవినీతిపై విచారణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ నరసింహారెడ్డి జ్యుడిషియల్ కమిషన్ ను ఏర్పాటు చేసిందన్నారు. విద్యుత్ కేంద్రాల నిర్మాణానికి అసలు టెండర్లు పిలవకుండా ఒప్పందం చేసుకుని, ఆర్థిక వనరులను దెబ్బతీసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన విషయాలపై జస్టిస్ నరసింహారెడ్డి జ్యుడిషియల్ కమిషన్ ఆధ్వర్యంలో విచారణ జరుగుతున్నది విధితమే.

విద్యుత్ శాఖలో ఆర్థికపరమైన అంశాలు నాణేనికి ఒకవైవు అయితే, విద్యుత్ ఉద్యోగుల భవిష్యత్ మరోవైవుగా ఉందన్నారు. తెలంగాణ రైతులు, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే విద్యుత్ ఉద్యోగుల జీవితాలు చీకట్లో మగ్గుతున్నాయన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని 22వేల మంది విద్యుత్ శాఖలోని కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తున్నామని చెప్పి ప్రత్యేక నిబంధనలు తీసుకొచ్చి ఆర్టిజన్లుగా గుర్తించి, వారి జీవితాలను త్రిశంకు స్వర్గంలో పెట్టిందన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఉద్యమం సమయంలో సకల జనులు చేయిచేయి కలిపి కదంతొక్కి పోరాటంలో భాగస్వామ్యమయ్యారు. విద్యుత్ శాఖలో కొంతమంది ఉద్యోగులు ట్రాన్స్ ఫార్మర్లు ఎక్కి ఆత్మహత్యలు చేసుకున్నవారు. తెలంగాణ రాష్ట్రమొస్తే నిరుద్యోగి అనే మాట వినపడదు అని గత ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు. స్వరాష్ట్రం ఏర్పడితే ఒక్కపూటలో సర్వీస్ రూల్స్ మార్చి ఉద్యోగుల భవిష్యత్తును బ్రహ్మాండంగా తీర్చిదిద్దుతామని కేసీఆర్ మాటలు చెప్పిన్రు కానీ వారికి చేసింది ఏమీ లేదన్నారు.

తెలంగాణ రాష్ట్రమొచ్చినంక నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదు.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏనాడు జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయలేదు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ రంగంలోని 22 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల కోసం దేశంలోనే ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సబ్ స్టాండర్డ్ రూల్స్ తీసుకొచ్చి ఆర్టిజన్లుగా గుర్తించిందన్నారు.

కాని నేడు ఆర్టిజన్ల పరిస్థితి దారుణంగా తయారైంది. అనేక సమస్యలతో నెత్తినోరు కొట్టుకుంటున్నరు. 22 వేల మంది విద్యుత్ కార్మికులు.. ప్రైవేటు ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులకు భిన్నంగా ఏ బెనిఫిట్స్ వర్తించకుండా త్రిశంకుస్వర్గంలోకి నెట్టివేయబడ్డారు.

22 వేల మంది విద్యుత్ ఉద్యోగులను.. ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చినట్లుగా పే-స్కేల్, ప్రమోషన్లు, రిటైర్ మెంట్ బెనిఫిట్స్, పెన్షన్లు ఏవీ వర్తించడం లేదన్నారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ కార్మికుల సమస్యలను గుర్తించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

విద్యుత్ శాఖలో జరిగిన అవకతవకలు, అవినీతిపరులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవడం , గత ప్రభుత్వం వల్ల నష్టపోయిన డబ్బును రికవరీచేయడం ఎంత ముఖ్యమో విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడం అంతే ముఖ్యం అని స్పష్టం చేశారు.

22 వేల మంది విద్యుత్ కార్మికుల ఉద్యోగాలు రెగ్యులరైజ్ చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని, విద్యుత్ శాఖ మంత్రిని డిమాండ్ చేస్తున్నాం.

గత రెండేళ్ల క్రితం తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ధర్నా చేసిన 200 మంది ఆర్టిజన్లను విధుల నుంచి టర్మినేట్ చేసి, తిరిగి విధుల్లోకి తీసుకున్నారు.

అనంతరం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఉద్యోగులపై కొరడా ఝులిపిస్తామంటూ చెట్టుకొకరు, పుట్టకొకరుగా బదిలీ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా బాధిత 200 మంది విద్యుత్ ఉద్యోగులను స్వస్థలాల్లో ఉద్యోగాలు చేసుకునేలా బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.

## గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను సమర్థించుకునే ప్రయత్నం చేస్తున్నారు : కోదండరాం విమర్శలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నింటినీ సమర్థించుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం అన్నారు. భద్రాద్రి, యాదాద్రి పవర్ ప్లాంట్లు, ఛత్తీస్గఢ్ విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంపై జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ విచారణ జరుపుతోంది. ఇందుకోసం హైదరాబాద్ లోని బీఆర్కే భవన్లోని కమిషన్ కార్యాలయానికి కోదండరాంతో పాటు విద్యుత్ శాఖ అధికారి రఘు వచ్చారు. వారిద్దరి నుంచి కమిషన్ వివరాలు అడిగి తెలుసుకుంది.

అనంతరం కోదండరాం మీడియాతో మాట్లాడుతూ... ప్రజాసంక్షేమం కోసం ప్రభుత్వం తన అధికారాన్ని ఉపయోగించాలన్నారు. అభివృద్ధి అంటే ఒకరిద్దరికి లాభం చేయడం కాదన్నారు. గత ప్రభుత్వం తొందరపాటు చర్యల వల్ల ట్రాన్స్కో, జెన్కోలకు రూ.81 వేల కోట్ల అప్పులు అయ్యాయన్నారు. గత ఏడాది వరదలు వస్తే భద్రాద్రి ప్లాంటులో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేయాల్సి వచ్చిందన్నారు.

భవిష్యత్తులో గోదావరి వద్ద నీటి మట్టం పెరిగితే భద్రాద్రి ప్లాంటును కాపాడుకోగలమా? అని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు తలెత్తాయన్నారు. ఆ తప్పిదాలపై క్రిమినల్ చర్యలకు వెనుకాడవద్దని సూచించారు. అందరూ కూడా చట్టం ప్రకారమే నడుచుకోవాలన్నారు.

## ఈవీఎంలపై ఎలాన్ మస్క్ వ్యాఖ్య... స్పందించిన అద్దంకి దయాకర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: టెక్నాలజీ మార్పు వల్ల ఈవీఎంలను హ్యాక్ చేయవచ్చునని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేత అద్దంకి దయాకర్ అన్నారు. ఈవీఎంల వల్ల భారత ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు అన్నారు. ఈవీఎంల హ్యాకింగ్పై ఉన్నతస్థాయి విచారణ జరిపితే వాస్తవాలు బయటకు వస్తాయని వ్యాఖ్యానించారు. ఈసీ పనితీరుపై కూడా ఉన్నతస్థాయి విచారణ అవసరమని అభిప్రాయపడ్డారు. ఎలాన్ మస్క్ చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు దగ్గరగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. కాగా, ఈవీఎంలను నమ్మలేమని... అవి చాలా డేంజర్ అని... వాటితో కచ్చితమైన ఫలితాలైతే రావని ఎలాన్ మస్క్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై అద్దంకి దయాకర్ స్పందించారు.

## విచారణ అధికారికి ఎలాంటి ఉద్దేశాలు ఉండకూడదు : జగదీశ్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి:వివక్ష, ముందస్తు అభిప్రాయాలు లేకుండా విచారణ అధికారి విచారణ చేయాలన్న మాజీ మంత్రి జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు.విద్యుత్ ఒప్పందాలపై కమిషన్ ముందే పలు విషయాలు వెల్లడించిందని వ్యాఖ్యగత ప్రభుత్వానికి ఎలాంటి చెడు ఉద్దేశం లేదని ప్రజలకు అర్థమైందని కామెంట్ వివక్ష, ముందస్తు అభిప్రాయాలు లేకుండా ఏ విచారణ అధికారి అయినా విచారణ జరపాలని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. విద్యుత్ ఒప్పందాలకు సంబంధించిన విచారణ కమిషన్ పైన ఆయన స్పందించారు. విచారణ అధికారికి ఎలాంటి ఉద్దేశాలు ఉండకూడదని పేర్కొన్నారు. కానీ విద్యుత్ ఒప్పందాలపై విచారణ కమిషన్ ముందే పలు విషయాలను వెల్లడించిందన్నారు. విద్యుత్ ఒప్పందాల్లో తమ ప్రభుత్వానికి ఎలాంటి చెడు ఉద్దేశం లేదని ప్రజలకు అర్థమైందని తెలిపారు. తెలంగాణలోని విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకే ఒప్పందాలు చేసుకున్నామని ప్రజలు భావిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ వస్తే అంధకారమవుతుందని నాటి సమైక్యవాదులు భయపెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అన్ని అనుమానాలను పటాపంచలు చేస్తూ కేసీఆర్ హయాంలో ఇరవై నాలుగు గంటలు విద్యుత్ ఇచ్చామన్నారు.

## ఒక ఉపాధ్యాయునికి ఒకే పదోన్నతే కల్పించాలి!

● బహుళ పదోన్నతులతో ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం ● నిబంధనల ప్రకారమే పదోన్నతులు ఇవ్వాలి ● టిపిటిఎఫ్ డిమాండ్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పాఠశాల విద్యలో స్కూల్ అసిస్టెంట్ల పదోన్నతుల సీనియారిటీ ఫైనల్ జాబితాలు తయారీ అనంతరం ఒకటి కంటే ఎక్కువ సబ్జెక్ట్ లలో పదోన్నతుల అవకాశం ఉన్న వారు ఏ సబ్జెక్ట్ లో పదోన్నతి తీసుకొన తలచారో తెలువుతూ అండర్టేకింగ్ తీసుకోవాలని డైరెక్టర్ జిల్లా విద్యాశాఖాధికారులను ఆదేశించియున్నారు. డైరెక్టర్ తాము ఇచ్చిన ఆదేశాలకు భిన్నంగా ఒకటి కంటే ఎక్కవ సెబ్జెక్టులలో పదోన్నతులు ఇవ్వడాన్ని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి.పి.టి.యఫ్.) రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు వై. అశోక్ కుమార్ , పి. నాగిరెడ్డిలు తీవ్రంగా ఖండిస్తున్నారు.

పదోన్నతుల జాబితాలలోని అభ్యంతరాలపై అప్పీల్స్ తీసుకొన్న తర్వాత సమగ్ర సీనియారిటీ లిస్టుల విడుదల చేయకుండా, రోస్టర్ పాయింట్ల ప్రకారం జాబితాలు ప్రకటించకుండా , రాతపూర్వకంగా ఎలాంటి ఆదేశాలు ఇవ్వకుండా లిస్టుల తయారు చేయడం, ప్రకటించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒక ఉపాధ్యాయునికి ఒక పదోన్నతిని మాత్రమే ఇచ్చి , మొత్తం ఖాళీలు భర్తీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే భాషా పండితులు,పియిటి ల పోస్ట్ లు ఉన్నతీకరణ కంటే ముందు ఉన్న స్కూల్ అసిస్టెంట్ తెలుగు మరియు హిందీ, పి.డి. ఖాళీలను అర్హులైన యస్. జి.టి. లకు పదోన్నతి కల్పించడం ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ నాయకత్వం అవసరం

● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ● తెలంగాణలో బీఆర్ఎస్ బతికే ఉండాలని వ్యాఖ్య ● తన పార్టీని కాపాడుకోవడానికి కేసీఆర్ కృషి చేయాలని సూచన ● రేవంత్ రెడ్డి అన్ని పార్టీల సహకారంతో పాలన సాగించాలని సూచన



తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ నాయకత్వం అవసరమని... ఆ పార్టీ బతికే ఉండాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... తన పార్టీని కాపాడుకోవడానికి కేసీఆర్ కృషి చేయాలని సూచించారు.

తాము ప్రభుత్వంలో భాగమైనప్పటికీ ఉద్యమాలు, పోరాటాలు ఆపేది లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని పార్టీల సహకారంతో పాలన సాగించాలని సూచించారు.

ప్రధాని నరేంద్రమోదీపై కూనంనేని తీవ్ర విమర్శలు చేశారు. నరేంద్రమోదీ ప్రజాస్వామ్యాన్ని గౌరవించే వ్యక్తి కాదని ఆరోపించారు. పదవి కోసం దిగజారుతారన్నారు. 400 సీట్లు గెలుస్తామని చెప్పిన బీజేపీ ఇప్పుడు అధికారం కోల్పోయే దశకు చేరుకుందని ఎద్దేవా చేశారు. బీజేపీతో పాటు కాంగ్రెస్ పార్టీలు సిద్ధాంతాలు మరిచాయని విమర్శించారు. ఇతర పార్టీలను చేర్చుకుంటూ అధికారం చేజిక్కించుకున్నాయని ధ్వజమెత్తారు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన గంజి శ్రీనివాస్ నేత



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబును కలిసిన టిపిసిసి రివర్ సెల్ ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్ నేత. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును గంజి శ్రీనివాస్ నేత ఘనంగా సత్కరించారు. అనంతరం గంజి శ్రీనివాస్ నేత మాట్లాడుతూ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంచికి మారుపేరు మంచిని ఆస్వాదించే మంచితనం పరుల మేలుకోరే అజాతశత్రువు అని స్పష్టం చేశారు. నమ్మిన సిద్ధాంతం కోసం పరితపించే నాయకుడని కొనియాడారు. ఎంత ఎదిగిన ఊది గుండె నేపద్యమాయన తత్వమని పేర్కొన్నారు. నిరంతరం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృఎషి చేసిన దుద్దుల శ్రీధర్ బాబు ఆశించిన ఆశయం కోసం పని చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఆయనకు ఒక ప్రత్యేక స్థానం ఉందని ఈ సందర్భంగా తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరంతరం బడుగు వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృఎషి చేస్తారని ఆయన అన్నారు.

# ఝాన్సీ లక్ష్మీబాయిని ఆదర్శంగా తీసుకోవాలి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఝాన్సీ లక్ష్మీబాయి 166వ వర్ధంతి పురస్కరించుకొని జనసేన పార్టీ ఆఫీస్ లో జనసేన సీనియర్ నాయకులు ముమ్మా రెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ఝాన్సీ లక్ష్మీబాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఝాన్సీలక్ష్మీ బాయి స్ఫూర్తితో మహిళలు రాజకీయాల్లోకి రావాలని పిలువునిచ్చారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలువు ఇచ్చారు అని అన్నారు. రాజకీయ నాయకులు అంటే గొంతెసుకుని పడిపోవడం, నోటికొచ్చినట్లు తిట్టడం కాదని.. చదువుకున్న వాళ్ళు పాలనా పరమైన విధానపరమైన పాలసీలపై అవగాహన కలిగిన మహిళలు రాజకీయాల్లోకి రావాలని పిలువునిచ్చారు జనసేనాని. సాధారణ కుటుంబాల నుంచే అలాంటి మహిళలు వస్తారని పేర్కొన్నారు. రాజకీయాల్లో బాధ్యత కలిగిన మహిళా నాయకులు ఉండాలని తాను కోరుకుంటున్నట్లు చెప్పారు.

తల్లి వంటి మహిళలే జనసేన పార్టీకి స్ఫూర్తిదాయకం అని అన్నారు పవన్ కళ్యాణ్ అన్న మాటలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు మండలి దయాకర్, కొల్లా శంకర్, గాలి అనిత, శశిధ బేగం, సీనియర్ జర్నలిస్టు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.




# విశ్వంలో పెరుగుతున్న అణ్వాస్త్రాలు



**అభివృద్ధి చెందుతున్న దేశాలకూ వాటిపైనే నమ్మకం**

**తమ ఆయుధాలను మరింత ఆధునీకరిస్తున్న అణ్వస్త్ర సామర్థ్యమున్న తొమ్మిది దేశాలు**

**ప్రపంచవ్యాప్తంగా ఉన్న చాలా దేశాలు రక్షణ కోసం అణ్వాస్త్రాలనే నమ్ముకున్నాయని సిప్రి నివేదిక తెలిపింది. అభివృఎద్ధి చెందుతున్న దేశాలు కూడా అణ్వాయుధాలనే నమ్ముకున్నాయని స్టాక్ హోం ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్ తెలిపింది. దీనిపై సిప్రి ఇయర్ బుక్ 2024ని విడుదల చేసింది. అణ్వాస్త్ర సామర్థ్యమున్న తొమ్మిది దేశాలు తమ ఆయుధాలను మరింత ఆధునీకరిస్తున్నాయని సిప్రి నివేదిక తెలిపింది. మొత్తంగా 2024 నాటికి ప్రపంచ వ్యాప్తంగా 12,121 అణు ఆయుధాలు ఉన్నాయని తెలిపింది. వీటిలో 9,585 ఆయుధాలు సైనిక నిల్వ కేంద్రాల్లో ఉన్నట్లు తెలిపింది. ఇవన్నీ దాదావుగా అందుబాటులో ఉన్నట్లే. దాదావు 3,904 అస్త్రాలు క్షిపణులు, యుద్ధ విమానాల్లో అమర్చి సిద్ధంగా ఉన్నాయని వెల్లడించింది.**



దక్షిణాసియాలో భారత్-అమెరికా, చైనా-పాకిస్థాన్లు రెండు ప్రత్యర్థి కూటములుగా తలపడటానికి దారితీస్తుందని అగ్రరాజ్యం నిపుణులు భాష్యం చెబుతున్నారు. దీనితో భారత రక్షణ నిపుణులు ఏకీభవించడం లేదని సిప్రి వెల్లడించింది. అమెరికా తన భుజంపై తుపాకీ పెట్టి, చైనాపై కాల్పులు జరిపే పరిస్థితి ఏర్పడకూడదని భారత్ అభిలషిస్తోంది. కానీ, పాక్ భుజంపై చైనా తుపాకీ ఆన్చి, తనపై గురిపెట్టదనే భరోసా భారత్కు లేదు. ఈ అపనమ్మకం తొలగించుకోవాలంటే కేవలం చర్చలతోనే ఆగకూడదు.. అంతకుమించిన అడుగులు పడాలి!

ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి అగ్ర దేశాలన్నీ కూడా అణ్వాయుధాల మోహరింపులో పోటీ పడుతున్నాయి. ఈ మేరకు స్వీడిష్ థింక్ ట్యాంక్ స్టాక్హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ సంచలన విషయాలను ప్రచురించింది. సిప్రీ నివేదిక ప్రకారం, , రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనా, భారతదేశం, పాకిస్తాన్, ఉత్తర కొరియా, ఇజ్రాయెల్తో సహా తొమ్మిది అణ్వాయుధ దేశాలు తమ అణ్వాయుధాలను ఆధునీకరించడం కొనసాగించాయి. చాలా వరకూ కొత్త అణ్వాయుధ వ్యవస్థలను మోహరించాయి. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో ఇటీవలి కాలంలో అనిశ్చితులు పెరుగుతున్నాయి. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్- పాలస్తీనా యుద్ధం వంటివి ఆందోళనకు గురిచేస్తున్నాయి. అటు ఉత్తర కొరియా.. నిత్యం క్షిపణీ పరీక్షలతో ప్రపంచాన్ని బెంబెలెత్తిస్తూ ఉంటుంది. ఎప్పుడు ఘర్షణలు, యుద్ధం మాట వచ్చినా.. అణ్వాయుధాల వినియోగం పట్ల సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతుంటాయి. దేశాలన్నీ.. అణ్వాయుధాలను అడ్డంపెట్టుకుని బెదిరిస్తూ ఉంటాయి. ఇవి సర్వత్రా భయాందోళనలను సృాఎష్టిస్తూ ఉంటాయి.

**చైనాపైనే భారత్ ఫోకస్**

గతేడాదితో పోలిస్తే భారత్ చాలా స్వల్ప స్థాయిలో అణ్వాయుధాలను పెంచుకున్నట్లు సిప్రి తెలిపింది. భారత్, పాకిస్థాన్ ఇరు దేశాలు కొత్త అణ్వస్త్ర ప్రయోగ వ్యవస్థల అభివృాఎద్ధిని కొనసాగించాయని పేర్కొంది. భారత్ మాత్రం చైనాలో ఏ మూలకైనా ప్రయోగించగల ఆయుధాలపై దృాఎష్టి సారించిందని పేర్కొంది. పాక్ ప్రధానంగా భారత్ను నిలువరించేందుకు వీలుగా అణ్వస్త్ర విధానాన్ని కొనసాగిస్తోందని తెలిపింది. హమాస్తో యుద్ధం వేళ ఇజ్రాయెల్ తమ అణ్వస్త్ర సామర్థ్యాన్ని పెంచుకోంటుందని తెలుస్తోంది. డిమోనాలో ఉన్న ప్లుటోనియం ఆధారిత రియాక్టర్ను అప్గ్రేడ్ చేస్తున్నట్లు తెలిపింది. ఇప్పటివరకు ఇజ్రాయెల్ ఎప్పుడూ తమ వద్ద అణ్వాయుధాలు ఉన్నట్లు అధికారికంగా ప్రకటించలేదు.





**భారత్ వద్ద ఎక్కువ అణ్వాయుధాలు**

పాకిస్థాన్ కంటే భారత్ వద్ద ఎక్కువ అణ్వాయుధాలు ఉన్నాయని, చైనా తన అణ్వాయుధాలను 2023 జనవరిలో 410 వార్ హెడ్ల నుంచి 2024 జనవరి నాటికి 500కు విస్తరించిందని స్వీడన్ థింక్ ట్యాంక్ స్టాక్హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (సిప్రీ) సోమవారం ఒక నివేదికలో తెలిపింది. 2023 జనవరిలో 410 వార్ హెడ్లుగా ఉన్న చైనా అణ్వాయుధాలు 2024 జనవరి నాటికి 500కు పెరిగాయని, రానున్న కాలంలో ఇది మరింత పెరుగుతుందని సిప్రీ తన విశ్లేషణలో పేర్కొంది. అమెరికా, రష్యా, యూకే, ఫ్రాన్స్, చైనా, భారత్, పాకిస్థాన్, ఉత్తర కొరియా, ఇజ్రాయెల్ సహా తొమ్మిది అణ్వాయుధ దేశాలు.. తమ అణ్వాయుధాలను ఆధునీకరించడం కొనసాగించాయి. వాటిలో చాలా దేశాలు.. 2023లో కొత్త అణ్వాయుధ ఆయుధాల వ్యవస్థలను మోహరించాయి.

**ఉద్రిక్తతలు నెలకొన్నా..**

లద్దాఖ్లో గత ఏడాది నుంచే భారత్, చైనాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నా, రెండు దేశాలు ఏ దశలోనూ అణ్వస్త్రాల కోసం ప్రయత్నించలేదు. ఉభయ దేశాల అణ్వస్త్ర బలగాల అధికారులు రహస్య సమావేశాలు జరపడం కానీ, రాజకీయ నాయకులు అణు యుద్ధ హెచ్చరికలు జారీచేయడం కానీ జరగలేదు. ఉభయ దేశాల్లో ఇలాంటి ప్రమాదం గురించి చర్చలూ లేవు. దీనికి కారణం- తమకుతాముగా మొట్టమొదట అణ్వస్త్ర ప్రయోగానికి దిగకూడదన్న విధానమే. పాకిస్థాన్కు అలాంటి పట్టింపులేమీ లేవు. భారత్తో నేరుగా తలపడి నెగ్గలేమనే ఉద్దేశంతో అణ్వస్త్ర బెదిరింపులకు దిగుతుంటుంది. ఇలాంటి ప్రమాదకర విధానానికి భారత్, చైనా బహుదూరం. ఇతర దేశాలు తమను అణ్వస్త్ర పరంగా బెదిరించకుండా నిలువరించేందుకే అణు ఆయుధాలను సమకూర్చుకున్నాయే తప్ప తామే దాడులకు పాల్పడే ఆలోచన లేదు. అందుకే ఈ విషయంలో సంయమనం, స్థిరత్వాలకు ప్రాధాన్యం ఇస్తున్నాయి.

**అరిహంత్ జలాంతర్గామితో..**

అమెరికా, రష్యా కూటముల మధ్య మొదటి నుంచీ ఇలాంటి సంయమనం లేదు. ఈ అవగాహనా లోపం వల్లే పాశ్చాత్య నిపుణులు తరచూ భారత్, చైనా అణు యుద్ధ ప్రమాదం గురించి హెచ్చరికలు, విశ్లేషణలు జారీ చేస్తూ ఉంటారు. లద్దాఖ్ ఘర్షణల సందర్భంగా భారత్ అణు దాడి చేయగల విమానాలను చైనా సరిహద్దుకు తరలించిందని, అణ్వస్త్ర ప్రయోగ సామర్థ్యం కలిగిన అరిహంత్ జలాంతర్గామిని సముద్రంలోకి పంపిందని పాశ్చాత్య సైనిక నిపుణులు పేర్కొన్నారు. భారత్ అణు ఆయుధాలను అన్నివేళలా క్షిపణులు, బాంబర్ విమానాలు, జలాంతర్గాములకు అమర్చి ఉంచదు.

విడివిడిగా ఉండే అణ్వస్త్రాలు, ప్రయోగ వాహనాలను అవసరమైనప్పుడు మాత్రమే ఒకచోటికి చేరుస్తుంది. వాటి ప్రయోగంపై పటిష్ఠ నియంత్రణ వ్యవస్థను ఏర్పరచుకొంది. ఈ విషయం చైనాకూ తెలుసు. అందుకే, మన యుద్ధ విమానాలు, జలాంతర్గాముల కదలికలకు ప్రతిగా తానూ మోహరింపులకు దిగలేదు. అయితే, అణ్వాయుధాల విషయంలో జాగ్రత్తలపై భారత్, చైనా తరచూ చర్చించుకొంటూ, పరస్పరం విశ్వాసం పెంపొందించుకోవాలనేది నిపుణుల సూచన.

**అపనమ్మకం తొలగాలి**

దక్షిణాసియాలో పాక్ను అడ్డుపెట్టుకుని అస్థిరత సృాఎష్టించడానికి చైనా ప్రయత్నిస్తోందని అగ్రరాజ్యం భావిస్తుంటే, తనను అస్థిర పరచడానికే క్వాడ్, ఇండో పసిఫిక్ పేరిట అమెరికా హడావుడి చేస్తోందని డ్రాగన్ రుసరుసలాడుతోంది. పాకిస్థాన్కు చైనా సైనికంగా, ఆర్థికంగా అండదండలు ఇవ్వడం, ఆర్థిక నడవాను నిర్మించడాన్ని భారత్, అమెరికా అనుమానంగా చూస్తున్నాయి. ఇదంతా చివరికి



### ఏదేశంలో ఎన్ని అణ్వాస్త్రాలున్నాయంటే...



ప్రపంచంలో అతిపెద్ద దేశమైన రష్యాలో అత్యధికంగా 5,899 అణ్వస్త్రాలు (అణుబాంబులు) ఉన్నాయని అంచనా. తర్వాత అందరూ ఊహించినట్లుగానే అమెరికా ఉంది. ఈ దేశంలో 5,244 న్యూక్లియర్ వార్హెడ్స్ ఉన్నట్లు అంచనా.

3వ స్థానంలో చైనా నిలిచింది. ఈ దేశం 410 అణుబాంబులను సిద్ధంగా ఉంచుకుందని సమాచారం. ఆయుధాలను అమ్ముకునే ఫ్రాన్స్ 4వ స్థానంలో ఉంది. ఈ దేశంలో 290 అణుబాంబులు ఉన్నాయని తెలుస్తోంది.

5వ స్థానంలోని బ్రిటన్ కూడా భారీగా అణుబాంబులను కూడబెట్టింది. ప్రస్తుతం 225 ఉన్నాయని అంచనా. ఉగ్రవాదులకు అడ్డాగా ఉండే పాకిస్థాన్ 6వ స్థానంలో ఉంది. ఈ దేశంలో 170 అణుబాంబులు ఉన్నాయంటున్నారు.

పాకిస్థాన్, చైనా వల్ల 7వ స్థానంలో ఉన్న ఇండియా?కూడా అణ్వస్త్రాలను పెంచుకుంది. భారత్ దగ్గర 164 న్యూక్లియర్ వార్హెడ్స్ ఉన్నాయని అంచనా.

అత్యాధునిక ఆయుధాల తయారీలో ముందుండే ఇజ్రాయెల్.. 90 అణ్వస్త్రాలతో 8వ స్థానంలో ఉందని అంచనా. అమెరికాను సవాలు చేస్తున్న ఉత్తర కొరియా 9వ స్థానంలో ఉంది. ఈ దేశంలో 30 అణ్వస్త్రాలు ఉన్నట్లు అంచనా. ఈ దేశాలేవీ తమ రక్షణ సంబంధ అంశాలపై పూర్తి వివరాల్ని బయటపెట్టట్లేదు. అందువల్ల వీటి దగ్గర అణ్వస్త్రాలు నిజంగా ఎంత ఉన్నాయి అనేది ఎవరికీ పూర్తిగా తెలియదు.



### సిప్రీ నివేదిక ప్రకారం..



పాకిస్తాన్ కంటే భారత్లో ఎక్కువ అణ్వాయుధాలు ఉన్నాయి సిప్రి తెలిపింది. అయితే చైనా కూడా ఏమాత్రం తగ్గడం లేదట. జనవరి 2023 నాటికి చైనా వద్ద 410 అణ్వాయుధాలుండగా... ఈ ఏడాది 2024 నాటికి 500కి విస్తరించిందట. ఈ మేరకు స్టాక్హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, స్వీడిష్ థింక్ ట్యాంక్ సోమవారం నివేదిక వెలువరించింది.

చైనా వద్ద అణ్వాయుధాలు జనవరి 2023లో 410 ఉండేవి. 2024 జనవరి నాటికి ఆ సంఖ్య 500కి పెరిగింది. చైనా ఇలా తన అణుశక్తిని పెంచుకుంటూ పోతోంది.

యూఎస్, రష్యా, యూకే, ఫ్రాన్స్, చైనా, భారత్, పాకిస్తాన్, ఉత్తర కొరియా, ఇజ్రాయెల్ దేశాలు తమ అణ్వాయుధాల ఆధునీకరణను కొనసాగిస్తున్నాయి. ఈ తొమ్మిది దేశాలు వాటి అణ్వాయుధ వ్యవస్థలను అభివృాఎద్ధి చేసుకున్నాయి. అధునాతన అణ్వాయుధ వ్యవస్థలను మోహరించాయి.

ఈ ఏడాది జనవరి నాటికి భారత్ ఉన్న అణ్వాయుధాల 172 కాగా, పాకిస్థాన్లో 170 ఉన్నాయి. ఈ ప్రకారం చేస్తూ భారత్ 2023లో తన అణుశక్తిని కాస్త విస్తరించినట్లు తెలుస్తోంది. భారత్తో పాటు పాక్ కూడా 2023లో కొత్త రకాల న్యూక్లియర్ డెలివరీ సిస్టమ్లను అభివృాఎద్ధి చేయడం కొనసాగించింది. భారత అణ్వస్త్రాలను నిరోధించడంపై పాక్ ప్రధాన దృాఎష్టి పెడితే... భారత్ మాత్రం భిన్నంగా ఆలోచిస్తోంది. చైనా అంతటా లక్ష్యాలను చేరుకోగల సామర్థ్యంతో సహా సుదూర-శ్రేణి ఆయుధాలపై భారత్ దృాఎష్టిపెట్టింది. రష్యా, యూఎస్కు చెందిన దాదావు 2,100 బాలిస్టిక్ క్షిపణులను భారత్ హై ఆపరేషన్ అలెర్ట్లో ఉంచింది. మొత్తం ప్రపంచ దేశాలన్నిటి వద్ద ఉన్న అణ్వాయుధాల్లో రష్యా, యూఎస్ వద్దే దాదావు 90 శాతం ఉన్నాయి. జనవరి 2023 నాటి కంటే దాదావు 36 వార్హెడ్లను రష్యా మోహరించినట్లు అంచనా. చైనా వద్ద కూడా అణు వార్హెడ్ల నిల్వ ఉన్నప్పటికీ రష్యా, అమెరికా నిల్వల కంటే అది చాలా తక్కువగా ఉంటుందని అంచనా.

రెడీగా 2,100 ఆయుధాలుగతేడాదితో పోలిస్తే.. అణ్వాయుధాల సంఖ్య 60 వరకు పెరిగింది. దాదావు 2,100 ఆయుధాలను ఏ క్షణమైనా ప్రయోగించేలా అత్యంత అప్రమత్తతతో ఉంచినట్లు నివేదిక స్పష్టం చేసింది. అవన్నీ రష్యా, అమెరికాకు చెందినవేనని తెలిపింది. తొలిసారి చైనా సైతం అణ్వస్త్రాలను రెడీగా ఉంచడాన్ని గమనించామంది. 90 శాతం రష్యా, అమెరికాకు చెందినవేనని సిప్రి నివేదిక వెల్లడించింది. అయితే, రష్యా మాత్రం ప్రయోగానికి సిద్ధంగా ఉంచిన అణ్వాయుధాల సంఖ్యను పెంచుకున్నట్లు వివరించింది. ప్రపంచంలో చైనా అత్యంత వేగంగా తమ అణ్వస్త్రాల సంఖ్యను పెంచుకుంటోందని సిప్రి కీలక అధికారి హాన్స్ క్రిస్టెన్సెన్ తెలిపారు. చైనా దగ్గర గతంలో 410 ఆయుధాలు ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య 500 వరకు చేరినట్లు పేర్కొన్నారు.

## దారుణం.. టీమిండియా కోచ్ పదవికి ఒక్కరే దరఖాస్తు!

ప్రతిష్ఠాత్మక క్రికెట్ బోర్డు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) చేసిన టీమిండియా కోచ్ ప్రకటనకు ఆదరణ కరువైంది. భారత జట్టు కోచ్ పదవిపై దిగ్గజాలు, మాజీ క్రికెటర్లు ఆసక్తి చూపట్లేదు. ఇతర బోర్డుల కంటే జీతభత్యాలు, అలవెన్సు ఎక్కువగా ఇస్తున్నా ఎవరూ ముందుకు రాకపోవడం గమనార్హం. తీవ్ర ఒత్తిడిని ఎదుర్కోలేక కొందరు, తక్కువ పనితో ఎక్కువ ఆదాయం వచ్చే ఫ్రాంచైజీ క్రికెట్తో మరికొందరు కోచ్ పదవికి దరఖాస్తు చేయలేదు.కేవలం గౌతమ్ గంభీర్ మాత్రమే కోచ్ పదవికి దరఖాస్తు చేసుకున్నాడని తెలుస్తోంది. దీంతో గంభీర్ ఎంపిక ఇక లాంఛనమే. అయితే గంభీర్ను మంగళవారం మధ్యాహ్నం క్రికెట్ అడ్వైజరీ కమిటీ ఇంటర్వ్యూ చేయనుంది. జూమ్ కాల్ ద్వారా గంభీర్తో కమిటీ మాట్లాడనుంది. కమిటీలో అశోక్ మల్హోత్రా, జతిన్ పరంజపే, సులక్షణ నాయక్లు ఉన్నారు. క్రికెట్ అడ్వజయరీ కమిటీ టీమిండియా కోచ్తో పాటు సెలక్టర్ను ఎంపిక చేసే పనిలో ఉంది. సలీల్ అంకోలా స్థానంలో మరో సెలక్టర్ భర్తీ చేయనుంది. ప్రస్తుత చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్తో పాటు అంకోలా వెస్ట్ జోన్కు చెందినవారు. కాబట్టి కొత్తగా ఎంపిక చేసే సెలక్టర్ను నార్త్ జోన్ నుంచి ఎంచుకునే అవకాశాలు ఉన్నాయి.

ఇక టీమిండియా కోచ్ పదవి విషయానికొస్తే.. రాహుల్ ద్రవిడ్ స్థానంలో కొత్త కోచ్ను ఎంపిక చేయడానికి మే వరకు బీసీసీఐ అభ్యర్థుల నుంచి దరఖాస్తు కోరింది. ద్రవిడ్ వారసుడిగా ఆస్ట్రేలియన్లు రికీ పాంటింగ్, జస్టిన్ లాంగర్ పేర్లు తొలుత వినిపించాయి. కానీ దేశవాళీ క్రికెట్పై లోతైన అవగాహన ఉన్నవాళ్లే కోచ్గా ఎంపిక చేస్తామని బీసీసీఐ ప్రధాన కార్యదర్శి జై షా పేర్కొనడంతో ఆ వార్తలకు బ్రేక్లు పడ్డాయి. కాగా, టీ20 వరల్డ్ కప్ ముగిసిన తర్వాత రాహుల్ ద్రవిడ్ కోచ్ పదవి నుంచి తప్పుకుంటాడు.కొత్తగా బాధ్యతలు అందుకునే టీమిండియా కోచ్ 2027 డిసెంబర్ 31 వరకు బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది.



### ఎంపీ టికెట్ వదులుకున్నందుకు
# టీమిండియా హెడ్ కోచ్ పదవి?

భారత్లో రాజకీయ జోక్యం లేని రంగం లేదని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. దేశంలోని ప్రతీ వ్యవస్థపై రాజకీయ నాయకుల ప్రభావం ఉంది. క్రీడా రాజకీయాల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆటలకు ఏ మాత్రం సంబంధంలేని రాజకీయ నాయకులు ఆయా ఫెడరేషన్ల అధ్యక్షులుగా కొనసాగుతూ ఉంటారు.వాస్తవానికి ఏ క్రీడల్లోనైనా రాజకీయ జోక్యం ఉండరాదు. భారత్లో మాత్రం ప్రతీ క్రీడా ఫెడరేషన్ను రాజకీయ నాయకులే నడిపిస్తూ ఉంటారు. ఈ దేశం ఓ మతంలా భావించే క్రికెట్లోనూ అదే పరిస్థితి. అధికారంలో ఉన్న పార్టీ నాయకులు కీలక పదవులు చేపడుతారు. వారికి నచ్చిన ఆటగాళ్లే కెప్టెన్లుగా.. కోచ్లుగా.. సెలెక్టర్లుగా కొనసాగుతారనే ఆరోపణలు తరుచుగా వస్తూనే ఉంటాయి.

జై షాదే ఆధిపత్యం..

క్రికెట్కు ఏ మాత్రం సంబంధం లేని జై షా.. భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ)ని పాలిస్తున్నాడు. పేరుకు సెక్రటరీనే అయినా.. పూర్తి ఆధిపత్యం ఆయనదే. గతంలో బీసీసీఐ అధ్యక్షుడే భారత క్రికెట్ను నడిపించేవారు. కానీ జై షా ఎంట్రీతో బీసీసీఐలోని పాలనా వ్యవహారం పూర్తిగా మారిపోయింది.

బీసీసీఐ ప్రెసిడెంట్గా సౌరవ్ గంగూలీ ఉన్నన్ని రోజులు కొంత ఆయన కంట్రోల్ ఉంది. కానీ తనకు అడ్డుగా ఉన్న గంగూలీని తప్పించిన జై షా బీసీసీఐ సెక్రటరీగా భారత క్రికెట్ను పాలిస్తున్నాడు. తన తండ్రి, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అండదండలతో పవర్ఫుల్ మ్యాన్గా బోర్డును నడిపిస్తున్నాడు.

గంభీర్ నియామకం వెనుక రాజకీయం

టీమిండియా తదుపరి హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ను నియమించారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రస్తుత హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ పదవి కాలం ఈ టీ20 ప్రపంచకప్ 2024తో ముగియనుండటంతో బీసీసీఐ కొత్త కోచ్ ఎంపిక ప్రక్రియను చేపట్టింది. దరఖాస్తులను కూడా ఆహ్వానించింది. దరఖాస్తుల గడువు ముగిసినా.. కొత్త కోచ్ ఎంపికకు సంబంధించి ఎలాంటి అప్డేట్ ఇవ్వలేదు. కానీ తమకు అనుకూలమైన జర్నలిస్ట్లతో వరుసగా లీక్స్ ఇస్తోంది. తాజాగా టీమిండియా హెడ్ కోచ్ పదవికి గంభీర్ ఒక్కరే దరఖాస్తు చేసుకున్నాడనే వార్త అందర్నీ విస్మయపరుస్తోంది. టీమిండియా హెడ్ కోచ్ పదవి కోసం ఒక్కరే దరఖాస్తు చేసుకోవడం ఏంటనే సందేహాలు కలుగుతున్నాయి. బీసీసీఐ అధికారికంగా వెల్లడించినా.. బోర్డు నుంచి వచ్చిన లీక్గా అర్థమవుతోంది.

బీజేపీ టికెట్ వదులుకున్నందుకు

గత నెల రోజులుగా తమకు అనుకూలమైన మీడియాలో టీమిండియా హెడ్ కోచ్గా గౌతమ్ గంభీరే సరైనోడనే అభిప్రాయం కలిగేలా ప్రచారం చేస్తున్నట్లు అనిపిస్తోంది. గంభీర్ బీజేపీ పార్టీకి చెందిన మాజీ ఎంపీ. ఈస్ట్ ఢిల్లీ నుంచి ఆయన 2019 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ నుంచి గెలుపొందాడు. 2024 పార్లమెంట్ ఎన్నికలకు ముందు గంభీర్.. కేకేఆర్ మెంటార్గా బాధ్యతలు చేపట్టాడు.

కేకేఆర్ కోసం పోటీ నుంచి తప్పుకుంటున్నానని గంభీర్ ప్రకటించాడు. అయితే గంభీర్ను బీజేపీ అధిష్టానమే తప్పించిందనే ప్రచారం అప్పట్లో జోరుగా సాగింది. హర్షా మల్హోత్రా కోసం గంభీర్ను బీజేపీ అధిష్టానం తప్పించింది. ఢిల్లీ బీజేపీ జనరల్ సెక్రటరీగా ఉన్న ఆయనకు టికెట్ ఇచ్చి గెలిపించిన బీజేపీ అధిష్టానం కేంద్ర సహాయమంత్రి పదవి కూడా ఇచ్చింది. ఢిల్లీలో అధికారం చేపట్టడే లక్ష్యంగా ఈ మార్పులు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. టికెట్ వదులుకున్నందుకు గంభీర్కు టీమిండియా హెడ్ కోచ్ పదవి ఆఫర్ చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ ఆఫర్లో భాగంగానే అతన్ని నేరుగా టీమిండియా హెడ్ కోచ్గా నియమిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. తాజాగా గంభీర్ అమిత్ షాను కలవడం ఈ ప్రచారానికి బలం చేకూరుస్తోంది.

### ఐసీసీతో ఇదే లొల్లి..
# సాకులుగా చెప్పట్లేదు



టీ20 వరల్డ్ కప్లో సూపర్-8 మ్యాచ్లకు భారత్ సిద్ధమైంది. లీగ్ దశను వరుస విజయాలతో హోరెత్తించిన టీమిండియా తదుపరి దశలో కఠినమైన ప్రత్యర్థులతో తలపడనుంది. అయితే సూపర్ పోరుల షెడ్యూల్ భారత జట్టుకు విశ్రాంతి లేకుండా చేస్తోంది. చివరి రెండు మ్యాచ్లకు కేవలం ఒక్క రోజు మాత్రమే విరామం ఉంది.ఆ ఒక్క రోజులోనే టీమిండియా తదుపరి మ్యాచ్ కోసం ప్రయాణం చేయాల్సి ఉంది. దాంతో పాటు విశ్రాంతి తీసుకుని స్ట్రాంగ్ టీమ్ అయిన ఆస్ట్రేలియాతో పోరుకు సిద్ధమవ్వాలి. 24 గంటల సమయంలో ఈ పని అంతా భారత ఆటగాళ్లు ఎలా చేస్తారనేదే అసలు ప్రశ్న. దీంతో షెడ్యూల్ చేసిన ఐసీసీని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ పరోక్షంగా విమర్శించాడు. బిజీ షెడ్యూల్ అయినప్పటికీ ఎలాంటి సాకులు చెప్పమని, ఉత్తమ ప్రదర్శన ఇవ్వడానికే ప్రయత్నిస్తామని అన్నాడు. "సూపర్-8లో ప్రత్యేకంగా ఆడాలని జట్టు ఉవ్విళ్లూరుతోంది. టోర్నమెంట్లో రెండో దశను ఆరంభించడానికి ఇది మంచి మార్గం. ప్రతిఒక్కరూ ప్రత్యేకంగా అత్యుత్తమ ఆటను కనబర్చాలని శ్రమిస్తున్నారు. ప్రాక్టీస్ సెషన్స్లో తమ ఆటను మెరుగుపర్చుకోవడం కోసం చెమటోడుస్తున్నారు. ప్రతి సెషన్లో ఓ కొత్త నైపుణ్యాన్ని నేర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే ఆఖరి లీగ్ (కెనడా) మ్యాచ్ పూర్తయిన నాలుగు రోజుల తర్వాత తొలి సూపర్ పోరు ఆడాల్సి ఉంది" "ఆ తర్వాత రెండు మ్యాచ్లు మూడు నుంచి నాలుగు రోజుల వ్యవధిలోనే ఉన్నాయి. ఇది కాస్త హడావుడిగా ఉంది. కానీ మేం వాటిని అలవాటు చేసుకున్నాం. మేం ఎంతో ట్రావెల్ చేస్తూ ఆడాం. ఇవి కారణాలుగా సాకులు చెప్పాలనుకోవట్లేదు. ఇక్కడ మేం ఎన్నో గేమ్లు ఆడాం. జట్టుకు అవసరమయ్యేలా సత్తాచాటడానికి ఆటగాళ్లు సిద్ధమవుతున్నారు. సూపర్-8 స్టేజ్ కోసం ఆటగాళ్లంతా ఎంతో ఉత్సాహంతో ఎదురుచూస్తున్నారు" అని రోహిత్ శర్మ చెప్పాడు.

టీమిండియా సూపర్-8 మ్యాచ్ల షెడ్యూల్

జూన్ 20: భారత్ వర్సెస్ అఫ్గానిస్థాన్ (బార్బడోస్- రాత్రి 8 గంటలకు)

జూన్ 22: భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ (ఆంటిగ్వా- రాత్రి 8 గంటలకు)

జూన్ 24: భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా (లూసియా- రాత్రి 8 గంటలకు)

## తొలి రౌండ్‌లోనే వైదొలగడానికి వాళ్లే కారణం!




టీ20 వరల్డ్ కప్-2024లో అంచనాలు తలకిందులయ్యాయి. న్యూజిలాండ్, పాకిస్థాన్ వంటి బలమైన జట్లు సూపర్-8కు అర్హత సాధించలేకపోయాయి. అమెరికా, బంగ్లాదేశ్ తదుపరి దశకు దర్జాగా క్వాలిఫై అయ్యాయి. టీ20 ప్రపంచకప్ చరిత్రలో కివీస్ తొలి రౌండ్లోనే నిష్క్రమించడం ఇదే తొలిసారి. గ్రూప్-సీలో ఉన్న న్యూజిలాండ్ను వెనక్కినెట్టి వెస్టిండీస్, అఫ్గానిస్థాన్ ముందుకు సాగాయి. అయితే వరల్డ్ కప్లో తొలి రౌండ్లోనే తమ జట్టు నిష్క్రమించడానికి గల కారణాలను కేన్ విలియమ్సన్ వివరించాడు. పసికూన పపువా న్యూ గినియాపై విజయానంతరం మాట్లాడాడు. ట్రిండాడ్ వేదికగా జరిగిన మ్యాచ్లో న్యూజిలాండ్ ఆల్రౌండ్ షోతో విజృంభించి ఏడు వికెట్ల తేడాతో గెలిచింది.మొదట బ్యాటింగ్ చేసిన పపువా న్యూ గినియా 19.4 ఓవర్లలో 78 పరుగులకే కుప్పకూలింది. చార్లెస్ అమిని (17; 25 బంతుల్లో, 2 ఫోర్లు) టాప్ స్కోరర్.

న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్లు నిప్పులు చెరిగే బంతులతో ప్రత్యర్థి బ్యాటర్లను వణికించారు. ఫెర్గూసన్ నాలుగు ఓవర్లు మెయిడిన్ చేసి మూడు వికెట్లు పడగొట్టాడు. సౌథీ (2/11), ట్రెంట్ బౌల్ట్ (2/14), సోధి (2/29) తలో రెండు వికెట్లతో సత్తాచాటారు. అనంతరం ఛేదనకు దిగిన కివీస్ 12.2 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. డెవాన్ కాన్వే (35; 32 బంతుల్లో, 2 ఫోర్లు, 3 సిక్సర్లు) రాణించాడు. కేన్ విలియమ్సన్ (18 నాటౌట్; 17 బంతుల్లో, 2 ఫోర్లు), డారిల్ మిచెల్ (19 నాటౌట్; 12 బంతుల్లో, 3 ఫోర్లు) అజేయంగా నిలిచారు.

కాగా, విజయానంతరం కేన్ విలియమ్సన్ మాట్లాడుతూ.. వెస్టిండీస్, అఫ్గానిస్థాన్ పిచ్ పరిస్థితులను గొప్పగా అర్థం చేసుకుని తమపై విజయం సాధించాయని తెలిపాడు. ఆ రెండు జట్ల చేతిలో ఓటమి తమ కొంపముంచిందని అన్నాడు. ట్రెంట్ బౌల్ట్ తన చివరి వరల్డ్ కప్ అని ప్రకటించడం ఎంతో బాధగా ఉందని విలియమ్సన్ అన్నాడు. "ఏ టోర్నీమెంట్కు బరిలోకి దిగినా సత్తాచాటడానికే ప్రయత్నిస్తుంటాం. మేం మొదట రెండు సవాలైన జట్లను, ఇక్కడి పరిస్థితులపై అవగాహన ఉన్న అఫ్గానిస్థాన్, వెస్టిండీస్తో తలపడ్డాం"

"ప్రతి టోర్నమెంట్ ముగింపుగా కొన్ని పరిణామాలు చోటు చేసుకుంటాయి. ట్రెంట్ బౌల్ట్కు ఇదే తన చివరి ఐసీసీ టోర్నీ. అతడు వెళ్లిపోవడం చాలా బాధగా ఉంది. కానీ అంతర్జాతీయ క్రికెట్ అంటే స్వభావం ఇలానే ఉంటుంది. బౌల్ట్ ఎంతో శ్రమించాడు. ఎలా ఆడాలో స్పష్టమైన అవగాహనతో ఉంటాడు. మాకు మంచి ఆరంభాలు అందించాడు. ఐసీసీ టోర్నీల్లో, జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు" అని కేన్ విలియమ్సన్ అన్నాడు.

## భారత స్టార్ బ్యాటర్‌కు గాయం.. సూపర్-8 మ్యాచ్‌లకు దూరం!




టీ20 వరల్డ్ కప్-2024లో లీగ్ స్టేజ్ ముగిసింది. రేపటి నుంచి సూపర్-8 పోరు ప్రారంభం కానుంది. అయితే ఈ కీలక సమయంలో టీమిండియా బిగ్ షాక్ తగిలింది. ప్రపంచ నంబర్ వన్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్కు గాయమైంది. నెట్స్లో ప్రాక్టీస్ చేస్తుండగా సూర్య చేతికి బంతి బలంగా తాకింది. వెంటనే ప్రాక్టీస్ నుంచి సూర్య వైదొలిగాడు.

సూర్య గాయం తీవ్రత గురించి బీసీసీఐ ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే ప్రపంచకప్ సుదీర్ఘంగా సాగనుండటంతో సూర్య విషయంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోకూడదని బీసీసీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది. సూర్యకు మోస్తారు గాయమైనా తొలి సూపర్-8 పోరుకు విశ్రాంతి ఇవ్వాలని చూస్తోంది. ఒంటి చేత్తో మ్యాచ్ను మలుపు తిప్పే సూర్య కీలక సూపర్ మ్యాచ్లకు దూరమవ్వడం భారత్కు ప్రతికూలాంశమే.

ఐర్లాండ్, పాకిస్థాన్తో జరిగిన మ్యాచ్లో సూర్య విఫలమైనప్పటికీ అమెరికాతో జరిగిన మ్యాచ్లో అజేయ అర్ధశతకంతో తిరిగి ఫామ్ను అందుకున్నాడు. ఐర్లాండ్ పోరులో కేవలం రెండు పరుగులకే, పాకిస్థాన్ జరిగిన మ్యాచ్లో ఏడు పరుగులకే ఔటయ్యాడు. కానీ అమెరికా పోరులో తన శైలికి భిన్నంగా నిదానంగా ఆడుతూ జట్టును విజయతీరాలకు చేర్చాడు. వెస్టిండీస్లోని పిచ్లు కూడా స్లోగానే ఉంటాయి.

గాయం కారణంగా సూర్య సూపర్-8 మ్యాచ్లకు దూరమైతే యశస్వీ జైస్వాల్ తుది జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. రోహిత్ శర్మతో పాటు జైస్వాల్ ఇన్నింగ్స్ ప్రారంభించే ఛాన్సు ఉంటాయి. లీగ్ స్టేజ్లో రోహిత్తో పాటు విరాట్ కోహ్లి ఓపెనర్గా బరిలోకి దిగిన విషయం తెలిసిందే. అయితే కోహ్లి మూడు మ్యాచ్లోనూ నిరాశపరిచాడు. ఐర్లాండ్పై ఒక్క పరుగు, పాకిస్థాన్పై నాలుగు పరుగులు, అమెరికా మ్యాచ్లో డకౌటయ్యాడు. ఈ నేపథ్యంలో కోహ్లి నెట్స్లో తీవ్రంగా సాధన చేస్తున్నాడు. సోమవారం సూర్యతో కలిసి చెమటోడ్చాడు.

కాగా, సూపర్-8 స్టేజ్లో గ్రూప్-1లో ఉన్న భారత్.. అఫ్గానిస్థాన్తో తమ తొలి మ్యాచ్ ఆడనుంది.

గురువారం బార్బడోస్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఆ తర్వాత శనివారం ఆంటిగ్వా వేదికగా బంగ్లాదేశ్తో, సెయింట్ లూసియా వేదికగా సోమవారం ఆస్ట్రేలియాతో తలపడనుంది.

## ఆఫ్ఘనిస్థాన్‌పై వెస్టిండీస్ సంచలన విజయం



వెస్టిండీస్ ఆల్రౌండ్ షోతో అదరగొట్టింది. అఫ్గానిస్థాన్ను చిత్తుగా ఓడించి అజేయంగా సూపర్-8కు దూసుకెళ్లింది. సెయింట్ లూసియా వేదికగా మంగళవారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్లో అఫ్గాన్పై విండీస్ 104 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. నికోలస్ పూరన్ (98; 53 బంతుల్లో, 6 ఫోర్లు, 8 సిక్సర్లు) విధ్వంసం సృష్టించడంతో మొదట వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో అయిదు వికెట్లకు 218 పరుగులు చేసింది.

ఓపెనర్ జాన్సన్ చార్లెస్ (43; 27 బంతుల్లో, 8 ఫోర్లు) రాణించారు. కెప్టెన్ పావెల్ (26; 15 బంతుల్లో, 1 ఫోర్, 2 సిక్సర్లు), షై హోప్ (25; 17 బంతుల్లో, 2 సిక్సర్లు) దూకుడుగా ఆడారు. గుల్బాదిన్ నైబ్ (2/14) రెండు వికెట్లు, నవీనుల్ హక్ (1/41), అజ్మతుల్లా (1/41) తలో వికెట్ తీశారు. అయితే వెస్టిండీస్ ఆదిలోనే వికెట్ కోల్పోయింది. ఓపెనర్ బ్రాండన్ కింగ్ (7; 6 బంతుల్లో, 1 ఫోర్)ను అజ్మతుల్లా ఔట్ చేశాడు.

వన్డౌన్లో వచ్చిన పూరన్ ఇన్నింగ్స్ స్వరూపాన్ని మార్చాడు. అజ్మతుల్లా వేసిన నాలుగో ఓవర్లో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. మూడు సిక్సర్లు, రెండు బౌండరీలు, ఎక్స్ట్రాలతో ఏకంగా 36 పరుగులు పిండుకున్నాడు. చార్లెస్ కూడా బ్యాటు ఝుళిపించడంతో విండీస్ పవర్ప్లేలో 92/1తో రికార్డు స్కోరు సాధించింది. అనంతరం అఫ్గాన్ బౌలర్లు స్కోరు వేగాన్ని కంట్రోల్ చేశారు. దీంతో పది ఓవర్లకు విండీస్ 113/2 చేసింది. మధ్యలో కాస్త స్లో అయిన పూరన్ ఆఖర్లో గేర్ మార్చాడు.

18వ ఓవర్ వేసిన రషీద్ ఖాన్ బౌలింగ్లో మూడు సిక్సర్లు, ఓ ఫోర్తో 24 పరుగులు సాధించాడు. అయితే సెంచరీ దిశగా దూసుకెళ్తున్న పూరన్ ఆఖరి ఓవర్లో 98 పరుగుల వద్ద రనౌటయ్యాడు. కాగా, అనంతరం ఛేదనలో అఫ్గానిస్థాన్ 16.2 ఓవర్లలో 114 పరుగులకు ఆలౌటైంది. ఇబ్రహీం జద్రాన్ (38; 28 బంతుల్లో, 5 ఫోర్లు,1 సిక్సర్) టాప్ స్కోరర్. ఒబెడ్ మెక్కాయ్ (3/14) మూడు, అకీల్ హొస్సేన్ (2/21), మొయెట్టీ (2/28) చెరో రెండు వికెట్లు తీశారు.ఛేదనలో ఏ దశలోనూ అఫ్గానిస్థాన్ విజయం దిశగా సాగలేదు. ఇన్నింగ్స్ మూడో బంతికే ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ను డకౌట్ చేసింది. ఆ తర్వాత క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ అఫ్గాన్ను తీవ్ర ఒత్తిడిలోకి నెట్టింది. అఫ్గాన్ బ్యాటర్లలో నలుగురు మాత్రమే రెండంకెల స్కోరు అందుకున్నారు.

### పూరన్ సంచలనం..
# గేల్ ఆల్‌టైమ్ రికార్డు బ్రేక్



సెయింట్ లూసియా వేదికగా మంగళవారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్లో అఫ్గానిస్థాన్పై వెస్టిండీస్ 104 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. లీగ్ స్టేజ్ను అజేయంగా ముగించి సూపర్-8 దశకు దర్జాగా వెళ్లింది. నికోలస్ పూరన్ (98; 53 బంతుల్లో, 6 ఫోర్లు, 8 సిక్సర్లు) విధ్వంసం సృష్టించడంతో మొదట వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో అయిదు వికెట్లకు 218 పరుగులు చేసింది.ఓపెనర్ జాన్సన్ చార్లెస్ (43; 27 బంతుల్లో, 8 ఫోర్లు) రాణించారు. కెప్టెన్ పావెల్ (26; 15 బంతుల్లో, 1 ఫోర్, 2 సిక్సర్లు), షై హోప్ (25; 17 బంతుల్లో, 2 సిక్సర్లు) దూకుడుగా ఆడారు. గుల్బాదిన్ నైబ్ (2/14) రెండు వికెట్లు, నవీనుల్ హక్ (1/41), అజ్మతుల్లా (1/41) తలో వికెట్ తీశారు. అనంతరం ఛేదనలో అఫ్గానిస్థాన్ 16.2 ఓవర్లలో 114 పరుగులకు ఆలౌటైంది. ఇబ్రహీం జద్రాన్ (38; 28 బంతుల్లో, 5 ఫోర్లు,1 సిక్సర్) టాప్ స్కోరర్. ఒబెడ్ మెక్కాయ్ (3/14) మూడు, అకీల్ హొస్సేన్ (2/21), మొయెట్టీ (2/28) చెరో రెండు వికెట్లు తీశారు. అయితే మ్యాచ్ విజయంలో కీలక పాత్ర పోషించి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్న పూరన్ అరుదైన ఘనత సాధించాడు.అఫ్గాన్పై ఎనిమిది సిక్సర్లతో విజృంభించిన పూరన్.. క్రిస్ గేల్ ఆల్టైమ్ సిక్సర్ల రికార్డును బ్రేక్ చేశాడు. టీ20ల్లో వెస్టిండీస్ తరఫున అత్యధిక సిక్సర్లు బాదిన వీరుడిగా నికోలస్ పూరన్ కొత్త చరిత్రను లిఖించాడు. అంతకుముందు ఈ రికార్డు గేల్ పేరిట ఉంది. పొట్టి ఫార్మాట్లో పూరన్ 128 సిక్సర్ల బాదగా గేల్ 124 సిక్సర్లు సాధించాడు. ఈ ఇద్దరి తర్వాతి స్థానాల్లో ఎవిన్ లివిస్ (111), కీరన్ పొలార్డ్ (99), పావెల్ (90) ఉన్నారు.ఇక మెన్స్ టీ20ల్లో (ఫ్రాంచైజీ లీగ్ మ్యాచ్లతో కలిపి) ఓవరాల్గా 500 సిక్సర్ల మార్కు అందుకున్న ఆరో బ్యాటర్గా పూరన్ రికార్డులకెక్కాడు. ఈ జాబితాలో క్రిస్ గేల్ (1056), పొలార్డ్ (860), రసెల్ (686), మన్రో (548), రోహిత్ శర్మ (512), నికోలస్ పూరన్ (502) ఉన్నారు.

## అభిమానిపై చేయి చేసుకున్న పాకిస్థాన్ క్రికెటర్!




పాకిస్థాన్ క్రికెటర్ హ్యారీస్ రౌఫ్.. ఓ అభిమానితో తీవ్ర వాగ్వాదానికి దిగాడు. అతని సతీమణి వద్దని చెబుతున్నా వినకుండా సదరు అభిమానిపై దూసుకెళ్లాడు. గొడవకు సంబంధించిన విషయంపై క్లారిటీ లేనప్పటికి హ్యారిస్ రౌఫ్ను రెచ్చగొట్టే వ్యాఖ్యలు సదరు ఫ్యాన్ చేసినట్లు అర్థమవుతోంది. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్గా మారింది.

సదరు అభిమాని భారత్కు చెందినవాడని భావించి హ్యారీస్ రౌఫ్ అతనితో గొడవకు దిగినట్లు వీడియో చూస్తే అర్థమవుతోంది. అయితే సదరు అభిమాని తాను పాకిస్థాన్ వాడినని చెప్పడం వీడియోలో కనిపించింది. హ్యారీస్ రౌఫ్ సతీమణితో పాటు ఇతర అభిమానులు అతన్ని ఆపిటన్లు వీడియో చూస్తే అర్థమవుతోంది. టీ20 ప్రపంచకప్ 2024లో పాకిస్థాన్ గ్రూప్ దశలోనే ఇంటిదారి పట్టింది. పసికూన అమెరికా, భారత్ చేతిలో ఓడిన పాకిస్థాన్.. కెనడా, ఐర్లాండ్పై విజయం సాధించినా టోర్నీలో ముందడుగు వేయలేకపోయింది. టోర్నీ నుంచి నిష్క్రమించినా.. పాకిస్థాన్కు చెందిన ఆరుగురు ఆటగాళ్లు అమెరికాలో ఉన్నారు. వారిలో హ్యారీస్ రౌఫ్ ఒకడు.

అమెరికాలో తన ఫ్యామిలీతో సేద తీరుతున్న హ్యారీస్ రౌఫ్.. సదరు అభిమాని హర్ట్ చేసేలా మాట్లాడినట్లు తెలుస్తోంది. దాంతోనే అతను ఆగ్రహానికి గురైనట్లు వీడియోను చూస్తే అర్థమవుతోంది. టీ20 వరల్డ్ కప్ 2024లో నాలుగు మ్యాచ్లు ఆడిన హ్యారీస్ రౌఫ్ ఏడు వికెట్లు తీసాడు. భారత్పై(3/21) మూడు వికెట్లు పడగొట్టాడు. బ్యాటర్ల వైఫల్యం పాకిస్థాన్ విజయవకాశాలను దెబ్బతీసింది.

## వారి వల్లే టోర్నీ నుంచి తప్పుకున్నాం



ఆటగాళ్ల అనైక్యత, ఫిట్నెస్ సమస్యలే టీ20 ప్రపంచకప్ 2024లో పాకిస్థాన్ వైఫల్యానికి ప్రధాన కారణమని ఆ జట్టు హెడ్ కోచ్ గ్యారీ కిర్స్టన్ అన్నట్లు తెలుస్తోంది. జట్టులోని కీలక ఆటగాళ్ల మధ్య మాటలు లేవని, మరికొంత మంది ఆటగాళ్లు తీవ్రమైన ఫిట్నెస్ సమస్యలతో బాధపడుతున్నారని

గ్యారీ కిర్స్టన్ చెప్పినట్లు పాకిస్థాన్కు చెందిన జియో న్యూస్ పేర్కొంది.

ఈ కథనం ప్రకారం టీ20 ప్రపంచకప్కు కావాల్సిన సామర్థ్యం జట్టులోని చాలా మంది ఆటగాళ్లకు లేదని, షాట్ సెలెక్షన్లో వారికి కనీస క్లారిటీ లేదని గ్యారీ కిర్స్టన్ విమర్శించినట్లు తెలుస్తోంది. తన కోచింగ్ కెరీర్లోనే ఇలాంటి జట్టు చూడలేదని, జట్టులోని చాలా మంది ఆటగాళ్లు కనీసం మాట్లాడుకోవడం లేదని కిర్స్టన్ అసహనానికి గురైనట్లు సమాచారం. మెరుగైన ప్రదర్శన చేసేవారికే జట్టులో చోటు ఉంటుందని, జట్టు విజయం కోసం కలిసికట్టుగా ఆడేవారికే ప్రాధాన్యత ఇవ్వాలని కూడా కిర్స్టన్ పీసీబీ అధికారులతో అన్నట్లు తెలుస్తోంది. పేలవ ప్రదర్శన కనబర్చే ఆటగాళ్లను, గ్రూప్ రాజకీయాలు చేసేవారిని జట్టు నుంచి తొలగించాలని సెలెక్టర్లకు సూచించినట్లు సమాచారం.

## పసికూనపై కసి తీర్చుకున్న న్యూజిలాండ్




టీ20 వరల్డ్ కప్లో తమ ప్రయాణాన్ని న్యూజిలాండ్ విజయంతో ముగించింది. ట్రిండాడ్ వేదికగా పపువా న్యూ గినియాతో జరిగిన మ్యాచ్లో ఆల్రౌండ్ షోతో విజృంభించి ఏడు వికెట్ల తేడాతో గెలిచింది. అఫ్గానిస్థాన్, వెస్టిండీస్తో జరిగిన తొలి రెండు మ్యాచ్లో ఓటమిపాలై కివీస్ మొదటి రౌండ్లోనే టోర్నీ నిష్క్రమించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఉగాండపై గెలిచి ఆలస్యంగా గెలువు బాట పట్టిన న్యూజిలాండ్ సోమవారం పసికూన పపువాపై ఓదార్పు విజయాన్ని సాధించింది.

మొదట బ్యాటింగ్ చేసిన పపువా న్యూ గినియా 19.4 ఓవర్లలో 78 పరుగులకే కుప్పకూలింది. చార్లెస్ అమిని (17; 25 బంతుల్లో, 2 ఫోర్లు) టాప్ స్కోరర్. న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్లు నిప్పులు చెరిగే బంతులతో ప్రత్యర్థి బ్యాటర్లను వణికించారు. ఫెర్గూసన్ నాలుగు ఓవర్లు మెయిడిన్ చేసి మూడు వికెట్లు పడగొట్టాడు. తన చివరి టీ20 వరల్డ్ కప్ మ్యాచ్లో ట్రెంట్ బౌల్ట్ రెండు వికెట్లతో (2/14) చెలరేగాడు. సౌథీ కూడా తగ్గేదేలా అంటూ రెండు (2/11) వికెట్లు పడగొట్టాడు.


పపువా న్యూ గినియా బ్యాటర్లలో ముగ్గురు మాత్రమే రెండంకెల స్కోరు అందుకున్నారు. అనంతరం ఛేదనకు దిగిన న్యూజిలాండ్ 12.2 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. అయితే కివీస్ ఛేజింగ్ సాఫీగా సాగలేదు. ఇన్నింగ్స్ రెండో బంతికే ఓపెనర్ ఫిన్ అలెన్ (డకౌట్) వికెట్ కోల్పోయింది. కొద్దిసేపటికే వన్డౌన్లో వచ్చిన రచిన్ రవీంద్ర (6; 11 బంతుల్లో) పెవిలియన్కు చేరాడు.

ఈ దశలో బ్యాటింగ్కు వచ్చిన కేన్ విలియమ్సన్ (18 నాటౌట్; 17 బంతుల్లో, 2 ఫోర్లు)తో కలిసి ఓపెనర్ డెవాన్ కాన్వే (35; 32 బంతుల్లో, 2 ఫోర్లు, 3 సిక్సర్లు) ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. ఆఖర్లో కాన్వే ఔటైనప్పటికీ డారిల్ మిచెల్ (19 నాటౌట్; 12 బంతుల్లో, 3 ఫోర్లు) కలిసి విలియమ్సన్ జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఫెర్గూసన్కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

# సూర్య సినిమా

## కల్కి 2898 ఎడి
## ఎపిక్స్ అన్నిటికీ అల్టిమేట్ క్లైమాక్స్

మోస్ట్ ఎవైటెడ్ అప్ కమింగ్ సైన్స్ ఫిక్షన్ ఎపిక్ 'కల్కి 2898 ఎడి' ఫెంటాస్టిక్ ప్రమోషనల్ కంటెంట్ తో గ్లోబల్ వైడ్ గా సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్స్ కి గ్రౌండ్ బ్రేకింగ్ రెస్పాన్స్ వచ్చింది. నిన్న విడుదలైన 'భైరవ అంథమ్' ఇండియన్స్ బిగ్గెస్ట్ సాంగ్ అఫ్ ది ఇయర్‌గా టాప్ చార్ట్ లో వుంది. ఈ ఎక్సయిట్మెంట్ ని మరింతగా పెంచుతూ మేకర్స్ ఎపిక్ జర్నీ ఎపిసోడ్ 1 - ది ప్రిల్యూడ్ ఆఫ్ కల్కి2898ఎడిని రిలీజ్ చేశారు. ది ప్రిల్యూడ్ ఆఫ్ కల్కి2898ఎడి వీడియోలో డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడుతూ.. ఈ కథ బేసిక్‌గా అన్నిటికి క్లైమాక్స్. కలియుగంలో ఏం జరుగుతుంది. ఏం జరగొచ్చు .. ఇలాంటి వాటన్నిటికీ ఇది క్లైమాక్స్. కేవలం ఇండియన్‌లోనే కాదు వరల్డ్‌లో అందరూ ఈ కథకు




రిలేట్ అవుతారు. చిన్నప్పటి నుంచి పౌరాణిక చిత్రాలంటే చాలా ఇష్టం. 'పాతాళభైరవి', 'భైరవ ద్వీపం', 'ఆదిత్య 369' నాకు ఇష్టమైన సినిమాలు. హాలీవుడ్ 'స్టార్ వార్స్' లాంటి సినిమా చూసినప్పుడు చాలా బావున్నాయనిపించాయి. అయితే ఇవి మన కథలు కావా? ఎప్పుడూ వెస్ట్ లోనే జరగాలా ? అనిపించేది. మహాభారతంలో ఎన్నో గొప్ప పాత్రలున్నాయి. కృష్ణవతారంతో అది ఎండ్ అవుతుంది. అక్కడి నుంచి కలియుగంకు ఎంటరైనప్పుడు ఈ కథ ఎలా వెళుతుందనేది ప్యూర్ క్రియేటివ్ ఇమాజినేషన్. దిన్ని కథగా రాయలనుకున్నా. మనం చదివిన పురాణాలు, ఎపిక్స్ అన్నిటికి ఒక క్లైమాక్స్‌లా వుంటుంది. ప్రతి యుగంలో కలిపురుషుడిలా ప్రవర్తించేవారు ఉన్నారు. ఒక యుగంలో రావణుడు, మరోయుగంలో దుర్యోధనుడు... ఇలా అన్నిట్లో ఒక రూపం తీసుకొని కలియుగంలో ఒక అల్టిమేట్ ఫైనల్ రూపం తీసుకుంటే అతనితో పోరాటం ఎలా వుంటుందనే ఐడియాతో రాసుకున్నది. ఈ కథ రాయడానికి 5 సంవత్సరాలు పట్టింది. సరికొత్త ఈ సైన్స్ ఫిక్షన్ మైథాలజీ అటెంప్ట్‌ని చూసి ప్రేక్షకుల ఎలా రియాక్ట్ అవుతారని క్యూరియస్ ఎదురుచూస్తున్నా' అన్నారు. 'కల్కి 2898 ఎడి' లో ఇండియన్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె, దిశా పటానీ సహా ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు.

## "ఇట్లు... మీ సినిమా" ట్రైలర్



లిటిల్ బేబీస్ క్రియేషన్స్ పతాకంపై నోరి నాగ ప్రసాద్ నిర్మాతగా, దర్శకుడు హరీష్ చావా రూపొందిస్తున్న చిత్రం "ఇట్లు... మీ సినిమా". అభిరామ్, వెన్నెల, మనోహర్, పవన్, కృష్ణ, మంజుల హీరో హీరోయిన్లుగా, ప్రదీప్, అమ్మ రమేష్ ప్రధాన పాత్రలలో నటిస్తున్నారు. నలుగురు యువకులు తమకున్న ప్యాషన్ తో, సినిమా రంగానికి వచ్చి వాళ్లు ఎదుర్కొన్న సవాళ్లు ఏంటి, వాళ్ళు సినీ ఇండస్ట్రీలో సక్సెస్ అయ్యారా లేదా అనే కథాంశంతో లవ్, రొమాన్స్, కామెడీ, సెంటిమెంట్ కలగలిసి ఈ చిత్రాన్ని రూపొందించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న "ఇట్లు... మీ సినిమా" ఈనెల 21న గ్రాండ్ గా థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా విడుదల చేశారు. ఈ కార్యక్ర మంలోదర్శక నిర్మాత నాగబాల సురేష్ మాట్లాడుతూ - రెండు దశాబ్దాలుగా పైగా ప్రొడక్షన్ మేనేజర్ గా పనిచేసిన బాలరాజు "ఇట్లు... మీ సినిమా" మూవీతో ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా మారడం సంతోషంగా ఉంది. మంచి సినిమాకు చిన్నా పెద్దా తేడా లేదు. "ఇట్లు... మీ సినిమా" మూవీ విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు. దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ - "ఇట్లు... మీ సినిమా" కంటెంట్ చాలా బాగుంది. డైలాగ్స్, సాంగ్స్ ఆకట్టుకు న్నాయి. మంచి క్వాలిటీతో సినిమాను రూపొందించారు. ఈ సినిమా విజయం సాధిస్తుందని నమ్ముతున్నాను అన్నారు.

## 'డార్లింగ్' నుంచి ఖలసే సాంగ్

పాన్ ఇండియా సెన్సేషన్ హను-మాన్ తర్వాత కె నిరంజన్ రెడ్డి ప్రైమ్‌షోఎంటర్‌టైన్‌మెంట్, ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్ పోషిస్తున్న కంప్లీట్ డిఫరెంట్ మూవీ 'డార్లింగ్' తో ప్రాజెక్ట్‌తో వస్తున్నారు. శ్రీమతి చైతన్య ఈ రోమ్-కామ్ ను ప్రజెంట్ చేస్తున్నారు. అశ్విన్ రామ్ డైరెక్ట్ చేస్తున్నారు. మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్‌లను కిక్ స్టార్ట్ చేశారు. సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ ఫ్రస్ట్రేషన్ ఆంథమ్ ఖలసే ని రిలీజ్ చేశారు. వివేక్ సాగర్ పెప్పీ నంబర్‌ను కంపోజ్ చేశారు. ఈ పాటను హనుమాన్ సిహెచ్‌తో కలిసి రామ్ మిరియాల పాడారు. రామ్ మిరియాల వాయిస్ లో ఫన్ వైబ్ మరింత ఎనర్జీని క్రియేట్ చేసింది. ఈ పాట ఓ కామన్ మ్యాన్ ఫ్రస్ట్రేషన్ ప్రజెంట్ చేస్తోంది. అతని చుట్టూ ఉన్న వ్యక్తులు లైఫ్ లో చిల్ అవ్వమని చెబుతుంటారు. కాసర్ల శ్యామ్ సాహిత్యం హ్యూమరస్ గా వుంది. ఫ్రస్ట్రేషన్ ఆంథమ్ గా ప్రమోట్ చేస్తున్న ఈ పాటలో ప్రియదర్శి తన డ్యాన్స్ స్కిల్స్ చూపించారు. టైటిల్ గ్లింప్స్ అద్భుతమైన స్పందన లభించగా, ఫస్ట్ సింగిల్ కూడా ఇన్స్టంట్ హిట్‌గా నిలిచింది.



## 'పుష్ప-2' దిరూల్ విడుదల

'పుష్ప.. పుష్పరాజ్.. నీయవ్వ తగ్గేదే లే' అంటూ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గడ్డం కింద చెయ్యి పెట్టి అడ్డంగా తిప్పితే.. వరల్డే షేకయింది. 'పుష్ప అంటే ఫ్లవర్ అనుకుంటివా.. ఫైర్' అంటే స్టార్స్ అందరూ ఫైర్ లెక్క ఫీలయ్యారు.. ఇలా ఒక్కటేమిటి పుష్ప రాజ్‌గా అల్లు అర్జున్, ఆ పుష్పరాజ్‌ని క్రియేట్ చేసిన క్రియేటర్‌గా సుకుమార్ ఒక హిస్టరీనే క్రియేట్ చేశారు. ఇప్పుడు ఆ 'పుష్ప'కు కంటిన్యూగా రాబోతోన్న 'పుష్ప 2: ది రూల్'పై ఆకాశమే అవధి అన్నట్లుగా అంచనాలున్నాయంటే.. 'పుష్ప' ఎలా ప్రేక్షక హృదయాలను దోచుకున్నాడో అర్థం చేసుకోవచ్చు. పుష్ప -2 చిత్రం నుంచి ఏ అప్‌డేట్ వచ్చినా, ఎలాంటి ప్రమోషన్ కంటెంట్ విడుదలైన రికార్డు వ్యూస్‌తో దూసుకెళ్లింది. టీజర్‌తో పాటు ఇటీవల విడుదలైన పుష్ప పుష్ప పుష్పరాజ్, టైటిల్ సాంగ్, కపుల్ సాంగ్‌గా విడుదలైన రెండో లిరికల్ సాంగ్ సూసేకి అగ్గిరవ్వ మాదిరి వుంటాడే నా సామీ.. ఎంతటి రికార్డులు క్రియేట్ చేసిందో ప్రత్యేకంగా చెప్ప నక్కర్లేదు. అయితే మొదట ఆగస్ట్ 15న ప్రేక్షకుల ముందుకు తీసుకవస్తున్నామని ప్రకటించిన ఈ చిత్రాన్ని డిసెంబర్ 6, 2024న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు మేకర్స్. షూటింగ్ పార్ట్‌తో పాటు, పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు ఇంకా పూర్తి కాకపోవడం, క్వాలిటీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా, టెక్నికల్‌గా మరింత అత్యున్నత విలువలతో, సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకరా వాలనే వుద్దేశంతో సినిమా విడుదల తేదిని మార్చినట్లు తెలిపారు మేకర్స్.



## 'నింద' చాలా కొత్తగా ఉండబోతోంది



వరుణ్ సందేశ్ హీరోగా 'నింద' అనే చిత్రాన్ని ది ఫెర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజేష్ జగన్నాథం నిర్మిస్తూ, దర్శకత్వం వహించారు. కాండ్రకోట మిస్టరీ అనే క్యాప్షన్‌తో యదార్థ సంఘటనల ఆధారంగా ఈ మూవీని నిర్మించారు. ఈ చిత్రం జూన్ 21న రాబోతోంది. మైత్రీ మూవీస్ ఈ సినిమాను నైజాంలో రిలీజ్ చేస్తోంది. ఈ మూవీ విశేషాలను పంచుకునేందుకు హీరో వరుణ్ సందేశ్ మీడియా ముందుకు వచ్చారు. ఆయన చెప్పిన సంగతులివే..

**'నింద' కథను అంగీకరించడానికి ప్రధాన కారణం ఏంటి?**

రొటీన్ సినిమాలు చేస్తూ ఉండటంతో నాకే బోరింగ్‌గా అనిపించింది. ఏంట్రా ఇలాంటి సినిమాలే చేస్తున్నానని అనుకునే సందర్భాలు వచ్చాయి. దీంతో కాస్త గ్యాప్ తీసుకుని యూఎస్ వెళ్లా. ఆ టైంలోనే రాజేష్ గారు ఈ నింద కథను చెప్పారు. విన్న వెంటనే ఎంతో నచ్చింది. ఈ సినిమా చేసేద్దామని అన్నాను.

**'నింద'లో మీ పాత్ర ఎలా ఉండబోతోంది?**

నిందలో నా పాత్రకి, నిజ జీవితంలోని నా పాత్రకి అస్సలు పోలిక ఉండదు. నేను బయట జాలీగా, చిల్‌గా ఉంటాను. నేను ఎప్పుడూ కూడా సీరియస్‌గా ఉండను. కానీ ఈ చిత్రంలో నా వ్యక్తిత్వానికి, మనస్తత్వానికి పూర్తిగా భిన్నమైన పాత్రను పోషించాను. ఈ చిత్రంలో ఎంతో సెటిల్డ్‌గా, మెచ్యూర్డ్‌గా కనిపిస్తాను.

**ఈ మూవీ దర్శకుడే నిర్మాతగా అవుతారని మీకు ముందే తెలుసా?**

నింద కథ విన్నప్పుడు ఈ మూవీని ఎవరు నిర్మిస్తారు.. ఎవరు తీస్తారు అనే ఆలోచనలు రాలేదు. నాకు కథ నచ్చింది. రాజేష్ కథను నెరేట్ చేసిన విధానం మరింతగా నచ్చింది. ఇక ఆయనే సినిమాను నిర్మిస్తున్నాడని తెలిసి మరింత ఆనందం వేసింది. తన కథ మీద తనకు ఉన్న నమ్మకంతోనే నిర్మిం చేందుకు ముందుకు వచ్చారు. ఆయనకు చాలా గట్స్, ధైర్యం ఉండటం వల్లే దర్శకుడిగా, నిర్మాతగా ఈ సినిమాను చేశారు.

**'నింద' సినిమాలో కొత్తగా ఏం చెప్పబోతున్నారు? ఎలా ఉండబోతోంది?**

సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్ జానర్‌లలో ఎన్నో సినిమాలు వచ్చాయి. నింద విషయంలో మాత్రం స్క్రీన్ ప్లే చాలా కొత్తగా ఉండబోతోంది. నెక్ట్స్ ఏం జరుగుతుందో ఎవ్వరూ చెప్పలేరు, ఊహించలేరు. అసలు పూర్తి కథను, స్క్రిప్ట్‌ని ఆర్టిస్టులెవ్వరికీ నెరేట్ చేయలేదు. దీంతో నటించే ఆర్టిస్టుల్లోనూ ఓ క్యూరి యాసిటీ పెరిగింది. అసలు నేరస్థుడు ఎవరు? అనే విషయం తెలియకపోవడంతో సహజంగా నటించారు. కథ చెప్పిన ప్పుడు నేను గెస్ చేసేందుకు ప్రయత్నించాను. కానీ నేను కూడా చెప్పలేకపోయాను.

**'నింద' టెక్నికల్‌గా ఎలా ఉండబోతోంది?**

'నింద' లాంటి చిత్రాలకు ఆర్ఆర్, కెమెరా వర్క్ చాలా ఇంపార్టెంట్. మాకు మంచి టెక్నీషియన్లు దొరికారు. సాంతు ఓంకార్ తన ఆర్ఆర్, మ్యూజిక్‌తో నెక్ట్స్ లెవెల్‌కు తీసుకెళ్లారు. రమీజ్ కెమెరా వర్క్ కూడా అద్భుతంగా ఉంటుంది.

## హనీ రోజ్ 'రేచెల్' టీజర్



హనీ రోజ్ లీడ్ రోల్ లో నటిస్తున్న 'రేచెల్' టీజర్ విడుదలైంది. వైలెన్స్, బ్లడ్ షెడ్ తో కూడిన కథగా ఈ చిత్రం ఉంటుందని టీజర్ హింట్ ఇస్తోంది. ప్రముఖ దర్శకుడు అబ్రిడ్ షైన్ సహ నిర్మాతగా, సహ రచయితగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి నూతన దర్శకురాలు ఆనందిని బాలా దర్శకత్వం వహించారు. యాక్టింగ్ ఫీల్డ్‌లో హనీ రోజ్‌కి ఉన్న నైపుణ్యాన్ని, అనుభవాన్ని ఈ సినిమా ఉపయోగించుకోనుందని ఈ టీజర్ చూస్తే అర్థమౌతోంది. ఈ చిత్రంలో బాబు రాజ్, కళాభవన్ షాజోన్, రోషన్ బషీర్, చందు సలీంకుమార్, రాధిక రాధాకృష్ణన్, జాఫర్ ఇడుక్కి, వినీత్ తట్టిల్, జోజి, దినేష్ ప్రభాకర్, పౌలీ వల్సన్, వందిత మనోహరన్ వంటి నటీనటులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని మలయాళం, తమిళం, తెలుగు, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రాన్ని బాదుషా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై బాదుషా ఎన్ఎమ్, రాజన్ చిరాయిల్, అబ్రిడ్ షైన్ నిర్మించారు. రాహుల్ మణప్పట్టు కథను అందించగా, స్క్రీన్ ప్లే రాహుల్ మణప్పట్టు, అబ్రిడ్ షైన్ అందించారు.

## తాప్సీ షో అదుర్స్

ఝుమ్మంది నాదం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ తాప్సి. ఈ అమ్మడు ఇండస్ట్రీలో అడుగు పెట్టడంతోనే లక్కీగా వరుస ఆఫర్లు దక్కించుకుంది. అయితే ఈ అమ్మడు నటించిన సినిమాల్లో ఎక్కువ శాతం సినిమాలు బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడ్డాయి. తెలుగు లో ఈ అమ్మడు చేసిన సినిమాలు నిరాశ పచడంతో హిందీ సినిమాల్లో ఎంట్రీ ఇచ్చింది. అక్కడ మెల్ల మెల్లగా సినిమా లు చేస్తూ మంచి గుర్తింపు సొంతం చేసుకుంది. బాలీవుడ్ లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ స్థాయికి చేరింది. బాలీవుడ్ లో ఈ అమ్మడికి మంచి ఆఫర్లు దక్కుతున్నాయి. సోషల్ మీడియాలో ఈ అమ్మడు షేర్ చేసే అందాల ఆరబోత ఫోటోలు నెట్టింట రెగ్యులర్ గా వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా మరోసారి ఈ అమ్మడి క్లీవేజ్ షో ఫొటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. తాప్సి యొక్క అందాల ఆరబోత ఫోటోలు ఎప్పటిలాగే వైరల్ అవుతున్నాయి. క్లీ వేజ్ షో తో ఈ అమ్మడి యొక్క పిక్స్ కి చూపు తిప్పుకోలేక పోతున్నాం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఔట్ ఫిట్ తో ఈ అమ్మడు అలరించడం జరుగుతుంది.



## 'శివం భజే' టీజర్

గంగా ఎంటర్‌టైన్మెంట్స్ మహేశ్వర్ రెడ్డి మూలి నిర్మాణంలో తెరకెక్కుతున్న తొలి చిత్రం 'శివం భజే'. అశ్విన్ బాబు హీరోగా - దిగంగనా సూర్యవంశీ హీరోయిన్ గా అప్సర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్ర ఫస్ట్ లుక్ ఇటీవల అందరి దృష్టిని ఆకర్షించింది. ఉగ్ర రూపంలో అశ్విన్ లుక్, శివస్మరణతో టైటిల్, బాలీవుడ్ నటుడు అర్బాజ్ ఖాన్ ముఖ్య పాత్ర ఇలా అనౌన్స్ చేసిన ప్రతీ అప్డేట్ కి పెరిగిపోతున్న అంచనాలు దృష్టిలో ఉంచుకుని నిర్మాత రేపు సాయంత్రం 4:05 గంటలకి టీజర్ విడుదల చేయనున్నారు.

దాదాసాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టవల్-24 'బెస్ట్ సినిమాటోగ్రఫీ' అవార్డు గ్రహీత దాశరథి శివేంద్ర విజువల్స్, అశ్విన్ బాబు, అర్బాజ్ ఖాన్, దిగంగనా సూర్యవంశీ, హైపర్ ఆది, మురళీ శర్మ, సాయి ధీన, బ్రహ్మాజీ, తులసి, దేవి ప్రసాద్, అయ్యప్ప శర్మ, శకలక శంకర్, కాశీవిశ్వనాథ్, ఇనాయ సుల్తాన వంటి నటుల నటన, ఎడిటర్ ఛోటా కె ప్రసాద్ పనితనం, ప్రొడక్షన్ డిజైనర్ సాహి సురేష్ కళాత్మకత, మ్యూజిక్ డైరెక్టర్ వికాస్ బడిస అద్దిరిపోయే స్కోర్, పృథ్వి, రామకృష్ణ మాస్టర్స్ ఫైట్స్ ఈ టీజర్ లో హైలైట్ అవ్వనున్నాయన్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044